మంగళవారం 9-7-2019

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+20 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 108

'ప్రజల రుణం తీర్చుకునేందుకు ఎంతటి కృషికైనా సిద్ధంగా ఉండాలి'

దిగుమతులు తగ్గించడానికే..

దేశంలోకి అనవసర దిగుమతులు తగ్గించాలన్న విధానంలో మేరకే 2019-20 బడ్జెట్‌లో పసిడిపై సుంకాన్ని 10 శాతం నుంచి 12.5 శాతానికి పెంచినట్లు రెవెన్యూ కార్యదర్శి అజయ్ భూషణ్ పాండే పేర్కొన్నారు.

– బిజినెస్‌లో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

మీరే అతని సామర్థ్యం అని నిరూపించండి
ఇందులో కూడా తనకి తోడుగా ఉండండి
కలిసి సంతానలేమిపై పోరాడండి

INDIRA IVF
FERTILITY & IVF CENTRE

సంతానంలేని దంపతుల కోసం
ఇన్‌ఫెర్టిలిటీ & టెస్ట్ ట్యూబ్ బేబీ కొరకు

ఉచిత చెక్-అప్ క్యాంప్

తేది : 9 నుండి 31 జూలై, 2019

ప్రదేశం : ఇందిర IVF
హైదరాబాద్

అపాయింట్‌మెంట్ కొరకు
7412077801

టెస్ట్ ట్యూబ్ బేబీ టెక్నిక్ (IVF/ICSI)

₹ 79,999/-

చెకప్, IVF ప్రొసీజర్, డాక్టర్ ఫీజు, హాస్పిటల్ చార్జీలు, IVF ఇంజక్షన్ల ధర, IVF ల్యాబ్ చార్జీలు కలుపబడినవి.

రిజిస్ట్రేషన్ కొరకు

ఈ ప్యాకేజీ వినియోగించుకోవడానికి 56677కు IVF HD అని SMS చేయండి లేదా 741 2077 802 కు కాల్ చేయండి.

31 జూలై 2019 లోగా

ముఖ్యమైన సమాచారం

- ఉ. 9-10 గం.ల మధ్య మీరు విచ్చేయవచ్చును, హాస్పిటల్ వారానికి 7 రోజులు తెరిచి ఉంటుంది.
- IVF ప్రాసెస్‌కు వెళ్ళే జంటలు తమ మొదటి సందర్శన సమయంలో రూ. 10,000/- డిపాజిట్ చేయాల్సి ఉంటుంది.
- ఐడి ప్రూఫ్ ఫొటోకాపీ మరియు పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోగ్రాఫ్‌ను తీసుకురండి.

కన్సల్టేషన్ ఎవరు ఎంచుకోవచ్చు

- ఫాలోపియన్ ట్యూబులు మూసుకుపోవడం
- అండం ఏర్పడ్డంలో సమస్య
- క్రమరహితమైన రుతుక్రమం
- అకాలంలో అండాల విడుదల

- అతి తక్కువ వీర్యకణాల సంఖ్య
- వీర్యకణాలు అసలు లేకపోవుట
- వీర్యకణాలలో చలనం అతితక్కువగా ఉండడం
- నాణ్యత లేకపోవడం

ఇందిర IVF హాస్పిటల్ ప్రై. లిమిటెడ్

మహేష్ బ్యాంక్ ఎదురుగా, రోడ్ నం.12, A'La లిబర్టీ హోటల్ ప్రక్కన, బంజారాహిల్స్, హైదరాబాద్.
హెల్ప్‌లైన్ 7412077804 | వెబ్‌సైట్: www.indiraivf.com | ఇ-మెయిల్: help@indiraivf.in

మా ఫెర్టిలిటీ నిపుణులతో మీ విచారణల గురించి చర్చించేందుకు కాల్ చేయండి 7412077802
(2 PM to 5 PM)

లభ్యమయ్యే సర్వీసులు :

ఫెర్టిలిటీ చెకప్ • IUI • IVF • ICSI • లేజర్ హ్యాచింగ్ • బ్లాస్టోసిస్ట్ • ల్యాప్రోస్కోపి • హిస్టిరో స్కోపి • డోనార్ సర్వీసులు

- 69 Centres PAN India
- Treatment protocol as per individual need
- Patient friendly treatment options

*This IVF package doesn't include any injections required other than IVF stimulation injection, surgeries like laproscopy & hysteroscopy, uterus treatment medicines, pharmacy oral drugs purchase. Donor charges if required for any patient will be additional.

Disclaimer : The models used in the creative is just for illustration purpose only.

Prenatal Sex Determination & Sex Selection is illegal and not done here.

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+20 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 108

మంగళవారం 9-7-2019

'ప్రాజెక్టులు పూర్తి చేసి శాశ్వత వనరుల ద్వారా రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ నిర్మించాలి'

రూపాయికి 'ఈక్విటీ' సెగ

24 పైసల నష్టంతో 68.66కు రూపాయి

- బిజినెస్‌లో



బార్టీ ఆట ముగిసింది

వింబుల్డన్ టోర్నీలో ప్రిక్వార్టర్స్‌లోనే ఓడిన టాప్ సీడ్, ప్రపంచ నంబర్‌వన్ -స్పోర్ట్స్‌లో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

రైతు బాగే రాష్ట్రం బాగు

'రైతు దినోత్సవం'లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్ఘాటన

ఈ సంవత్సరం రూ.**84,000** కోట్ల రుణాలు

70 లక్షల మంది రైతులు, కౌలు రైతుల కుటుంబాలకు రూ.**8,750** కోట్లు

'వైఎస్సార్ ఉచిత పంటల బీమా'తో కర్షకులకు మేలు

అక్టోబర్ **15**న 'వైఎస్సార్ రైతు భరోసా' అమలు

- రైతుల సంక్షేమం విషయంలో ఎందాకైనా ముందుకెళ్లడానికి సిద్ధం
- 'వైఎస్సార్ సున్నా వడ్డీ' పథకం ప్రారంభించాం
- రైతులకు పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం
- రూ.2,000 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు చెల్లించాం
- ఉచిత పంటల బీమా.. రూ.3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి
- ట్రాక్టర్లపై రోడ్డు ట్యాక్స్ రద్దు చేశాం.. వ్యవసాయ మిషన్ ఏర్పాటు
- ఇలా రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం
- ప్రాజెక్టుల నుంచి డబ్బులు ఎలా గుంజాలన్న ఆలోచన చేయం
- ప్రాజెక్టుల్లో నీళ్లు ఎలా పారించాలన్న ఆలోచనే చేస్తాం

నాన్నగారి రక్తం నాలో ఉంది. రైతన్నలకు నేను తోడుగా ఉంటానని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రాజెక్టుల గురించి తెలిసిన వ్యక్తిని, కరువు ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తిని. ఆ ప్రాజెక్టులు, నీటితో రైతుల జీవితాలు పూర్తిగా బాగుపడుతాయని తెలిసిన వ్యక్తిని. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. ఆ ప్రాజెక్టుల నుంచి డబ్బులు ఎలా గుంజాలి అనే ఆలోచన చేయం, ప్రాజెక్టుల్లో నీళ్లు ఎలా పారించాలనే ఆలోచన మాత్రమే చేస్తామని సగర్వంగా చెబుతున్నా.

- సీఎం వైఎస్ జగన్

సాక్షి ప్రతినిధి కడప: అన్నదాతలు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వం రైతన్నల శ్రేయస్సును కాంక్షించే ప్రభుత్వమని స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా సోమవారం వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగులో 'రైతు దినోత్సవం' సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే రైతాంగం సంక్షేమం కోసం ఎన్నో నిర్ణయాలు తీసుకుందని గుర్తుచేశారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని చెప్పారు. రాబోయే మరో సంవత్సరంలో మరెన్నో చర్యలు ప్రారంభించబోతున్నామని తెలిపారు. వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం, వైఎస్సార్ ఉచిత పంటల బీమా, పగటి పూట 9 గంటల పాటు ఉచిత విద్యుత్ సరఫరా, రైతులకు బకాయిల చెల్లింపు వంటి విప్లవాత్మకమైన చర్యలకు శ్రీకారం చుట్టామని గుర్తుచేశారు. సీఎం జగన్ ప్రసంగం ఆయన మాటల్లోనే.. 'దివంగత మహానేత, నాన్నగారు వైఎస్ రాజశేఖరరెడ్డికి రైతుల పట్ల

మిగతా 2వ పేజీలో ▶

పెన్షన్ల సొమ్ము 3 రెట్లు పెంపు

- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- పెన్షన్ల కోసం ఈ ఏడాది రూ.15,675 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- పెండింగ్‌లో ఉన్న 5.40 లక్షల పెన్షన్లను మంజూరు చేస్తున్నాం
- లంచాలివ్వాల్సిన పనిలేదు
- సెప్టెంబర్ 1 నుంచి సంక్షేమ పథకాలు డోర్ డెలివరీ

4 లో

డిసెంబర్ 26న కడప స్టీల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన

సీఎం వైఎస్ జగన్ వెల్లడి

- వివరాలు 2లో

వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగులో జరిగిన రైతు దినోత్సవ సభలో ఓ రైతు ఇచ్చిన నాగలితో సీఎం వైఎస్ జగన్

నేడు తొలి సెమీఫైనల్

న్యూజిలాండ్‌తో భారత్ ఢీ

మధ్యాహ్నం 3 గంటల నుంచి మ్యాచ్

మూడోసారి ప్రపంచ కప్ సాధించే లక్ష్యానికి రెండడుగుల దూరంలో నిలిచిన భారత జట్టు నాకౌట్ సమరానికి సిద్ధమైంది. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రఫోర్డ్ మైదానంలో నేడు జరిగే తొలి సెమీఫైనల్లో న్యూజిలాండ్‌తో భారత్ తలపడుతుంది. టోర్నీలో ఏడు విజయాలు సాధించి ఒకటే మ్యాచ్‌లో ఓడిన కోహ్లి సేన అమితోత్సాహంతో బరిలోకి దిగుతోంది. లీగ్ దశలో ఈ రెండు టీమ్‌ల మధ్య జరగాల్సిన లీగ్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయిన నేపథ్యంలో తొలిసారి ఇరు జట్లు పోటీకి సై అంటున్నాయి. వర్షం కారణంగా సెమీఫైనల్‌కు అంతరాయం కలిగి ఆగిపోతే 'రిజర్వ్ డే' అయిన బుధవారం ఆటను కొనసాగిస్తారు. ఒకవేళ వర్షంతో మ్యాచ్‌లో ఫలితం తేలకపోతే లీగ్ దశలో ఎక్కువ పాయింట్లు సాధించిన భారత్ ఫైనల్‌కు చేరుతుంది. ప్రపంచ కప్ మెగా టోర్నీలో భారత్, న్యూజిలాండ్ మధ్య 7 మ్యాచ్‌లు జరగ్గా... భారత్ 3 గెలిచి, 4 ఓడింది.

- వివరాలు స్పోర్ట్స్‌లో

కర్ణాటక మంత్రుల రాజీనామా

అసంతృప్త ఎమ్మెల్యేలను బుజ్జగించేందుకు పదవీ త్యాగం

కాంగ్రెస్-జేడీఎస్ ప్రభుత్వం చివరి అస్త్రం

21 మంది కాంగ్రెస్, 9 మంది జేడీఎస్ మంత్రుల రాజీనామా

వీలైనంత త్వరలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ

ప్రభుత్వానికి ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేల షాక్.. బీజేపీకి మద్దతు

8 లో

సోమవారం గవర్నర్‌ను కలిసి మంత్రి పదవికి రాజీనామాను సమర్పిస్తున్న స్వతంత్ర ఎమ్మెల్యే శంకర్

మేం మంత్రులతో భేటీ అయ్యాం. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ మంత్రులు స్వచ్ఛందంగా తమ పదవులకు రాజీనామాలు సమర్పించారు. కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై తుది నిర్ణయాన్ని పార్టీ అధిష్టానానికి వదిలిపెట్టారు.

- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్

ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాన్ని పరిపాలించాల్సిన బాధ్యత నాపై ఉంది. ఆ బాధ్యతను నెరవేర్చడంపైనే నేను దృష్టి సారించా. ఇప్పుడు జరుగుతున్న రాజకీయ పరిణామాలపై నేను దృష్టి సారించలేదు. అంత అవసరం కూడా నాకు లేదు.

- కర్ణాటక సీఎం కుమారస్వామి

స్పీకర్ నిర్ణయమే కీలకం

గోవాకు రెబల్ ఎమ్మెల్యేలు

కేంద్రానికి ఎలాంటి సంబంధం లేదు

రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్య

- వివరాలు 8లో

పుట్టపర్తిలో వైఎస్సార్ ఐటీ పార్క్

- 350 ఎకరాల్లో ఏర్పాటుకు ప్రతిపాదన
- రూ.100 కోట్ల బడ్జెట్ కోరిన ఐటీ శాఖ
- బెంగళూరుకు సమీపం కావడంతో పెట్టుబడులు సులువంటున్న అధికారులు

- వివరాలు 2లో

యూపీలో ఘోరం

అదుపుతప్పి కాల్వలో పడిన బస్సు.. 29 మంది మృతి

- వివరాలు 8లో

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE

Vencobb FARM FRESH CHICKEN

ప్రతిపాదించిన నేటి గ్రుడ్లు & చికెన్ విజయవాడ లోన్ ధరలు

గ్రుడ్ల లిఫ్టింగ్ ధర ₹ 56 డజన్	ఫారం దగ్గర లైవ్ బర్డ్	90 కిలో	డ్రస్డ్ స్కిన్‌తో	162 కిలో
	లిఫ్టింగ్ లైవ్ బర్డ్	112 కిలో	స్కిన్‌లెస్	185 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

ఇష్టానుసార టెండర్లకు చెక్

తొలుత జ్యుడిషియల్ కమిషన్ పరిశీలించాకే టెండర్లు ఖరారు

సింగపూర్ కంపెనీల కోసం బాబు సర్కారు చేసిన సవరణలకు చెల్లుచీటీ

- కొత్తగా ఏపీఐడీఈ చట్టంలోకి పీపీపీ ప్రాజెక్టులతోపాటు ప్రభుత్వ ప్రాజెక్టులు
- ఇదే చట్టంలో జ్యుడిషియల్ కమిషన్‌ను కూడా చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం
- బడ్జెట్ సమావేశాల్లోనే ఈమేరకు బిల్లు
- భూముల రీ సర్వే కోసం ప్రత్యేక చట్టం కూడా
- సమగ్ర సర్వే చేసి యజమానులకు శాశ్వత హక్కు కల్పించేలా చర్యలు



సాక్షి, అమరావతి: ఇక ఇష్టానుసారంగా టెండర్ల ఖరారు కుదరదు. స్విస్ చాలెంజ్ ముసుగులో అస్మదీయ సంస్థలకు నామినేషన్‌పై పనులు కట్టబెట్టడం లాంటి అనైతిక చర్యలకు తెర దించుతూ ఈమేరకు చట్టంలోని లొసుగులను సవరించేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సిద్ధమైంది. ఐదేళ్ల పాలనలో ఎడాపెడా టెండర్లను ఖరారు చేయడమే కాకుండా అంచనాలను భారీగా పెంచేసి కమీషన్లు కాజేయటంపైనే టీడీపీ దృష్టి పెట్టింది. సూటిగా చెప్పాలంటే గత సర్కారు రాష్ట్ర ఖజానా నుంచే భారీ దోపిడీకి పాల్పడింది. ఈ నేపథ్యంలో టెండర్ల విధానంలో సమూల మార్పులు తెచ్చి ప్రజాధనాన్ని ఆదా చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారు. ఇందులో భాగంగానే టెండర్ల స్క్రూటినీ కోసం జ్యుడిషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగా ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే చట్ట సవరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఎనేబలింగ్ చట్టం(ఏపీఐడీఈ)-2001లో సవరణలకు మౌలిక సదుపాయాలు, పరిశ్రమలశాఖ కసరత్తు ప్రారంభించింది.

సింగపూర్ ప్రైవేట్ కంపెనీలకు సర్వ హక్కులు కల్పించిన బాబు సర్కారు

స్విస్ చాలెంజ్ ముసుగులో రాజధాని రైతుల నుంచి కారుచౌకగా తీసుకున్న భూములను సింగపూర్ ప్రైవేట్ సంస్థలకు

మిగతా 2వ పేజీలో ▶

జ్యుడిషియల్ స్క్రూటినీ చేసేందుకు వీలుగా..

ఏపీఐడీఈ చట్టం ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం(పీపీపీ)తో చేపట్టే ప్రాజెక్టులకే వర్తిస్తోంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టుల పనులన్నింటినీ కూడా ఈ చట్టం పరిధిలోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఇందుకు అనుగుణంగా చట్టంలో సవరణలను ప్రతిపాదించనున్నారు. మరోవైపు ఇదే చట్టంలో టెండర్లను జ్యుడీషియల్ స్క్రూటినీ చేసేందుకు వీలుగా జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేస్తూ కొత్తగా ప్రొవిజన్ చేర్చనున్నారు. దీంతో ఇక పీపీపీ ప్రాజెక్టులతో సహా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అన్ని రకాల పనుల టెండర్లను పూర్తి పారదర్శకతతో జ్యుడీషియల్ స్క్రూటినీ చేసిన అనంతరమే ఖరారు చేయనున్నారు. తద్వారా టెండర్లలో దోపిడీకి ఆస్కారం లేకుండా రాష్ట్ర ఖజానాకు నిధులు ఆదా అవుతాయని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు. టెండర్ల ఖరారుకు ముందు జ్యుడీషియల్ కమిషన్ పరిశీలనకు పంపిస్తారు. కమిషన్ ఏమైనా మార్పులు చేర్పులు సూచిస్తే అందుకు అనుగుణంగా చర్యలు తీసుకున్నాకే టెండర్లను ఖరారు చేస్తారని ఆ ఉన్నతాధికారి వివరించారు. ఈనెల 11వతేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఈ బిల్లుకు ఆమోదం తెలిపాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

విద్యా వ్యాపారానికి ముకుతాడు

విద్యాసంస్థల నియంత్రణ మండలి ఏర్పాటుకు సన్నద్ధం

శరవేగంగా ముసాయిదా బిల్లుపై అధికారుల కసరత్తు

మంత్రివర్గం ఆమోదించాక అసెంబ్లీలో బిల్లు

పాఠశాలలు, కాలేజీల నియంత్రణకు విభాగాలు

ఫీజుల కట్టడితోపాటు ప్రమాణాల పెంపు, వేతనాలు, మౌలిక సదుపాయాలపైనా పర్యవేక్షణ

- వివరాలు 5లో

ఇలా పేమెంట్ల మీద పడుకుంటే కుదర్దు! హోటల్‌లో రూం తీసుకోవాల్సిందే!!

బడ్జెట్.. ముంచెన్!

పన్ను పోటుతో మార్కెట్లు భారీ పతనం

సెన్సెక్స్ 38,800 పాయింట్లు డౌన్.. 11,600 పాయింట్ల కిందకు నిఫ్టీ.. ఈ ఏడాది ఇదే అత్యధిక నష్టం

- సంపన్నులపై సర్‌చార్జీ భారం
- దీంతో విదేశీ ఇన్వెస్టర్లకు మరింత పన్ను సెగ..
- అంచనాలను మించిన అమెరికా ఉద్యోగ గణాంకాలు
- తగ్గిన ఫెడ్ రేట్ల కోత అంచనాలు.. నష్టాల్లో మార్కెట్లు
- జూన్ క్వార్టర్ ఫలితాలపై ఆందోళన

- బిజినెస్‌లో

మహానేతకు ఘన నివాళులు

ప్రత్యేక ప్రార్థనలలో సీఎం వైఎస్ జగన్, కుటుంబ సభ్యులు

సీఎం హోదాలో తొలిసారిగా ఇడుపులపాయకు రాక

ఘన స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు, అధికారులు

పులివెందుల : దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 70వ జయంతి వేడుకలను ఇడుపులపాయలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా సోమవారం ఉదయం కడప నుంచి సతీమణి వైఎస్ భారతిరెడ్డితో కలిసి హెలికాప్టర్‌లో ఇడుపులపాయకు చేరుకున్నారు. వీరికి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హరికిరణ్ పూలబొకేలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం వైఎస్సార్ ఘాట్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు ఘన స్వాగతం లభించింది. అనంతరం వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. వారితో పాటు వైఎస్సార్‌సీపీ గౌరవాధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ, దివంగత వైఎస్ జార్జిరెడ్డి సతీమణి వైఎస్ భారతమ్మ, వైఎస్ జగన్ సోదరి షర్మిలమ్మ, బ్రదర్ అనిల్‌కుమార్, వైఎస్ జగన్ కుమార్తెలు హర్ష, వర్ష, షర్మిల కుమారుడు రాజారెడ్డి, కుమార్తె అంజలి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్సార్ సోదరులు రవీంద్రనాథరెడ్డి, సుధీకర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కన్నబాబు, ఎమ్మెల్యేలు రవీంద్రనాథరెడ్డి, మేడా మల్లికార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, కమలాపురం సమన్వయకర్త దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్తలు వైఎస్ ప్రకాష్‌రెడ్డి, వైఎస్ ప్రతాప్‌రెడ్డి, పులివెందుల వైఎస్సార్‌సీపీ నేత వైఎస్ మనోహర్‌రెడ్డి, చక్రాయపేట మండల నాయకులు వైఎస్ కొండారెడ్డి, లింగాల, సింహాద్రిపురం మండలాల ఇన్‌చార్జి ఎన్.శివప్రకాష్‌రెడ్డి, వివేకా అల్లుడు నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ గూడూరు రవి, మాజీ ఎమ్మెల్సీ రెహ్మాన్, ఎస్టేట్ మేనేజర్ భాస్కర్‌రాజు తదితరులు పాస్టర్లు బెనహర్ బాబు, నరేంద్రకుమార్, మృత్యుంజయ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తర్వాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ విజయమ్మ, వైఎస్ షర్మిలమ్మ వైఎస్సార్ ఘాట్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఇడుపులపాయలోని ఎస్టేట్‌లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కాసేపు గడిపారు. అక్కడికి వచ్చిన బంధువులందరిని పేరు పేరున ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ నుంచి సీఎం వైఎస్ జగన్ రోడ్డు మార్గాన గండి క్షేత్రానికి వెళ్లారు.

సోమవారం ఇడుపులపాయలో తన తండ్రి వైఎస్సార్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. చిత్రంలో వైఎస్ విజయమ్మ, వైఎస్ భారతి, షర్మిల, అనిల్‌కుమార్, ఇతర కుటుంబ సభ్యులు

రైతు బాగే రాష్ట్రం బాగు

సోమవారం జమ్మలమడుగులో జరిగిన సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. సభకు భారీ సంఖ్యలో హాజరైన ప్రజానీకంలో ఓ భాగం

▶ మొదటి పేజీ తరువాయి

ఎలాంటి ప్రేమ ఉండేదో నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎవరికి మైక్ ఇచ్చినా వైఎస్సార్ గురించి నా కంటే బాగా చెబుతారు. రైతుల సంక్షేమం విషయంలో ఎందాకైనా ముందుకెళ్లడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

నెల రోజుల్లో ఏం చేశామంటే..

అధికారంలోకి రాగానే నెల రోజుల్లోనే అన్నదాతల కోసం 'వైఎస్సార్ సున్నా వడ్డీ' పథకానికి శ్రీకారం చుట్టాం. మన ప్రభుత్వంలో ఈ సంవత్సరం కేవలం రైతులకు రూ.84,000 కోట్ల రుణాలు అందించాలని నిర్ణయం తీసుకున్నాం. పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో తిరిగి చెల్లిస్తే వాటిపైవడ్డీ కట్టాల్సిన పనిలేదు. కడప జిల్లాలో జూన్ 1 నుంచి జూలై 7వ తేదీ దాకా అంటే 37 రోజుల్లో రైతన్నలకు రూ.1,000 కోట్ల పంటలు రుణాలు అందించాం. పంట రుణాలు ఇకపై సున్నా వడ్డీకే అందుబాటులోకి వస్తాయి. రైతన్నల కోసం తీసుకున్న మరో నిర్ణయం.. పగటిపూటే 9 గంటల పాటు ఉచిత విద్యుత్ సరఫరా. ఇప్పటికే వెసులుబాటు ఉన్న 60 శాతం ఫీడర్లలో దీన్ని అమలు చేస్తాం. అధికారుల సూచనల మేరకు మిగిలిన 40 శాతం ఫీడర్లలో పగటిపూటే 9 గంటల పాటు ఉచిత విద్యుత్ సరఫరా చేయడానికి రూ.1,700 కోట్లు వెంటనే విడుదల చేశాం. అలాగే ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ కరెంటు సరఫరా చేస్తున్నాం. 'వైఎస్సార్ ఉచిత పంటల బీమా' పథకానికి కూడా శ్రీకారం చుట్టాం ఇన్సూరెన్స్ ప్రీమియం సొమ్మును రైతుల తరపున ప్రభుత్వమే చెల్లిస్తుంది ప్రభుత్వమే ఇన్సూరెన్స్ సొమ్మును రాబట్టి, రైతన్నలకు అందజేస్తుంది. 'వైఎస్సార్ ఉచిత పంటల బీమా' పథకం కింద 55 లక్షల మంది రైతుల తరపున 1.38 కోట్ల ఎకరాలకు గాను అక్షరాలా రూ.2,164 కోట్ల బీమా ప్రీమియాన్ని ఇకపై ప్రభుత్వమే చెల్లిస్తుంది. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్న ఉద్దేశంతో రూ.3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయబోతున్నాం. అధికారంలోకి రాగానే శనగ రైతులకు తోడుగా ఉండేందుకు క్వింటాల్‌కు రూ.1,500 చొప్పున ఇవ్వబోతున్నాం. ఎకరాకు 6 క్వింటాళ్లు అంటే ప్రతి ఎకరాకు రూ.9,000 చొప్పున రైతన్నల చేతిలో పెట్టబోతున్నాం. శనగ రైతులను ఆదుకోవడానికి అధికారంలోకి వచ్చి నెల తిరక్కముందే రూ.330 కోట్లు కేటాయించాం. పామాయిల్ రైతులకు అండగా ఉండడానికి రేట్లను పూర్తిగా సవరించాం. తెలంగాణలో రైతులకు లభిస్తున్న ధరలే మన రాష్ట్రంలోని పామాయిల్ రైతులకు దక్కేలా చర్యలు తీసుకున్నాం. దానివల్ల ప్రభుత్వంపై రూ.80 కోట్ల భారం పడుతున్నా ఫర్వాలేదని భావించి సంతకం చేశాం.

బాబు నిర్లక్ష్యం వల్లే విత్తనాల కొరత

ఖరీఫ్ సీజన్ మొదలయ్యే నాటికి రైతులకు విత్తనాలను అందుబాటులోకి తీసుకురావాలి. ఇందుకోసం గత ఖరీఫ్ సీజన్ అయిపోయిన వెంటనే నవంబర్ నెల నుంచే చర్యలు తీసుకోవాలి. మే నెల వచ్చే సరికి విత్తనాలను సిద్ధం చేసి పెట్టుకోవాలి. కానీ, చంద్రబాబు ప్రభుత్వం దానిపై దృష్టి పెట్టిన పాపాన పోలేదు. విత్తనాలకు సంబంధించిన రూ.384 కోట్ల బకాయిలను సైతం చెల్లించలేదు. మన ప్రభుత్వం విత్తనాలకు సంబంధించిన రూ.384 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని ఆదేశాలు జారీ చేశా. ఎంత ఖర్చయినా ఫర్వాలేదు, విత్తనాలు కొనుగోలు చేసి, ప్రతి రైతుకూ అందజేయండి అని చెప్పా. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన రూ.960 కోట్ల బకాయిలను తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు చెల్లించలేదు. మనం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే చంద్రబాబు చేసిన తప్పిదాన్ని సరి చేశాం. రైతులకు రూ.960 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని అధికారులకు ఆదేశాలిచ్చాం. రైతులకు ఇప్పటికే రూ.300 కోట్లు చెల్లించేశాం.

ఇక నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు

రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు లభించేలా ప్రభుత్వం నడుం బిగించింది. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యతను తేల్చడానికి ప్రతి నియోజకవర్గంలో ఒక ల్యాబోరేటరీని తీసుకొస్తున్నాం. నాణ్యతను నిర్ధారించిన తర్వాతే వాటిని గ్రామ స్థాయిలో నేరుగా రైతులకు విక్రయించేలా చర్యలు తీసుకుంటాం. సంవత్సరం తిరక్కముందే మీ గ్రామంలో షాపులు కనిపిస్తాయి.

మార్కెట్ కమిటీలకు ఎమ్మెల్యేలు గౌరవ చైర్మన్లు

నియోజకవర్గాల్లో పంటల పరిస్థితి ఏమిటి? అక్కడ రైతుల కష్టాలేంటి? ఆ జిల్లాలోపంటల ధరలు ఎలా ఉన్నాయి? పంటలకు ఎలాంటి గిట్టుబాటు ధరలు కల్పించాలి? అనే దానిపై సూచనలు తీసుకోవడానికి మార్కెట్ కమిటీలకు ఇకపై ఎమ్మెల్యేలనే గౌరవ చైర్మన్లుగా నియమిస్తామని సగర్వంగా చెబుతున్నా. ఎమ్మెల్యేలు రైతులతో నేరుగా భేటీ అవుతారు. పంటలు, ధరల పరిస్థితిని స్వయంగా తెలుసుకుంటారు. తమ నియోజకవర్గంలో పండిన ఫలానా పంటకు ఫలానా మేర గిట్టుబాటు ధర కల్పించాలంటూ ప్రభుత్వానికి సిఫార్సు చేస్తారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఆ నియోజకవర్గంలో పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రూ.3,000 కోట్ల ధరల స్థిరీకరణ నిధి నుంచి నిధులు విడుదల చేస్తుంది. 'నాఫెడ్'ను ఏర్పాటు చేసి, ఐదు కొనుగోలు కేంద్రాల ద్వారా కొబ్బరికి కనీస మద్దతు ధర కల్పించేందుకు ఈ సంవత్సరం చర్యలు తీసుకుంటున్నాం. 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 200 రిగ్గులు కొనుగోలు చేసి, ప్రతి రైతన్నకు ఉచితంగా బోర్లు వేసే కార్యక్రమాన్ని ఇదే సంవత్సరంలో ప్రారంభించబోతున్నాం.

జమ్మలమడుగు సభలో ప్రసంగిస్తున్న సీఎం వైఎస్ జగన్. వేదికపై మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు

డిసెంబర్ 26న కడప స్టీల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన

కడప జిల్లాలో ఇక్కడికి దగ్గర్లోనే ఒక కలగా మిగిలిపోయిన స్టీల్ ప్లాంట్ కనిపిస్తోంది. డిసెంబర్ 26న అదే స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తానని హామీ ఇస్తున్నా. మూడేళ్లలోనే ఆ ప్రాజెక్టును పూర్తిచేస్తాం. కుందూ నదిపై రాజోలి, జోలదరాశి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టబోతున్నాం. వాటి నిర్మాణానికి ఈ ఏడాది డిసెంబర్ 26న శంకుస్థాపన చేస్తాం. కుందూ నది నుంచి ఎత్తిపోతల ద్వారా తెలుగుగంగ కాలువ గుండా బ్రహ్మంసాగర్‌కు నీటిని తరలిస్తాం. ఆ కార్యక్రమాన్ని డిసెంబర్ 26న ప్రారంభిస్తాం. దేవుడు దయతలిస్తే గండికోట రిజర్వాయర్‌లో ఈ సంవత్సరం 20 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు చర్యలు చేపడతాం.

రానున్న సంవత్సరంలో ఇంకెన్నో చర్యలు

రైతులు బాగుంటేనే ఏ రాష్ట్రమైనా బాగుంటుంది. 62 శాతం జనాభా కష్టాల్లో ఉంటే ఏ రాష్ట్రమూ బాగుండదు. అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా రాబోయే సంవత్సరం కాలంలోనే ఇంకెన్నో కార్యక్రమాలు చేపట్టబోతున్నాం. తుపాను వచ్చినా, కరువు వల్ల పంటలు నష్టపోయినా రైతన్నలను ఆదుకోవడానికి రూ.2,000 కోట్లతో 'విపత్తుల సహాయ నిధి' ఏర్పాటు చేయబోతున్నాం. ఈ పథకాన్ని ఈ సంవత్సరం నుంచే అమలు చేస్తాం. ఖరీఫ్‌లో నష్టపోయిన రైతులకు రబీలోనే సాయం అందజేస్తాం. 'వైఎస్సార్ రైతు భరోసా'ను తీసుకొస్తున్నాం. పంటల సాగుకు సిద్ధమయ్యే నాటికే మే నెలలోనే పెట్టుబడి కోసం రైతన్న చేతిలో రూ.12,500 పెడతాం. ఈ పథకాన్ని మే నెలలో అమలు చేయాల్సి ఉన్నప్పటికీ కూడా రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని ఏడు నెలల ముందే అమలు చేస్తున్నాం. రబీ సీజన్ మొదలయ్యే నాటికి ఈ ఏడాది అక్టోబర్ 15వ తేదీన ప్రతి రైతుకు రూ.12,500 ఇవ్వబోతున్నాం. దేశ చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా దాదాపు 70 లక్షల రైతులు, కౌలు రైతుల కుటుంబాలకు 'వైఎస్సార్ రైతు భరోసా' కింద అక్టోబర్ 15వ తేదీన రూ.8,750 కోట్లు ఇవ్వబోతున్నామని చెప్పడానికి గర్వపడుతున్నా. దాదాపు 16 లక్షల మంది కౌలు రైతులకు కూడా దీనివల్ల మేలు జరుగుతుంది. ఇంత భారీ మొత్తాన్ని ఒకేసారి రైతుల చేతికి ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే కాదు, 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్న భారతదేశ చరిత్రలోనే ఎక్కడా లేదు. భూ యజమానులకు ఉన్న హక్కులను పూర్తిగా కాపాడుతూ కౌలుదారులకు మేలు చేసే విధంగా 11 నెలల పాటు మాత్రమే సాగు ఒప్పందం ఉండేలా కౌలు రైతుల చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నాం. మొదటి ఏడాదే సహకార రంగం పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో భాగంగా సహకార రంగంలో ఉన్న చెన్నూరు చక్కెర ఫ్యాక్టరీని మళ్లీ తెరిపిస్తాం. ప్రతి నియోజకవర్గంలో గోడౌన్లు, కోల్డ్ స్టోరేజీలు, అవసరం మేరకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఇదే సంవత్సరం చర్యలు తీసుకోబోతున్నాం.

బాధిత రైతు కుటుంబాలకు రూ.7 లక్షలు

రాయలసీమ ప్రాంతం. చంద్రబాబు పాలనలో కరువు వచ్చినా రైతాంగాన్ని పట్టించుకున్న నాథుడు లేడు. 2018 ఖరీఫ్‌లో వచ్చిన కరువుకు సంబంధించి రైతులకు రూ.2,000 కోట్ల పెట్టుబడి రాయితీ(ఇన్‌పుట్ సబ్సిడీ) సొమ్ము చెల్లించాల్సి ఉండగా, అప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబు పట్టించుకోలేదు. మన సర్కారు వచ్చాక నెల రోజులు కూడా తిరక్కముందే రైతుల పక్షపాతిగా ఆ ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలను విడుదల చేస్తూ సంతకం చేశాం. అధికారంలోకి రాగానే ట్రాక్టర్లపై రోడ్డు ట్యాక్స్ రద్దు చేశాం. 'వ్యవసాయ మిషన్' ఏర్పాటు చేశాం. పులివెందులలో అరటి పరిశోధనా కేంద్రం నెలకొల్పుతున్నాం. రైతు ఆత్మహత్య చేసుకున్నా, ప్రమాదవశాత్తూ చనిపోయినా, జరగరానిది జరిగినా మీరే అక్కడికి వెళ్లండి అని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశాం. బాధిత కుటుంబాన్ని ఓదార్చి, రూ.7 లక్షల చెక్కును వారి చేతుల్లో పెట్టండి అని ఆదేశాలిచ్చాం. మనం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ శాఖ మంత్రిని పొగాకు కొనుగోలు కేంద్రాల దగ్గరకు పంపించా. కొనుగోలుదారులతో మాట్లాడి, పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు ఇప్పించే కార్యక్రమాన్ని కేవలం ఈ నెల రోజుల్లోనే చేశాం.

- 'వైఎస్సార్ సున్నా వడ్డీ' పథకానికి శ్రీకారం
- ఈ సంవత్సరం రైతులకు రూ.84,000 కోట్ల రుణాలు ఇస్తాం
- రుణాలు సకాలంలో తిరిగి చెల్లిస్తే వాటిపై వడ్డీ కట్టాల్సిన పనిలేదు
- 60 శాతం ఫీడర్లలో పగటిపూటే 9 గంటల పాటు ఉచిత విద్యుత్
- మిగిలిన 40 శాతం ఫీడర్లలో అమలుకు రూ.1,700 కోట్లు విడుదల
- ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ కరెంటు
- 'వైఎస్సార్ ఉచిత పంటల బీమా' పథకం అమలు
- 55 లక్షల మంది రైతుల తరపున రూ.2,164 కోట్ల బీమా ప్రీమియాన్ని ఇకపై ప్రభుత్వమే చెల్లిస్తుంది
- రూ.3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు
- శనగ రైతులను ఆదుకోవడానికి రూ.330 కోట్లు
- విత్తనాలకు సంబంధించిన చంద్రబాబు చెల్లించాల్సిన రూ.384 కోట్ల బకాయిలను చెల్లించాం
- ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన రూ.960 కోట్ల బకాయిలు రైతులకు చెల్లింపు
- 2018 ఖరీఫ్ కరువుకు సంబంధించి రైతులకు రూ.2,000 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల
- రైతు ఆత్మహత్య చేసుకున్నా ప్రమాదవశాత్తూ చనిపోయినా రైతు కుటుంబానికి రూ.7 లక్షలు

గోదావరి జలాలతో పొలాలు సస్యశ్యామలం

గోదావరి జలాలు మన కళ్ల ముందే వృథాగా సముద్రంలో కలిసి పోతున్నాయి. గోదావరి జిల్లాలను శ్రీశైలంలోకి తీసుకొస్తే మన ప్రాంతం ఎలా మారిపోతుందో చెప్పాల్సిన పనిలేదు. ఈ విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి నుంచి ఆమోదం తీసుకున్నాం. గోదావరి నీటిని శ్రీశైలానికి తీసుకొచ్చి, రాయలసీమ, ప్రకాశం జిల్లాలను సస్యశ్యామలం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. కృష్ణా ఆయకట్టు పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. గోదావరి నీటిని శ్రీశైలానికి, నాగార్జునా సాగర్‌కు తీసుకొచ్చి, కృష్ణా ఆయకట్టును పూర్తిగా స్థిరీకరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టగలిగాం అంటే నిజంగా దేవుడు మన వైపు ఉన్నాడని చెప్పడానికి ఇదొక నిదర్శనం.

- రూ.2,000 కోట్లతో 'విపత్తుల సహాయ నిధి' ఏర్పాటు చేయబోతున్నాం.
- 'వైఎస్సార్ రైతు భరోసా' కింద ప్రతి రైతుకు రూ.12,500
- అక్టోబర్ 15న రూ.8,750 కోట్ల పంపిణీ
- భూ యజమానుల హక్కులను పూర్తిగా కాపాడుతూ కౌలుదారులకు మేలు చేసే విధంగా 11 నెలల పాటు మాత్రమే సాగు ఒప్పందం ఉండేలా చట్టాల్లో మార్పులు
- సహకార రంగంలో ఉన్న చెన్నూరు చక్కెర ఫ్యాక్టరీని మళ్లీ తెరిపిస్తాం.
- ప్రతి నియోజకవర్గంలో గోడౌన్లు, కోల్డ్ స్టోరేజీలు, అవసరం మేరకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు
- విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యతను తేల్చడానికి ప్రతి నియోజకవర్గంలో ఒక ల్యాబోరేటరీ
- 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి రైతన్నకు ఉచితంగా బోర్లు
- గోదావరి నీటిని శ్రీశైలానికి తీసుకొచ్చి, రాయలసీమ, ప్రకాశం జిల్లాలను సస్యశ్యామలం చేసే కార్యక్రమానికి శ్రీకారం

ఇష్టానుసార టెండర్లకు చెక్

▶ మొదటి పేజీ తరువాయి

అప్పగించేందుకు వీలుగా చంద్రబాబు సర్కారు ఏపీఐడీఈ చట్టంలో సవరణలు తెచ్చింది. స్విస్ చాలెంజ్ విధానంలో సీఎస్ నేతృత్వంలోని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆథారిటీ తొలుత ప్రాజెక్టు ప్రతిపాదనలను పరిశీలించాల్సి ఉండగా టీడీపీ హయాంలో మాత్రం సింగపూర్ కంపెనీల ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపిన తరువాత తాపీగా సీఎస్ వద్దకు పంపించడం గమనార్హం. దీన్ని హైకోర్టు తప్పుబట్టడంతో ఏకంగా సీఎస్ నేతృత్వంలోని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అథారిటీనే రద్దు చేస్తూ ఏపీఐడీఈ-2001 చట్టంలో చంద్రబాబు సర్కారు నాడు సవరణలు చేసింది. సింగపూర్ ప్రైవేట్ కంపెనీలు కోరిన విధంగా రాజధాని భూములపై సర్వహక్కులు కల్పిస్తూ మరోసారి కూడా చంద్రబాబు సర్కారు ఏపీఐడీఈ చట్టంలో సవరణలు చేసింది. ఈ సవరణలన్నీ సింగపూర్ కంపెనీలకు భారీ ఆర్థిక ప్రయోజనం కల్పిస్తూ రాష్ట్ర ఖజానాకు నష్టం చేకూర్చేలా ఉన్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు సర్కారు చేసిన సవరణలన్నింటినీ ఏపీఐడీఈ చట్టం నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా ఏపీఐడీఈ చట్టంలో సవరణలను తీసుకురానున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా భూముల రీ సర్వేకు చట్టం

రాష్ట్రవ్యాప్తంగా భూముల రీ సర్వే కూడా నిర్వహించాలని ముఖ్యమంత్రి జగన్ నిర్ణయించారు. ప్రస్తుతం భూములపై ఉన్న హక్కులు ఊహాజనితమేనని, వాస్తవ హక్కులు కాదని, దీంతో భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఒకరికి చెందిన భూమిని మరొకరు కాజేయడం, తప్పుడు హక్కు పత్రాలను సృష్టించడం లాంటి చర్యలు ప్రస్తుతం జరుగుతున్నాయి. వీటికి స్వస్తి పలుకుతూ రాష్ట్రంలో భూములన్నీ రీ సర్వే కోసం ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రత్యేక చట్టం తీసుకురావాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు ఉన్నతాధికారి తెలిపారు. ఇందుకు అనుగుణంగా సమగ్ర టైటిల్‌ను కల్పించేందుకు వీలుగా చట్టం తీసుకురానున్నారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ చట్టంపై కసరత్తు ప్రారంభించారు. భూములన్నీ సర్వే చేసి వాస్తవ యజమానులకు శాశ్వతమైన హక్కు కల్పించడమే దీని లక్ష్యమని ఆ అధికారి వివరించారు. ఇందులో భాగంగానే గ్రామ సచివాలయాల్లో ల్యాండ్ సర్వే అసిస్టెంట్ల నియామకాలను చేపడుతున్నట్లు తెలిపారు. భూములు రీ సర్వే చేసి శాశ్వత హక్కు కల్పించిన తరువాత సివిల్ న్యాయస్థానాలు ప్రశ్నించకుండా ఉండేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అధికార వర్గాలు తెలిపాయి.

పుట్టపర్తిలో వైఎస్సార్ ఐటీ పార్క్

- 350 ఎకరాల్లో ఏర్పాటుకు ప్రతిపాదన
- రూ.100 కోట్ల బడ్జెట్ కోరిన ఐటీ శాఖ

సాక్షి, అమరావతి: రాయలసీమలోని వెనుకబడిన ప్రాంతం అనంతపురం జిల్లాలో భారీ ఐటీ పార్క్ ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందుకోసం బెంగళూరుకు సమీపంలో ఉన్న పుట్టపర్తిని ఎంచుకుంది. పుట్టపర్తి సమీపంలో సుమారు 350 ఎకరాల విస్తీర్ణంలో వైఎస్సార్ ఐటీ పార్క్‌ను ఏర్పాటు చేయడానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే బెంగళూరు నగరం బాగా విస్తరించడమే కాకుండా భారీ ట్రాఫిక్ జామ్‌తో ఉద్యోగస్తులు సకాలంలో కార్యాలయాలకు చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కంపెనీలు పెట్టుబడుల కోసం ఇతర ప్రత్యామ్నాయ ప్రదేశాలను పరిశీలిస్తున్నాయి. బెంగళూరుకు 150 కి.మీ. దూరంలో పుటపర్తి ఉండటం, ఇప్పటికే విమానాశ్రయంతో పాటు అన్ని మౌలిక వసతులు ఉండటంతో ఐటీ పెట్టుబడులను ఆకర్షించడానికి పుటపర్తి అనువైన కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే విశాఖను ఐటీ హబ్‌గా అధిక ప్రాధాన్యమిస్తూనే పుటపర్తిని కూడా ప్రమోట్ చేయాలని నిర్ణయించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఐటీ పార్క్ ఏర్పాటుకు రూ.100 కోట్లు కేటాయించాలని ఇప్పటికే ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు ఈ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న ముఖ్య అధికారి తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఐటీ పార్క్‌కు నిధులు కేటాయిస్తారన్న ఆశాభావాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

బాక్సైట్ తవ్వకాలకు సర్కారు నో

- లండన్‌లో 'ఆర్బిట్రేషన్' ఆపించాలని ప్రధాని కార్యాలయానికి వినతి
- హైకోర్టులో కేసు విచారణలోఉందని వెల్లడి

సాక్షి, అమరావతి: విశాఖపట్నం ఏజెన్సీలో బాక్సైట్ తవ్వకాలను ఎట్టిపరిస్థితుల్లో జరిపే అవకాశం లేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి కార్యాలయానికి తేల్చి చెప్పింది. బాక్సైట్ సరఫరా ఒప్పందం రద్దు వ్యవహారంపై ఏపీ హైకోర్టులో విచారణ నడుస్తున్నందున లండన్ ఆర్బిట్రేషన్‌ను (మధ్యవర్తిత్వం) నిలుపుదల చేయించాలని ప్రధానమంత్రి కార్యాలయాన్ని కోరింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని రాష్ట్ర గనుల శాఖ, ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) ప్రతినిధి బృందం ఈ మేరకు పీఎంవోకు విజ్ఞప్తి చేసింది. విశాఖపట్నం ఏజెన్సీలో మైనింగ్ లీజులు, ఇతర అనుమతులన్నీ లభిస్తే అక్కడ తవ్వే ఖనిజాన్ని సరఫరా చేస్తామంటూ ఏపీఎండీసీ గతంలో ఆన్‌రాక్ జాయింట్ వెంచర్ సంస్థతో ఒప్పందం చేసుకుంది. తర్వాత కాలంలో ప్రభుత్వాలు మారడం, ఏజెన్సీలో బాక్సైట్ తవ్వకాలు జరపరాదని గిరిజనులు డిమాండ్ చేయడం వంటి పరిణామాల నేపథ్యంలో ఈ ఒప్పందాన్ని ఏపీఎండీసీ రద్దు చేసుకుంది. ఈ మేరకు ఏపీఎండీసీ, ఆన్‌రాక్, రస్ ఆల్ ఖైమా సంస్థల మధ్య కుదిరిన ఒప్పందాన్ని రద్దు చేసినట్టు ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీనిని ఆన్‌రాక్ సంస్థ హైకోర్టులో సవాల్ చేయగా, విచారణ కొనసాగుతోంది. మరోవైపు దుబాయ్‌కు చెందిన ఆన్‌రాక్ భాగస్వామ్య సంస్థ రస్ ఆల్ ఖైమా సంస్థ లండన్ కోర్టులో ఈ అంశంపై ఫిర్యాదు చేసింది. బాక్సైట్ ఖనిజం సరఫరా ఒప్పందాన్ని రద్దు చేయడం వల్ల తాము నష్టపోయామని, అందుకు భారత ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇప్పించాలని కోరింది. దీనిపై ఏడాదిగా లండన్ కోర్టులో ఆర్బిట్రేషన్ సాగుతోంది. ఈ నేపథ్యంలో పీఎంవో రాష్ట్ర అధికారులను పిలిపించి వివరాలు కోరింది. ఆగస్టు 5న లండన్‌లో ఆర్బిట్రేషన్‌కు రావాలని లండన్ కోర్టు నుంచి ప్రధాన మంత్రి కార్యాలయానికి లేఖ అందిన నేపథ్యంలో అక్కడ అనుసరించాల్సిన వ్యూహం ఖరారు చేయడం కోసం పీఎంవో అధికారులు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని పిలిపించారు. 'ఇప్పటివరకూ జరిగిన పరిణామాలు, అందుకు దారితీసిన పరిస్థితులు, రాష్ట్ర ప్రభుత్వం తరపున వినిపించాల్సిన వాదనకు సంబంధించి సమగ్ర పత్రాలు పంపించండి' అని ప్రధాని కార్యాలయం రాష్ట్ర అధికారులకు సూచించింది. 'మైనింగ్ లీజులతోపాటు అన్ని అనుమతులు లభిస్తే ఖనిజాన్ని తవ్వ

అసెంబ్లీ సమావేశాలపై నేడు స్పీకర్ సమీక్ష

సాక్షి, అమరావతి: 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించిన ఏర్పాట్లపై శాసన సభాపతి తమ్మినేని సీతారాం మంగళవారం అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 11కు సీఎస్, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులతో చర్చించనున్నారు. సమావేశాల నిర్వహణకు సంబంధించిన అంశాలు, భద్రతా చర్యలపై అధికారులతో మాట్లాడనున్నారు. ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ 12న అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. వ్యవసాయ శాఖ బడ్జెట్‌ను ప్రత్యేకంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.

ఏపీకి డిప్యుటేషన్‌పై కేంద్ర అధికారి ధర్మారెడ్డి

- ప్రస్తుతం కేంద్ర హోం మంత్రిత్వ శాఖలో విధులు
- త్వరలో టీటీడీ జేఈవోగా నియామకం

సాక్షి, అమరావతి/సాక్షి, న్యూఢిల్లీ: కేంద్ర హోం మంత్రిత్వ శాఖలో సంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఏవీ ధర్మారెడ్డిని ఏపీకి డిప్యుటేషన్‌పై పంపిస్తూ కేంద్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్ సర్వీసెస్ (ఐడీఈఎస్)లో 1991 బ్యాచ్‌కు చెందిన ధర్మారెడ్డిని డిప్యుటేషన్‌పై రాష్ట్రానికి పంపించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిపై కేంద్రం సానుకూలంగా స్పందించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను కేంద్ర హోం శాఖ కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ పంపించగా.. ఆ కమిటీ ధర్మారెడ్డిని ఏడేళ్లపాటు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఏపీకి డిప్యుటేషన్‌పై నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ధర్మారెడ్డి తిరుమలలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ)గా పనిచేశారు. ఇప్పుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆయనను టీటీడీ జేఈవోగా నియమించాలని నిర్ణయించినట్టు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ధర్మారెడ్డి కర్నూలు జిల్లా నందికొట్కూరు తాలూకా పారుమంచల గ్రామానికి చెందిన వారు.

31 వరకు ఇంటర్మీడియెట్ రెండో విడత ప్రవేశాలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల్లో ఉన్న ఇంటర్మీడియెట్ కాలేజీల్లో ఫస్టియర్‌లో చేరికలకు సంబంధించి రెండో విడత ప్రవేశాలు ఈ నెల 8వ తేదీ నుంచి చేపట్టనున్నట్లు ఇంటర్మీడియెట్ బోర్డు కార్యదర్శి కాంతిలాల్ దండే సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు ఈ ప్రవేశాలకు అవకాశముంది. 31వ తేదీ తరువాత ప్రవేశాలకు అవకాశం ఇవ్వబోరు.

జాతీయ ప్రతిభా ఉపకార వేతనాలకు ఎంపిక

రాష్ట్రంలో జాతీయ ప్రతిభా ఉపకార వేతనాలకు ఎంపిక అయిన విద్యార్థుల ప్రతిభా పత్రాలను ఆయా డీఈఓలకు పంపినట్లు ప్రభుత్వ పరీక్షల సంచాలకుడు సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో వారి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు మార్గదర్శకాలను ప్రతిభా పత్రం వెనుక సూచించినట్లు వివరించారు.

కన్నతల్లిపై కొడుకు అత్యాచారయత్నం

రోకలి బండతో కొట్టి చంపిన తల్లి

మృతుడు శ్రీనివాసులు

బొమ్మలసత్రం: నవమాసాలు మోసి జన్మనిచ్చిన తల్లినే చెరబట్టాడు ఓ ప్రబుద్ధుడు. మద్యం మత్తులో తల్లిని చిత్రహింసలకు గురి చేసి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. దీంతో తిరగబడిన తల్లి రోకలిబండతో అతని తలపై మోది హత్య చేసింది. ఈ ఘటన కర్నూలు జిల్లా నంద్యాల మండలం పెద్దకొట్టాల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. నంద్యాల తాలూకా సీఐ ఈ మేరకు వివరాలను వెల్లడించారు. పెద్దకొట్టాల గ్రామానికి చెందిన ఆంజనమ్మకు శ్రీనివాసులు (35) ఒక్కడే కుమారుడు. ఇతనికి అదే గ్రామానికి చెందిన పుల్లమ్మతో ఐదేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం.. శ్రీనివాసులు జులాయిగా తిరుగుతూ మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో భార్య మూడు నెలల కిందట అతన్ని వదిలి పుట్టింటికి వెళ్లిపోయింది. సోమవారం సాయంత్రం మద్యం సేవించి ఇంటికి వెళ్లిన శ్రీనివాసులు తల్లిని తన కోరిక తీర్చాలంటూ దాదాపు అరగంట పాటు వేధించసాగాడు. దీంతో ఆమె సహించలేక పక్కనే ఉన్న రోకలిబండతో తలపై బాదడంతో శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆంజనమ్మ కేకలు విని స్థానికులు అక్కడికి చేరుకున్నారు. అనంతరం ఘటనపై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మృతుడి తల్లిని అదుపులోకి తీసుకున్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia
ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

E-T.N.No. 02-DEN/TPTY/E
Tender తేది: 05.07.2019

భారత రాష్ట్రపతి తరఫున వ్యవహరిస్తున్న DEN/LGD పట్టికలో దిగువ తెలిపిన విధంగా ఇ-టెండర్లు కోరుచున్నారు. బిడ్డరు ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే తమ అసలు/సవరించిన బిడ్లు దాఖలు చేయవచ్చును. ఈ టెండరుకు సంబంధించి మరోసారి మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు అందిన అట్టి మాన్యువల్ ఆఫరు తిరస్కరించబడును.
కాంట్రాక్టర్లు నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్ మొదలైనటువంటి IREPS పోర్టల్‌లో లభించే ఆన్‌లైన్ చెల్లింపు విధానాల ద్వారా టెండరు డాక్యుమెంట్ ధర మరియు బయానా నిమిత్తం ఈ టెండరుకు చెల్లింపులు విధానానికి అనుమతించబడతారు. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్స్ చెక్, డిపాజిట్ రసీదు, FDR లో మొదలైన వాటి ద్వారా మాన్యువల్ చెల్లింపులు అనుమతించబడవు.

క్ర.సం.1 టెండరు నంబరు: 02-DEN/TPTY/E Tender **పని వివరణ:** CRS/TPTY కాలనీ నిర్వహణ కోసం 01.07.2019 నుండి 30.06.2020 వరకు గల కాలానికి జోన్ గ్రేడ్ 'A' మరియు గ్రేడ్ 'B' కోసం వార్షిక నెక్షన్ కాంట్రాక్టు. **సుమారు వ్యయం (రూ.):** 77,00,000/-, **బయానా (రూ.):** 15,400/-, **పూర్తిచేయవలసిన కాలము:** 12 నెలలు, **ముగింపు తేది & ప్రదేశం:** 29.07.2019న 11.00 గంటలకు. CRS/TPTY వద్ద పని నిర్వహించాలి.
వెబ్‌సైట్ వివరాలు: **www.ireps.gov.in**
టెండరు నోటీసు చూడడానికి నోటీసు బోర్డు ఉంచిన ప్రదేశం: డివిజినల్ ఇంజినీర్ CRS/TPTY
తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్. సవరణ కోసం వెబ్‌సైట్ రిఫర్ చేయండి. మా వెబ్‌సైట్ **http://www.ireps.gov.in** దర్శించండి.
సీనియర్ డివిజినల్ ఇంజినీర్ CRS, తిరుపతి

బిడ్ నోటీసు నంబరు B/C 79/Catg./04 of 2019 తేది: 08.07.2019

సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ **విజయవాడ** డివిజన్, దక్షిణ మధ్య రైల్వే విజయవాడ వారు భారత రాష్ట్రపతి తరఫున దిగువ తెలిపిన వాటి స్థాపన మరియు నిర్వహణ ద్వారా విజయవాడ డివిజన్‌లోని **'A1', 'A' మరియు 'B'** కేటగిరి స్టేషన్ల వద్ద **"కేటరింగ్ సర్వీసుల ఏర్పాటు"** కోసం ఫుడ్ మరియు కేటరింగ్ సర్వీస్ ప్రొవైడర్ల నుంచి ఇ-టెండరింగ్ పోర్టల్ అంటే **www.ireps.gov.in** ద్వారా ఇ-టెండర్లు కోరుచున్నారు.
A. ఓపెన్, పోటీ, సింగిల్ స్టేజ్ రెండు ప్యాకెట్ విధానంలో **జనరల్ మైనర్ యూనిట్స్ (GMUs). GMUs** ఏర్పాటుచేయబడే స్టేషన్లు దిగువ ఇవ్వబడినవి. గూడూరు; నెల్లూరు; సింగరాయకొండ; ఒంగోలు; చీరాల; బాపట్ల; తెనాలి; విజయవాడ; ఏలూరు; రాజమండ్రి; సామర్లకోట; కాకినాడ టౌన్; కాకినాడ పోర్ట్, అన్నవరం; తుని; అనకాపల్లి మరియు భీమవరం టౌన్.
B. ఓపెన్, పోటీ, సింగిల్ స్టేజ్ సింగిల్ ప్యాకెట్ విధానంలో **స్పెషల్ మైనర్ యూనిట్స్ (SMUs). SMUs** ఏర్పాటుచేయబడే స్టేషన్లు దిగువ ఇవ్వబడినవి. నెల్లూరు; బాపట్ల; తెనాలి; కాకినాడ టౌన్; భీమవరం జంక్షన్ మరియు నర్సాపూర్.
ముఖ్యమైన గమనికలు:
1. ఈ టెండరు పూర్తి వివరాలు భారతీయ రైల్వే ఇ-టెండరింగ్ పోర్టల్ అంటే www.ireps.gov.in లో లభిస్తాయి.
2. టెండర్ల స్వీకరణ 08.08.2019న 15.00 గంటలకు (ఎనిమిది ఆగస్టు రెండు వేల పంతొమ్మిది)న ముగించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు అంటే 08.08.2019న 15.30 గంటలకు తెరువబడును.
సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ

బిడ్ ప్రకటన నం. B/C 79/Catg./05 of 2019 తేది: 08.07.2019

సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, **విజయవాడ డివిజన్,** దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు భారత రాష్ట్రపతి తరఫున దిగువ వాటి స్థాపన మరియు నిర్వహణ ద్వారా విజయవాడ డివిజన్‌లోని **D, E మరియు F** కేటగిరి స్టేషన్ల వద్ద **"కేటరింగ్ సర్వీసులు ఏర్పాటు చేయుట"** కొరకు ఫుడ్ మరియు క్యాటరింగ్ సర్వీసు ప్రొవైడర్ల నుండి **ఇ-టెండరింగ్** పోర్టల్ అంటే www.ireps.gov.in ద్వారా ఇ-టెండర్లు కోరుతున్నారు.
A. ఓపెన్, పోటీ, సింగిల్ స్టేజ్ సింగిల్ ప్యాకెట్ విధానంలో **జనరల్ మైనర్ యూనిట్లు (GMUs). GMUs** ఏర్పాటు చేయబడే స్టేషన్లు దిగువ ఇవ్వబడినవి:
కొడవలూరు; ఉలవపాడు; టంగుటూరు; మోదుకూర్; దుగ్గిరాల; పెదవడ్లపూడి; కొండపల్లి; మధురానగర్, గన్నవరం; పొవార్‌పేట్; పసివెదల; గొల్లప్రోలు, నర్సింగపల్లి; నిడమనూరు; తెన్నేరు; తరిగొప్పుల; ఇందుపల్లి; గుడ్లవల్లేరు; పెదన; పల్లెవాడ; ఆకివీడు; వీరవాసరం.
B. ఓపెన్, పోటీ, సింగిల్ స్టేజ్ సింగిల్ ప్యాకేట్ విధానంలో **స్పెషల్ మైనర్ యూనిట్లు (SMUs). SMUs** ఏర్పాటు చేయబడే స్టేషన్లు దిగువ ఇవ్వబడినవి:
వెంకటాచలం; పెడగుపాడు; కరవాడి; ఉప్పుగుండూరు; జాంద్రపేట; ఈపురుపాలెం; స్టువర్ట్‌పురం; అప్పికట్ల; సుండూరు; చిలువూరు; ముస్తాబాద; పుల్ల; చేబ్రోలు; నవాబ్‌పాలెం; చాగల్లు; యెలమంచిలి; కసింకోట; ఉప్పలూరు; వెంట్రప్రగడ; దోసపాడు, చిలకలపూడి; మందవల్లి; ఉండి; ఆరవల్లి; మంచిలి; అత్తిలి; కాల్వారి.
ముఖ్య గమనికలు:
1. టెండరు యొక్క పూర్తి వివరాలు భారతీయ రైల్వేల ఇ-టెండరింగ్ పోర్టల్ అంటే www.ireps.gov.in లో లభిస్తాయి.
2. టెండర్ల స్వీకరణ 08.08.2019 (ఆగస్టు ఎనిమిది, రెండు వేల పంతొమ్మిది)న 15.00 గంటలకు ముగుస్తుంది. స్వీకరించబడిన టెండర్లు అదే రోజున అనగా 08.08.2019న 15.30 గంటలకు తెరువబడుతాయి.
సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ
A1082

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ

నెం.01/టి.ఓ/2019-20 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర నోటీసు** తేది : 05.07.2019
విజయవాడ డివిజన్ పరిధిలోని 26 పనులకు టెండర్లు ఆహ్వానించడమైనది. 26 పనులకు అంచనా విలువ : రూ.456.64 లక్షలు. టెండరు స్వీకరించు తేదిలు : 12.07.2019 నుండి 27.07.2019 మ॥ 3.30గం.ల వరకు. టెండర్లు తెరుచు తేది : 27.07.2019 సా॥ 5గం.లకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చును.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు (ర.భ), విజయవాడ
DIPR Ro No.252/CL/ADVT/1/1/2019-20, తేది : 08/07/2019.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు సవరణ ప్రకటన

పరిపాలనా కారణాలు మరియు సాంకేతిక సమస్యల వలన ఈ కార్యాలయ ఇ-ప్రొక్యూర్‌మెంట్ నిట్ నెం.1 / టి.ఓ/ భీమవరం / 2019-20, తేది : 14.06.2019ను వాయిదా వేయడమైనది. టెండరుదారులు టెండరు షెడ్యూళ్ళను తేది : 08.07.2019 మ.3గం. నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్లు స్వీకరణకు చివరి తేది : 25.07.2019 మ.3గం.వరకు. టెండరు డాక్యుమెంటులోని మిగిలిన టెండరు నిబంధనలు మార్పుబడలేదు.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజన్, భీమవరం
DIPR Ro No.256/CL/ADVT/1/1/2019-20, తేది : 08/07/2019.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ

నెం.2(1 టూ 9)/2019-20 **టెండరు కం వేలం నోటీసు** తేది : 03.07.2019
స్పాయిల్ / గ్రావెల్/ ఎర్రమట్టి లభ్యమగు పోలవరం కుడి ప్రధాన కాలువ ప్యాకేజి నెం.5 లో కాలువకు ఇరువైపుల కి.మీ. 125.00 నుండి కి.మీ. 127.00 మధ్యన 9 విభాగములుగా విభజించి టెండరు కం ఆక్షన్ కోరబడమైనది వాటి మొత్తము విలువ : రూ.1,56,20,000/-. టెండరు షెడ్యూలు లభ్యమగు తేది : 08.07.2019 మ.12గం. నుండి. టెండరు డాక్యుమెంట్లు అమ్మకము ముగింపు తేది : 22.07.2019 మ.12గం.వరకు టెండరు డాక్యుమెంట్లు సమర్పించు ఆఖరు తేది : 22.07.2019 మ.1గం. వరకు. వేలము వేయు తేది : 23.07.2019 ఉ.11గం. నుండి. టెండరు తెరుచు తేది : 23.07.2019 సా.4గం. నుండి. టెండరు షెడ్యూలు లభ్యమగు ప్రదేశము మరియు వేలం వేయు ప్రదేశము : కార్యనిర్వాహక ఇంజనీరు వారి కార్యాలయము, పి.ఐ.పి.ఆర్.యం.సి. విభాగము నెం.4, ఏలూరు. ఇతర వివరాలకు ఫోన్ : 08812 233437, 9491303088 నందు సంప్రదించగలరు.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఐ.పి.ఆర్.ఎం.సి. డివిజన్ నెం.4, ఏలూరు
DIPR Ro No.255/CL/ADVT/1/1/2019-20, తేది : 08/07/2019.

తిరుమల తిరుపతి దేవస్థానములు : తిరుపతి
జనరల్ మేనేజర్ (ఆక్షన్స్) కార్యాలయం, మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్
టెండర్ నోటీసు
Roc.No.34021/9/2019-AUCTION SEC-TTD
ఒక (01) సంవత్సర కాలానికి అర్హత గల ఏజెన్సీలు / సంస్థల ద్వారా మ్యాన్‌పవర్ నియమించడం ద్వారా "మనుష్యుల తల వెంట్రుకలు సేకరణ, ప్రాసెసింగ్ (అనగా వేరుచేయుట, ఆరబెట్టుట, నిల్వచేయుట) మరియు మనుష్యుల తల వెంట్రుకల గోడౌన్స్, హరేకృష్ణ రోడ్, తిరుపతి వద్ద మనుష్యుల తల వెంట్రుకలు బట్వాడా చేయుట కొరకు సర్వీసులు ఏర్పాటు చేయుట" కొరకు ఇ-టెండర్లు కోరబడుచున్నవి. తదుపరి వివరాలకు వెబ్‌సైట్ https://tender.eprocurement.gov.in కు లాగాన్ అవ్వండి. వివరాలు **"తిరుమల తిరుపతి దేవస్థానమ్స్ - మార్కెటింగ్ "** అనే పేరుగల డిపార్ట్‌మెంట్ క్రింద లభిస్తాయి. ఏవేని విచారణలు / స్పష్టీకరణల కోసం 0877-2264429 ను సంప్రదించండి. వివరాలకు వెబ్‌సైట్ http://www.tirumala.org. కి లాగాన్ అవ్వండి.
Roc. No.PR4/13908/Adv.No.157/PRO/2019, Dt: 08.07.2019 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
సర్దార్‌గౌతులచ్చన్న తోటపల్లి బ్యారేజి ప్రాజెక్టు, విజయనగరం జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటిఫికేషన్
టెండరు నోటీసు నెం.04/2019-20 తేది : 05-07-2019
పని పేరు : తోటపల్లి బ్యారేజి ప్రాజెక్టు యొక్క డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ, సమగ్ర నివేదిక, కాడ్ వామ్ పనుల కొరకు పూర్తి డ్రాయింగ్స్ మరియు డిజైన్స్ తయారీ (సి డబ్ల్యూ సి మరియు కాడ్ వామ్ మార్గదర్శకాలను అనుసరించి కాడ్ వామ్ కార్యక్రమాలు పూర్తి చేయుటకు) పని యొక్క విలువ : రూ.134.427 లక్షలు. టెండరు డాక్యుమెంట్లు అందుబాటులో నుండు తేది మరియు సమయము : 09-07-2019 సా.04.00 నుండి 23-07-2019 సా.04.00గం.వరకు. టెండరు స్వీకరించు తేది మరియు సమయము : 09.07.2019 సా.04.00 నుండి 23-07-2019 సా.05.00గం. వరకు టెండరు తెరచు తేది మరియు సమయము : 27.07.2019 సా.04.00గం.లకు. సంబంధిత అధికారి పేరు మరియు చిరునామా : పర్యవేక్షక ఇంజనీరు, టి.టి.పి.ఆర్. సర్కిల్, విజయనగరం. మిగతా వివరములు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ : http://apeprocurement.gov.in లో చూడగలరు.
సం/- పర్యవేక్షక ఇంజనీరు, టి.టి.పి.ఆర్.సర్కిల్, విజయనగరం
DIPR Ro No.56 PP/CL/ADVT/1/1/2019-20, తేది : 08/07/2019.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED SRI BIO AESTHETICS PVT LTD, an emerging innovative Agri-Biotech company is looking for experienced
Agri Sales Managers & Sales Officers
To work in Andhra Pradesh & Telangana.
Experienced candidates only may send their resumes with in a week to the address given below or to the email ID. Remuneration will be on par with industry standards.
Sri Bio Aesthetics Pvt. Ltd.
First Floor, Saanvi Classic, Plot No.50, Jayabheri Enclave, Gachibowli, Hyderabad. mail: sribioaesthetics2017@gmail.com

న్యూ జీన్స్ సీడ్స్
Nu Genes Pvt. Ltd., a Hyderabad based seed company, having DSIR approved R & D, with a target to achieve 100 Cr. turnover, is on look out for qualified seed personnel for TELANGANA, ANDHRA & RAYALASEEMA areas for strengthening its Marketing Operations.
- AREA SALES MANAGERS for Andhra & Telangana
- MANAGER - VGETABLES
- SALES OFFICERS Required for Ananthapur, Madanapally Guntur, Karimnagar, Medchal, Toopran, and Nizamabad

Nu Genes Pvt. Ltd.
1-8-303/45 & 46, 2nd Floor, Chain-Arcade, Minister Road, Rasoolpura, Secunderabad - 500003. E-mail: sales.nugenes@gmail.com
NU GENES...SEEDS

విలేకరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా ప్రసారం కానున్న మా ప్రజాటివి ఛానల్‌కు నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లు, జిల్లా కో-ఆర్డినేటర్స్, స్టేట్ బ్యూరో, యాంకర్స్, వెబ్ డిజైనర్స్ & వీడియో ఎడిటర్స్ అన్ని జిల్లా ఆఫీసులలో పనిచేయుకు రిసెప్షనిస్ట్‌లు, DTP & Designers కావలెను. రిపోర్టర్స్‌కు రెమ్యూనరేషన్ ఇవ్వబడును. ఆసక్తి కలిగిన అభ్యర్థులు Resume మెయిల్ చేయగలరు. email: job.prajatv@gmail.com
V.S. Online Web Media India Pvt. Ltd.
VIJAYAWADA-10. ✆: 89789 40455, 7981885858

Mahindra Rise.
మీకు అత్యంత ప్రియమైన మహీంద్రా కారును నేడే అద్భుతమైన ఆఫర్లతో సొంతం చేసుకోండి

KUV100 NXT	XUV500	MARAZZO	SCORPIO	TUV300
ఉచిత ఎక్స్‌ఛేంజ్ ₹24,000*	ఉచిత ఎక్స్‌ఛేంజ్ ₹25,000*	ఉచిత ఎక్స్‌ఛేంజ్ ₹11,000*	ఉచిత ఎక్స్‌ఛేంజ్ ₹25,000*	ఉచిత ఎక్స్‌ఛేంజ్ ₹50,000*
ఇతర ప్రయోజనాలు ₹39,000*	ఇతర ప్రయోజనాలు ₹34,000*	ఇతర ప్రయోజనాలు ₹47,000*	ఇతర ప్రయోజనాలు ₹20,000*	ఇతర ప్రయోజనాలు ₹24,500*
మొత్తం ప్రయోజనాలు ₹63,000*	మొత్తం ప్రయోజనాలు ₹59,000*	మొత్తం ప్రయోజనాలు ₹58,000*	మొత్తం ప్రయోజనాలు ₹45,000*	మొత్తం ప్రయోజనాలు ₹74,500*

ENGINE OF THE YEAR VIEWERS' CHOICE CAR OF THE YEAR AUTOCAR AWARDS 2018
WINNER OF JD POWER SSI, 2017 AND 2018
* Terms & Conditions Apply. Offer valid on select models till stocks last. Insurance is a subject matter of Solicitation and is at the discretion of the Insurance Company. This offer cannot be clubbed with any other offer. Offer mentioned is the maximum benefit available, subject to Insurance & Finance availed through dealership only. It includes exchange bonus (through Mahindra X Mart/First Choice counters only) and corporate bonus as applicable. Extent of discount will vary if vehicle purchased against cash, extent of Funding exposure, Insurance options available with dealership. Offer will vary depending on the brand and model purchased and may vary from city to city. Contact your nearest Mahindra dealer for exact details. Terms of the offer may be altered/amended/withdrawn without prior notice. Accessories shown are not part of standard equipment. For more information please visit: www.mahindraauto/nearestdealership. T& C Apply. For Corporate/Fleet/CSD & CPC enquiries write to us at sales.corporate@mahindra.com.
Xmart First Choice | with you hamesha

AUTOMOTIVE MANUFACTURERS PVT. LTD.
VIJAYAWADA, GUDIVADA, MACHILIPATNAM, TIRUVURU. Ph: **77997 39098**

1 NATION TAX MARKET GST

పన్ను చెల్లింపుదార్లకు గమనిక !

జిఎస్‌టి రిటర్న్స్ ఫైలింగ్ క్యాలెండర్

సాధారణ పన్ను చెల్లింపుదార్లు

రిటర్న్	కాలము	దాఖలు చేయవలసినవారు	దాఖలుకు ఆఖరు తేది
GSTR-3B	జూన్, 2019	పన్ను చెల్లింపుదార్లందరూ	20 జూలై, 2019
GSTR-1	ఏప్రిల్-జూన్, 2019	రూ. 1.5 కోట్ల కంటే తక్కువ టర్నోవర్ గల మరియు నెలవారీ రిటర్న్ ఎంపిక చేసుకోని పన్ను చెల్లింపుదార్లు.	31 జూలై, 2019
GSTR-1	జూన్, 2019	రూ. 1.5 కోట్ల కంటే ఎక్కువ టర్నోవర్ గల లేదా నెలవారీ రిటర్న్ ఎంపిక చేసుకున్న పన్ను చెల్లింపుదార్లు.	11 జూలై, 2019
GSTR-9	2017-18	వార్షిక రిటర్న్	31 ఆగస్టు, 2019
GSTR-9A	2017-18	కాంపోజిషన్ డీలర్లచే వార్షిక రిటర్న్ దాఖలు చేయబడాలి.	31 ఆగస్టు, 2019
GSTR-9C	2017-18	2017 జూలై నుంచి 2018 మార్చి వరకు గల మధ్య కాలంలో రూ. 2 కోట్లకు మించిన మొత్తం టర్నోవర్ గల పన్ను చెల్లింపుదార్లచే రికన్సిలేషన్ స్టేట్‌మెంట్ దాఖలు చేయబడాలి.	31 ఆగస్టు, 2019

ఇతర పన్ను చెల్లింపుదార్లు

రిటర్న్	కాలము	దాఖలు చేయవలసినవారు	దాఖలుకు ఆఖరు తేది
GSTR-5	జూన్, 2019	నాన్-రెసిడెంట్ పన్ను చెల్లింపుదార్లు	20 జూలై, 2019*
GSTR-5A	జూన్, 2019	నాన్-రెసిడెంట్ OIDAR	20 జూలై, 2019
GSTR-6	జూన్, 2019	ఇన్‌పుట్ సర్వీస్ డిస్ట్రిబ్యూటర్స్	13 జూలై, 2019
GSTR-8	జూన్, 2019	జిఎస్‌టి క్రింద మూలంలో పన్ను వసూలు చేయవలసిన ఇ-కామర్స్ ఆపరేటర్లు	10 జూలై, 2019

* నమోదు చెల్లుబాటు కాలం యొక్క ఆఖరి తేదీ తర్వాత 7 రోజులలోగా, ఏది ముందైతే అది

గడువు తేదీలలోగా రిటర్న్‌లు దాఖలు చేయకపోతే, దిగువ సూచించిన విధంగా ఆలస్య రుసుము చెల్లించాలి :-

(ఎ)	సంబంధిత కాలానికి ట్యాక్స్ లయబిలిటీ 'లేని' పన్ను చెల్లింపుదార్లు	ఒక రోజుకు రూ. 20/- (సిజిఎస్‌టి మరియు ఎస్‌జిఎస్‌టి చట్టాల క్రింద ప్రతీ రోజుకు రూ. 10/-)
(బి)	ఇతర పన్ను చెల్లింపుదార్లందరికీ ((ఎ) లో పేర్కొన్న వారు కాకుండా)	ఒక రోజుకు రూ. 50/- (సిజిఎస్‌టి మరియు ఎస్‌జిఎస్‌టి చట్టాల క్రింద ప్రతీ రోజుకు రూ. 25/-)

ఆఖరి నిమిషంలో రద్దీ నివారించేందుకు సకాలంలో మీ రిటర్న్‌లు దాఖలు చేయండి.

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్
www.cbic.gov.in

davp 15502/13/0004/1920

గండి ఆంజనేయునికి వస్త్రాల సమర్పణ

చక్రాయపేట : వైఎస్సార్ జిల్లా చక్రాయపేట మండలంలోని మార్లెళ్ల మడకలోని గండిక్షేత్రంలోని ఆంజనేయస్వామిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారి గురుప్రసాద్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకుడు కేసరిస్వామి, ముఖ్య అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికి ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలను సమర్పించారు. ముఖ్యమంత్రి చేత ఆలయ అర్చకులు స్వామి వారికి విశేష పూజలు చేయించారు. అనంతరం ఆయనను అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలను, స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

గండిలో రూ.3.5 కోట్లతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఆలయ పరిధిలో దక్షిణ రాజగోపుర నిర్మాణం, దక్షిణ ప్రాకార నిర్మాణం, డార్మెటరీతో పాటు ఆలయ పరిధిలో మరిన్ని పనులకు శంకుస్థాపనలు చేశారు. పులివెందులలో సుమారు రూ.10 కోట్ల వ్యయంతో తలపెట్టిన అరటి పరిశోధనా కేంద్రానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

బాగున్నావా పెద్దాయనా!

మాజీ ఎమ్మెల్యే కలిచెర్లకు సీఎం ఆత్మీయ పలకరింపు

సాక్షి ప్రతినిధి, కడప : హోదాలో రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినా పెద్దలపట్ల ఆయనకున్న గౌరవం, ఆయన పలకరింపులోని ఆత్మీయత అక్కడున్న వారికెంతో ఊరటనిచ్చాయి. చిత్తూరు జిల్లా తంబళ్లపల్లెకు చెందిన మాజీ ఎమ్మెల్యే కలిచెర్ల ప్రభాకర్‌రెడ్డి వయసు రీత్యా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలవాలని ఆయన కడప విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆ సమయంలో అక్కడికి విచ్చేసిన వైఎస్ జగన్.. వీల్‌చైర్‌లో కదలలేని స్థితిలో ఉన్న ప్రభాకర్‌రెడ్డి వద్దకు వెళ్లి 'బాగున్నావా పెద్దాయనా' అంటూ మనువడిలా ఆత్మీయంగా పలకరించారు. ఆయన ఏదో చెప్ప బోతుండగా.. తానే తలవంచి ఆయన చెప్పింది సావధానంగా విని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

నేడు రాష్ట్రానికి గవర్నర్ నరసింహన్

సాక్షి, అమరావతి: తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ మంగళవారం రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఉదయం ఆయన విజయవాడ చేరుకుంటారు. సాయంత్రం హైదరాబాద్‌కు తిరిగి వెళ్లనున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గవర్నర్‌తో మర్యాద పూర్వకంగా భేటీ అవుతారని అధికారవర్గాలు పేర్కొన్నాయి.

అర్బన్ వలంటీర్ పోస్టులకు 1.20 లక్షల దరఖాస్తులు

సాక్షి, అమరావతి: వార్డు (అర్బన్) వలంటీర్ల పోస్టులకు సోమవారం సాయంత్రానికి దాదాపు 1.20 లక్షల దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం వీరి విద్యార్హతను డిగ్రీ నుంచి ఇంటర్మీడియట్‌కు తగ్గించడంతో పాటు దరఖాస్తు గడువును ఈ నెల 10 వరకు పొడిగించింది. దీంతో దరఖాస్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఒక్క సోమవారమే 30 వేలకు పైగా అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఇంకా రెండు రోజులు గడువు ఉండటంతో 2 లక్షల వరకు దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అపార్ట్‌మెంట్లు, బహుళ అంతస్తుల భవనాలు ఉన్న ప్రాంతాల్లో 50 కుటుంబాలకు ఒక వలంటీర్, ఇతర ప్రాంతాల్లో 100 కుటుంబాలకు ఒక వలంటీర్‌ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో నియమించాల్సిన వలంటీర్ల సంఖ్య 81 వేలకు చేరుకుంది.

లోక్‌సభలో సెంట్రల్, ట్రైబల్ వర్సిటీల బిల్లు

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రీయ, గిరిజన విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు సంబంధించి సోమవారం కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టింది. అనంతరం కేంద్ర హెచ్‌ఆర్డీ మంత్రి రమేష్ పోఖ్రియాల్ మాట్లాడుతూ.. ఈ రెండు వర్సిటీల ఏర్పాటు వల్ల ఏపీలో ఉన్నత విద్యలో నాణ్యత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటి వరకు ఏపీలో ఒక్క సెంట్రల్ యూనివర్సిటీ కూడా లేదు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం– 2014 ప్రకారం రాష్ట్రంలో సెంట్రల్, ట్రైబల్ వర్సిటీలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, దాదాపు ఐదేళ్ల తర్వాత వీటి ఏర్పాటుకు కేంద్రం ముందడుగు వేసింది.

పెన్షన్ల సొమ్ము 3 రెట్లు పెంపు

"సమాజంలో ప్రతి కుటుంబం, ప్రతి ఊరు బాగుండాలని కోరుకునే ప్రభుత్వం మనది. నవరత్నాల్లోని ప్రతి పథకం నిరుపేద కుటుంబాలకు మేలు చేసేదే. త్వరలో ప్రారంభం కానున్న గ్రామ వలంటీర్లు, గ్రామ సచివాలయాల వ్యవస్థతో ప్రతి రైతు కుటుంబానికి, ప్రతి పేదవాడికి లబ్ధి చేకూర్చే దిశగా తొలి అడుగులు పడబోతున్నాయి"

'రైతు దినోత్సవం'లో సీఎం వైఎస్ జగన్

- పెండింగ్‌లో ఉన్న 5.40 లక్షల పెన్షన్లను మంజూరు చేస్తున్నాం
- పెన్షన్లు మంజూరు కావాలంటే లంచాలు ఇవ్వాల్సిన పనిలేదు
- సెప్టెంబర్ 1 నుంచి సంక్షేమ పథకాలు డోర్ డెలివరీ

సాక్షి ప్రతినిధి కడప: చంద్రబాబు ప్రభుత్వం గత ఐదేళ్లలో పెన్షన్ల కోసం ఇచ్చిన సగటు సొమ్ము కంటే తాము మూడింతలు అధికంగా వ్యయం చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా సోమవారం వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగులో 'రైతు దినోత్సవం' సభలో జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురికి పెన్షన్లు ఇచ్చారు. పెన్షన్ల పెంపు, గ్రామ వలంటీర్ల నియామకం, గ్రామ సచివాలయాల ఏర్పాటు వంటి పథకాలను తమ ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. రైతు దినోత్సవంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇంకా ఏం చెప్పారంటే...

మీ బిడ్డ, ఈ జిల్లా ముద్దుబిడ్డ అయిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనే నేను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా కడప గడప నుంచే నవరత్నాలకు శ్రీకారం చుడుతున్నాం. నవరత్నాల్లో మొదటి కార్యక్రమాన్ని ఇక్కడి నుంచే ప్రారంభిస్తున్నాం. నాలుగు నెలల క్రితం వరకు రూ.1,000 మాత్రమే ఉన్న పెన్షన్‌ను రూ.2,250కి పెంచాం. దివ్యాంగులకు రూ.3,000 పెన్షన్, డయాలసిస్(రక్తశుద్ధి) చేయించుకుంటున్న కిడ్నీ రోగులకు రూ.10,000 పెన్షన్ ఇస్తున్నాం. పెండింగ్‌లో ఉన్న అక్షరాలా 5.40 లక్షల పెన్షన్లను ఈ నెలలోనే మళ్లీ మంజూరు చేస్తున్నాం. ఇంకా పెన్షన్లు అందకుండా మిగిలిపోయిన అవ్వా

దివ్యాంగురాలి సమస్య వింటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

తాతలు ఉంటే గ్రామ వలంటీర్ల ద్వారా, గ్రామ సచివాలయాల ద్వారా వారికి సంతృప్తికర స్థాయిలో మంచి చేయడానికి అడుగులు ముందుకేస్తాం. పెన్షన్ల కోసం చంద్రబాబు సర్కారు ఇచ్చిన దానికంటే మూడు రెట్లు ఎక్కువ ఖర్చు చేస్తున్నాం.

"ప్రభుత్వ పథకాలను ప్రజల ఇళ్లకు డోర్ డెలివరీ చేసే విషయంలో కులం చూడం, మతం చూడం, ప్రాంతాలు చూడం, వర్గం చూడం, రాజకీయాలు చూడం. చివరకు వారు ఏ పార్టీకి ఓటు వేశారన్నది కూడా పట్టించుకోం. గతంలో మాకు ఓటు వేయని వారు కూడా మా పాలన చూసి ఎన్నికల్లో మాకు ఓటు వేసేలా సుపరిపాలన అందిస్తాం"

వలంటీర్ తప్పు చేస్తే తొలగింపే

2,000 జనాభా ఉన్న ప్రతి గ్రామంలో గ్రామ సెక్రటేరియట్‌ను(సచివాలయం) ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి 50 ఇళ్లకు ఒక గ్రామ వలంటీర్‌ను నియమిస్తున్నాం. ఆ వలంటీర్ తన పరిధిలోని ఇళ్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా డోర్ డెలివరీ చేస్తాడు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచే ఈ కార్యక్రమం మొదలవుతుంది. ఈ గ్రామ వలంటీర్లు లంచాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదనే వారికి నెలనెలా రూ.5,000 చొప్పున వేతనం ఇస్తున్నాం. ఏ గ్రామ వలంటీరైనా లంచాలు తీసుకున్నాడని, అన్ని అర్హతలు ఉన్న కూడా పింఛన్లు మంజూరు చేయలేదని భావిస్తే నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయంలోనే ఫిర్యాదు చేయొచ్చు. ఇందుకోసం ఒక టెలిఫోన్ నెంబర్ కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నాం. తప్పు చేసిన సదరు వలంటీర్‌ను విధుల నుంచి తొలగిస్తాం. జమ్మలమడుగులో రైతు దినోత్సవంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, మంత్రులు కురసాల కన్నబాబు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీకాంత్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, శెట్టిపల్లె రఘురామిరెడ్డి, రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, పోచంరెడ్డి రవీంద్రనాథరెడ్డి, వెంకటసుబ్బయ్య, మేడా మల్లికార్జునరెడ్డి, ఎమ్మెల్సీలు డీసీ గోవిందరెడ్డి, కత్తి నరసింహారెడ్డి, సీఎం కార్యక్రమాల నిర్వహణ ఓఎస్‌డీ తలశిల రఘురాం, వైఎస్సార్‌సీపీ కడప, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సురేష్‌బాబు, ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, కలెక్టర్ హరికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లు కావాలంటే లంచాలు ఇవ్వక్కర్లేదు

కడప జిల్లాకు నాలుగు నెలల క్రితం వరకు పెన్షన్ల కింద కేవలం రూ.32 కోట్లు ఇచ్చేవారు. ఇదే కడప జిల్లాకు ఇవాళ నెలకు పెన్షన్ల కింద అక్షరాలా రూ.73 కోట్లు ఇస్తున్నాం. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడి హయాంలో 2014–15లో అవ్వాతాతల పెన్షన్ల కోసం కేవలం రూ.3,378 కోట్లు ఖర్చు చేశారు. పెన్షన్ల కోసం చంద్రబాబు సర్కారు 2015–16లో రూ.5,221 కోట్లు, 2016–17లో రూ.5,270 కోట్లు, 2017–18లో రూ.5,436 కోట్లు మాత్రమే వ్యయం చేసింది. 2018–19లో ఎన్నికలకు కేవలం నాలుగు నెలల ముందు డ్రామాలు ఆడుతూ పెన్షన్ల కోసం చంద్రబాబు ప్రభుత్వం ఖర్చు చేసిన సొమ్ము రూ.8,234 కోట్లు మాత్రమే. మన ప్రభుత్వంలో పెన్షన్‌దారుల కోసం ఈ సంవత్సరం రూ.15,675 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇకపై గ్రామాల్లో జన్మభూమి కమిటీల పేరుతో మాఫియాలు ఉండవు. పెన్షన్లు మంజూరు కావాలంటే లంచాలు ఇవ్వాల్సిన పనిలేదు. మీ ఇంటికి వచ్చి, మీ తలుపు కొట్టి, మీ పెన్షన్‌ను మీ చేతుల్లోనే పెట్టే రోజులు సెప్టెంబర్ ఒకటో తారీఖు నుంచే మొదలవుతాయి.

వైఎస్సార్ జిల్లాలో 3,01,387 మంది లబ్ధిదారులకు వైఎస్సార్ పెన్షన్ కానుక కింద రూ. 73 కోట్ల చెక్‌ను విడుదల చేస్తున్న సీఎం వైఎస్ జగన్

గత ప్రభుత్వం చేసిందేమీలేదు

- పంటలు పండక అనేక ఇబ్బందులు పడ్డాం
- బోర్లలో నీరు రాక తీవ్రంగా అప్పులపాలయ్యాం
- ఆత్మహత్యలు చేసుకున్నా నాటి సర్కారు ఆదుకోలేదు
- జమ్మలమడుగులో సీఎం సమక్షంలో రైతుల ఆవేదన
- జగన్ పగ్గాలు చేపట్టిన నెలలోనే న్యాయం జరిగిందని ఆనందం

జమ్మలమడుగు/జమ్మలమడుగు రూరల్ : గత ప్రభుత్వ హయాంలో తాము పంటలు వేసి సక్రమంగా పండక అనేక ఇబ్బందులు పడ్డాం. బోర్ల మీద బోర్లు వేసి అప్పులపాలయ్యాం. వీటిని చెల్లించలేక.. వడ్డీలు కట్టలేక చివరకు తమ కుటుంబ పెద్దలు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆదుకోవాల్సిన నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన నెలలోపే తమకు న్యాయం జరిగిందని రైతులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 70వ జయంతిని పురస్కరించుకుని జమ్మలమడుగులో సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో జరిగిన సమావేశంలో రైతులు గత ప్రభుత్వ హయాంలో ఎదుర్కొన్న సమస్యలను ఏకరువు పెట్టారు. ఒక్కొక్కరు ఒక్కో కన్నీటిగాథను సీఎంతో పంచుకున్నారు.

మృతదేహాన్ని తెచ్చుకోవటానికి అప్పుచేశాం

మా నాన్న పదికరాలు కౌలుకు తీసుకుని శనగ పంట సాగుచేశాడు. వర్షాలు లేకపోవడంతో పంట పండలేదు. తెచ్చిన అప్పులు కట్టలేక కర్నూలు జిల్లా అహోబిలంలో పురుగుల మందు తాగి 2003లో చనిపోయాడు. మృతదేహాన్ని తెచ్చుకునేందుకు చేతిలో చిల్లిగవ్వ కూడా లేదు. రెండు రూపాయల వడ్డీతో రూ.5 వేలు అప్పుచేసి మృతదేహాన్ని తీసుకొచ్చాం. ఆ తర్వాత 2004లో వైఎస్సార్ సీఎం అయిన తర్వాత రూ. 1.5 లక్షల చెక్కు ఇచ్చి మా కుటుంబాన్ని ఆదుకున్నారు. ఇప్పుడు ఆయన కుమారుడు రైతు బాంధవుడిగా పేరు సంపాదించుకుంటున్నారు. – లక్ష్మీ చిన్నకొమెర్ల, మైలవరం మండలం, వైఎస్సార్ జిల్లా

ఎగుమతులకు సర్కారు సహకరించాలి

ప్రకృతి వైపరీత్యంవల్ల నాకు రూ.40 లక్షల మేర పంట నష్టం జరిగింది. మా ప్రాంతంలో ఎక్కువగా అరటి సాగు చేస్తుంటాం. ఇక్కడ నుంచి విదేశాలకు దానిని ఎగుమతి చేస్తున్నాం. ఎగుమతులు చేసుకోవటానికి ప్రభుత్వం సహకరించాలి. రైతులకు పగలే 9 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది. ఆయన నల్లపురెడ్డి గ్రామంలోని చెరువుకు నీరు వచ్చేలా చేస్తే తమ ప్రాంతం రైతులు జీవితాంతం రుణపడి ఉంటాం. – లింగసాని విజయభాస్కర్‌రెడ్డి, నల్లపురెడ్డి గ్రామం, పులివెందుల

గతంలో పెన్షన్ కోసం ఎదురుచూసే వాళ్లం

సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా చేనేత కార్మికుల పెన్షన్ అందుకుంటున్న డి.ప్రసాద్

గతంలో చేనేత కార్మికులకు పెన్షన్ ఎప్పుడు వస్తుందో అంటూ ఆశగా చూసేవాళ్లం. వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టోలో నవరత్నాలు చూసి ఎన్నికలకు 2 నెలల ముందు టీడీపీ సర్కారు పెన్షన్‌ను రూ. 2 వేలు చేసింది. అయితే, తిరిగి దానిని మూడువేల వరకు పెంచుకుంటూ పోతామని వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. అంతేకాదు.. పెన్షన్ అర్హత వయస్సును 50 ఏళ్ల నుంచి 45 ఏళ్లకు వైఎస్ జగన్ తగ్గించడం వల్ల చేనేత కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుతోంది. – డి. ప్రసాద్, రాజీవ్‌నగర్ కాలనీ, జమ్మలమడుగు

కలలో కూడా పెన్షన్ వస్తుందనుకోలేదు

రెక్కాడితేగానీ డొక్కాడని చేనేత కుటుంబం మాది. చేనేత మగ్గాల ద్వారా జీవనం సాగిస్తున్న నాకు గత కొంతకాలం కిందట కిడ్నీలు చెడిపోయాయి. లక్షల రూపాయలు ఖర్చుపెట్టాలి. డయాలసిస్ చేయించుకోవలసిన పరిస్థితి ఉంది. పాదయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలో భాగంగా ఇప్పుడు నాకు రూ.పదివేల పెన్షన్ వస్తోంది. కలలో కూడా అది వస్తుందనుకోలేదు. – కె. వెంకటేశ్వర్లు, మోరగుడి గ్రామం, జమ్మలమడుగు

తమను ఆదుకున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు చెబుతున్న రామసుబ్బమ్మ. చిత్రంలో దివ్యాంగుడైన రామసుబ్బమ్మ కుమారుడిని ఒడిలో కూర్చోబెట్టుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

రాజన్న బీమా పథకం ప్రారంభం

ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రూ.7 లక్షల చెక్కు అందజేసిన సీఎం వైఎస్ జగన్

తొండూరు: ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబానికి వర్తింపజేసే రాజన్న బీమా పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగులో రైతు దినోత్సవం వేదికపై ప్రారంభించారు. వైఎస్సార్ జిల్లా తొండూరు మండలం బూచుపల్లె గ్రామానికి చెందిన కోడూరు విశ్వనాథ(32) అనే రైతు 2017లో అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి టీడీపీ ప్రభుత్వం విశ్వనాథ కుటుంబాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. విశ్వనాథకు భార్య రామసుబ్బమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో రైతు విశ్వనాథ కుటుంబానికి రాజన్న బీమా పథకం కింద రూ.7 లక్షలను వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక మంజూరు చేశారు. జమ్మలమడుగు రైతు దినోత్సవ సభలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా విశ్వనాథ భార్య రామసుబ్బమ్మకు చెక్కును అందించారు. విశ్వనాథ కుమారుడు శ్రీకాంత్‌ను సీఎం వైఎస్ జగన్ తన వద్ద కూర్చోబెట్టుకున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నెల రోజుల్లోనే తమలాంటి పేదల బాధలు తెలుసుకుని, స్పందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేవుడంటూ రైతు విశ్వనాథ భార్య రామసుబ్బమ్మ ఉద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. తమకున్న 3 ఎకరాల పొలంలో పత్తి, చీనీ పంటలు సాగు చేసి, నీరులేక ఎండిపోతున్న సమయంలో బోర్లు వేయడానికి తన భర్త విశ్వనాథ రూ.6.50 లక్షల అప్పులు చేశాడని చెప్పారు. అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు.

శనగరైతులకు ఎంతో ఊరట

గత ఐదేళ్లుగా మా ప్రాంతంలోని రైతులు శనగపంట వేస్తున్నా సరైన దిగుబడులు రావడంలేదు. గిట్టుబాటు ధర కూడా లేదు. జిల్లాలో అత్యధికంగా శనగ పంట సాగుచేసేది పెద్దముడియం మండలంలోనే. ఎన్నికల ప్రచారంలో వైఎస్ జగన్ శనగ రైతులకు క్వింటాకు రూ.1,500లు అదనంగా మద్దతు ధర ఇస్తామని హామీ ఇచ్చారు. గతంలో టీడీపీ ప్రభుత్వం మార్కెట్‌లో ఉన్న రేటునే మద్దతూ ధరగా ప్రకటించింది. అలా కాకుండా మార్కెట్ రేటుకు అదనంగా రూ.1,500లు క్వింటాకు చెల్లించడం వల్ల శనగ రైతులకు ఎంతో ఊరట కలుగుతుంది. – రామాంజనేయుల రెడ్డి, శనగ రైతు, పెద్దముడియం

రాంప్రసాద్ హత్య కేసులో అనూహ్య మలుపు

- తామే హత్య చేశామంటూ ముగ్గురు లొంగుబాటు
- నిందితులైన శ్యామ్, చోటూ, రమేష్‌లు విజయవాడ వాసులే..

సాక్షి, అమరావతి బ్యూరో / హైదరాబాద్: వ్యాపారి తెల్లప్రోలు రాంప్రసాద్ (49) హత్య కేసు అనూహ్య మలుపు తీసుకుంది. అతన్ని తామే హత్య చేశామంటూ విజయవాడకు చెందిన శ్యామ్ ప్రసాద్, చోటూ, రమేష్ అనే ముగ్గురు వ్యక్తులు హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీసుల ఎదుట లొంగిపోయారు. గత శనివారం రాత్రి గుర్తు తెలియని ముగ్గురు దుండగులు పంజాగుట్టలో రాంప్రసాద్‌ను దారుణంగా పొడిచి చంపిన విషయం తెలిసిందే. దీని వెనక ఆర్థిక లావాదేవీలే కారణమని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఈ వివాదాల పరంపర విజయవాడ కేంద్రంగా జరిగిందని, ఈ దారుణం వెనక వ్యాపార భాగస్వామి కోగంటి సత్యం హస్తం ఉందని మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు పోలీసులు విజయవాడకు చేరుకుని కోగంటి అల్లుడు కృష్ణారెడ్డిని విచారణ నిమిత్తం హైదరాబాద్‌కు ఆదివారం తరలించారు. కోగంటి సత్యాన్ని కూడా టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో తామే రాంప్రసాద్‌ను హత్య చేశామని శ్యామ్, చోటు, రమేష్ ఓ టీవీ చానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. శ్యామ్ మాట్లాడుతూ.. రాంప్రసాద్ వల్ల తీవ్రంగా నష్టపోయానని, ఆయన నుంచి తనకు రూ. 15 లక్షలు రావాల్సి ఉందని పేర్కొన్నాడు. దీంతోపాటు రాంప్రసాద్ పెట్టిన కేసులు ఎదుర్కొంటూ అన్ని విధాలుగా నష్టపోయానన్నాడు. ఆ సందర్భంలో తనను కలిసిన రాంప్రసాద్ బావమరిది ఊర శ్రీనివాస్ సుపారీ ఇచ్చాడని, హత్య చేస్తే రూ. 30 లక్షలు చెల్లిస్తానంటూ ఒప్పందం చేసుకున్నట్లు వివరించాడు. దీంతో తన అనుచరులైన ఛోటు, రమేష్‌లతో కలిసి రంగంలోకి దిగానని పేర్కొన్నాడు.

ఆఫీసులో ఉంటాడని తెలిసే: శనివారం పంజాగుట్టలోని కార్యాలయానికి రాంప్రసాద్ వస్తాడనే విషయాన్ని ఊర శ్రీనివాస్ చెప్పాడని శ్యామ్ వెల్లడించాడు. ఈ నేపథ్యంలో విజయవాడలో ఉన్న తన వాటర్ ప్లాంట్‌లోనే మూడు కత్తుల్ని ప్రత్యేకంగా తయారు చేయించానన్నాడు. వాటిని తీసుకుని హైదరాబాద్‌కు వచ్చి ఓ ప్రాంతంలో బస చేశామని, దాదాపు 15 రోజుల పాటు రెక్కీ చేసిన తర్వాతే శనివారం రాత్రి కత్తులతో దాడి చేశామని వివరించాడు. హత్యానంతరం అప్పటికే సిద్ధంగా ఉంచుకున్న కారులో ఎల్బీనగర్ మీదుగా విజయవాడకు వెళ్లిపోయామని తెలిపాడు. ఈ కేసుతో కోగంటి సత్యంకు ఎలాంటి సంబంధం లేదన్నాడు. విజయవాడ సింగ్‌నగర్‌కు చెందిన శ్యామ్‌పై రౌడీషీట్ కూడా ఉందని పోలీసులు తెలిపారు. గతంలో రాంప్రసాద్ కిడ్నాప్, హత్యాయత్నం కేసులో కోగంటి సత్యంతో కలిసి జైలుకు కూడా వెళ్లాడంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో శ్యామ్ హఠాత్తుగా వచ్చి లొంగిపోవడం, హత్య కేసులో సత్యం పాత్ర లేదంటూ చెప్పడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా, రాంప్రసాద్ హత్య హైదరాబాద్‌లో జరగడంతో తెలంగాణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, వారికి విజయవాడ పోలీసులు సహకారం అందిస్తారని విజయవాడ సీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు.

ఈఆర్‌సీ చైర్మన్ వయోపరిమితి తగ్గింపు?

- డైరెక్టర్ పదవులకు వయో పరిమితి పెంచాలనే ఆలోచన.. రాష్ట్ర సర్కారు కసరత్తు

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ (ఏపీఈఆర్‌సీ) పదవికి వయోపరిమితిని తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి కసరత్తు మొదలు పెట్టాలని ఇంధనశాఖ కార్యదర్శిని ఆదేశించింది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఇందుకు అవసరమైన బిల్లు ప్రవేశపెట్టాలని భావిస్తోంది. దీనికి ఆమోదం పొందిన తర్వాత రాష్ట్రపతికి పంపుతారు. అక్కడ అనుమతి లభించిన తర్వాత చట్టసవరణగా గుర్తిస్తారు. అదేవిధంగా ఏపీఈఆర్‌సీ చైర్మన్‌ను పునఃనియమించడానికి వీల్లేదనే నిబంధనను మరింత బలోపేతం చేయబోతున్నారు. ప్రస్తుత ఏపీఈఆర్‌సీ చైర్మన్ జస్టిస్ భవానీప్రసాద్‌ను ప్రభుత్వం 2014లో నియమించింది. అప్పట్లో చైర్మన్ వయసు 65 ఏళ్లు మాత్రమే ఉండాలనే నిబంధన ఉంది. దీని ప్రకారం భవానీప్రసాద్ 2016లో పదవి నుంచి వైదొలగాల్సి రాగా.. అప్పటి చంద్రబాబు ప్రభుత్వం కమిషన్ చైర్మన్ వయో పరిమితిని 65 ఏళ్ల నుంచి 70 ఏళ్లకు పెంచుతూ అసెంబ్లీలో చట్ట సవరణ చేసింది. అయితే, పునఃనియామకం చేయకూడదనే విద్యుత్ రెగ్యులేషన్ చట్టానికి ఎలాంటి సవరణ చేయలేదు. అయినప్పటికీ భవానీ ప్రసాద్‌ను తిరిగి చైర్మన్‌గా నియమించడం విద్యుత్ శాఖ వర్గాలను విస్మయానికి గురి చేసింది. ఇదిలా వుంటే.. చంద్రబాబు హయాంలో చేసిన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలన్నీ వివాదాస్పదమయ్యాయి. ప్రైవేట్ విద్యుత్ ఉత్పత్తిదారుల నుంచి పెద్దఎత్తున ముడుపులు ప్రభుత్వ పెద్దలకు అందాయనే ఆరోపణలు వచ్చాయి. వీటిని అడ్డుకోవాల్సిన కమిషన్ ఆమోదం తెలపడం విశేషం. న్యాయబద్ధంగా ఉండాల్సిన ఏపీఈఆర్‌సీ ఇలాంటి వివాదాలకు నెలవు కాకూడదని భావించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కచ్చితమైన చట్టం తేవాలని నిర్ణయించింది.

డైరెక్టర్ల వయో పరిమితి మార్పు

విద్యుత్ సంస్థల్లో అనుభవజ్ఞులైన వ్యక్తులు డైరెక్టర్లుగా ఎంపిక య్యేందుకు వీలుగా ప్రభుత్వం వయో పరిమితిని 60 నుంచి 65 ఏళ్లకు పెంచాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి కసరత్తు పూర్తి చేయాలని అధికారులకు సూచించింది. 65 ఏళ్లున్న డైరెక్టర్ల వయో పరిమితిని ప్రభుత్వం గత ఏడాది 60 ఏళ్లకు కుదించింది.

విద్యా వ్యాపారానికి ముకుతాడు

- విద్యాసంస్థల నియంత్రణ మండలి ఏర్పాటుకు సన్నద్ధం
- శరవేగంగా ముసాయిదా బిల్లుపై అధికారుల కసరత్తు
- మంత్రివర్గం ఆమోదించాక ఈ సమావేశాల్లోనే అసెంబ్లీలో బిల్లు
- పాఠశాలలు, కాలేజీల నియంత్రణకు వేర్వేరు విభాగాలు
- ఫీజుల కట్టడితోపాటు ప్రమాణాల పెంపు, వేతనాలు, మౌలిక సదుపాయాలపైనా పర్యవేక్షణ
- విద్యాహక్కు చట్టం పకడ్బందీగా అమలుకు సర్కారు ఏర్పాట్లు

సాక్షి, అమరావతి: రాష్ట్ర విద్యాసంస్థల నియంత్రణ మండలి బిల్లు శరవేగంగా రూపుదిద్దుకుంటోంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఈ బిల్లును ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ముసాయిదా బిల్లు రూపకల్పనపై ప్రస్తుతం విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీన్ని మంత్రివర్గం ఆమోదించిన అనంతరం అసెంబ్లీకి సమర్పించనున్నారు. రాష్ట్ర విద్యాసంస్థల నియంత్రణ మండలి అధికారాలు, విధులు, నియమ నిబంధనలను ఈ బిల్లులో పొందుపర్చనున్నారు. పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ, పీజీ కాలేజీలలో వేటిని దీని పరిధిలోకి తేవాలన్న అంశంపై కసరత్తు జరుగుతోంది. రాష్ట్రంలో విద్యాసంస్థలను వ్యాపార దృష్టితో కాకుండా సేవా దృక్పథంతో నిర్వహించేలా, సామాన్యులకు సైతం నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా చూడాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్న సంగతి తెలిసిందే. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు, ప్రవేశాలు, ప్రమాణాల విషయంలో నియంత్రణకు కమిషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించడం తెలిసిందే. ఇందుకు అనుగుణంగానే బిల్లు సిద్ధమవుతోంది.

అర్హతలు, వేతనాలపై కూడా దృష్టి

రాష్ట్ర విద్యాసంస్థల నియంత్రణ మండలి బిల్లులో ఉన్నత విద్యారంగానికి సంబంధించి అండర్ గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ కాలేజీలను ఒక విభాగంగా, జూనియర్ కాలేజీలు, పాఠశాలలను మరో విభాగంగా చేయాలన్న ప్రతిపాదనలున్నాయి. మండలిలో ఈ రెండు విభాగాలు అంతర్భాగంగా ఉంటూ విద్యాసంస్థల వ్యవహారాలను నియంత్రించనున్నాయి. కేవలం ఫీజులు, ప్రవేశాల విషయంలోనే కాకుండా ప్రైవేట్ విద్యాసంస్థల్లో ప్రమాణాలపై కూడా మండలి దృష్టి సారించనుంది. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి నిర్వహిస్తున్నారా? టీచర్ల అర్హతలు, వేతనాలు తదితర అంశాలను మండలి పర్యవేక్షిస్తుంది. నిర్దేశిత ప్రమాణాలను సాధిస్తున్నాయా? లేదా? అనే అంశాన్ని కూడా పరిశీలించేలా బిల్లులో పొందుపరుస్తున్నారు.

ప్రైవేట్‌పై కట్టడి లేక ఇష్టారాజ్యం

విద్యా బోధన రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ముఖ్యంగా కార్పొరేట్ సంస్థల్లో పెద్ద వ్యాపారంగా మారింది. ఫీజులు, ప్రవేశాలపై వాటిదే ఇష్టారాజ్యం కావటంతో ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతోంది. ప్రస్తుతం అండర్ గ్రాడ్యుయేట్ కాలేజీలకు సంబంధించి ప్రవేశాలు, ఫీజుల నియంత్రణకు 'అడ్మిషన్స్, ఫీజుల రెగ్యులేటరీ కమిషన్' (ఏఎఫ్ఆర్‌సీ) ఉన్నా దాని పరిధి అంతంత మాత్రంగానే ఉంది. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ విద్యాసంస్థల ఫీజులు, ప్రవేశాలను నిర్ణయించి ప్రభుత్వానికి సిఫార్సు చేయడం వరకే పరిమితమైంది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు 2003లో జీవో 90 ద్వారా ఇది ఏర్పాటైంది. తరువాత ఇందులో పలు మార్పులు చోటుచేసుకుంటూ వచ్చాయి. ఏఎఫ్ఆర్‌సీ కాలేజీల వ్యయ నివేదికలను పరిశీలించి ఫీజులను నిర్ణయించి ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. ఈ ఫీజులు శాస్త్రీయ దృక్పథంతో లేవన్న వాదనలున్నాయి. కోర్సు ఒకటే అయినా వేర్వేరు కాలేజీలకు వేర్వురుగా ఫీజులు నిర్ణయమవుతున్నాయి. మరోవైపు కాలేజీలు ప్రవేశాల సమయంలో అదనంగా వసూళ్లు చేస్తున్నా కట్టడి చేసేవారు లేరు. ఇక ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి ఫీజులు, ప్రవేశాల నియంత్రణకు ఎలాంటి ప్రత్యేక వ్యవస్థ లేదు. ఒకటో తరగతికే రూ.వేలల్లో ఫీజులు వసూలు చేస్తూ స్కూళ్ల నిర్వహణ, సిబ్బంది నియామకం, వేతనాల చెల్లింపుపై 1994లో విడుదలైన జీవో 1లో పొందుపరిచిన నిబంధనలను గాలికి వదిలేసినా పర్యవేక్షణ కొరవడింది. ఇక ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు సంబంధించి అటువంటి జీవో కూడా లేదు. విద్యాసంస్థల నియంత్రణ మండలి బిల్లును ఆమోదించడం ద్వారా ప్రైవేట్ సంస్థల విద్యా వ్యాపారానికి తెరపడి విద్యార్థులు, తల్లిదండ్రులకు ఉపశమనం కలగనుంది.

విద్యాహక్కు చట్టానికి జవసత్వాలు..

దేశంలో ప్రతి ఒక్కరికీ కోరుకున్న రీతిలో విద్య అందేలా కేంద్ర ప్రభుత్వం 2010లో విద్యా హక్కు చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం వచ్చి దాదాపు దశాబ్దం కావస్తున్నా రాష్ట్రంలో అమలుకు నోచుకోవడం లేదు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లను పేదవర్గాల చెందిన విద్యార్థులకు ఉచితంగా అందించాలని చట్టం స్పష్టంగా చెబుతున్నా ఎక్కడా అమలు కావడం లేదు. సిబ్బంది నియామకాలు, వేతనాల చెల్లింపుపై విద్యాహక్కు చట్టంలో స్పష్టమైన విధివిధానాలున్నా పాటించడం లేదు. ఈ నేపథ్యంలో తాజా బిల్లులో ప్రభుత్వం మరికొన్ని నిబంధనలను చేరుస్తోంది. విద్యాసంస్థల నియంత్రణ మండలి ఏర్పాటు ద్వారా పేద విద్యార్థులకు 25 శాతం సీట్ల కేటాయింపును తప్పనిసరి చేయనుంది. ప్రభుత్వ నిబంధనల మేరకు ఆయా విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలను కల్పించేలా చర్యలు చేపట్టనుంది.

గిరిజనులకు శారదా పీఠం దుస్తుల పంపిణీ

రుషికేశ్‌లో గిరిజనులకు వస్త్రదానం చేస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి

పెందుర్తి: ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రిషికేశ్, నీలకంఠ్ అరణ్య ప్రాంతాల్లో విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి సోమవారం గిరిజనులకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ పంపిణీని మరో రెండు రోజుల పాటు శారదా పీఠం నిర్వహించనుంది. ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి మాట్లాడుతూ.. వనవాసులంటే తమ పీఠానికి ఎంతో మక్కువన్నారు. గిరిపుత్రులు భారతీయతకు మూలస్తంభాలని పేర్కొన్నారు. వారిని కాపాడుకోవడం, వారిలో చైతన్యం నింపడం, స్వధర్మ పరిరక్షణా ఉద్యమంలో వారిని భాగస్వాములను చేయడం భారతావని తక్షణ కర్తవ్యమన్నారు. విశాఖ జిల్లాలోని అరకు, పాడేరు గిరుల్లో నివసించే వారిలో భక్తి చైతన్యం నింపేందుకు గాను వారిచే పుణ్యక్షేత్రాల సందర్శన చేయించినట్లు గుర్తు చేశారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధికి గాను వారికి 700 గోవులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా, రిషికేశ్‌లో చాతుర్మాస్య దీక్ష ఈ నెల 16న ప్రారంభమై సెప్టెంబర్ 14వ తేదీతో ముగుస్తుందని స్వరూపానందేంద్ర మహాస్వామి వెల్లడించారు. దీక్షకు ముందుగా రిషికేశ్ పరిసరాల్లోని గిరి ప్రజల్లో ధార్మిక చైతన్యం నింపేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తమతో పాటుగా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి కూడా దీక్షలో ఉంటారని పేర్కొన్నారు. అలాగే రిషికేశ్ శాఖ భవనంలో ఈ నెల 14, 15 తేదీల్లో రిషికేశ్, హరిద్వారాల్లో ఉండే అనేక మంది స్వాములు, సాధువులతో సమావేశం ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. అనంతరం వీరికి అన్నదానంతో పాటు విశేష సత్కారం చేయబోతున్నట్లు వివరించారు.

'కృష్ణా' జలాల వివాదంపై విచారణ వాయిదా

సాక్షి, న్యూఢిల్లీ: కృష్ణానదీ జలాల వివాదంపై సుప్రీంకోర్టు తన విచారణను వాయిదా వేసింది. ఈ వివాదానికి సంబంధించి విభిన్న అంశాలపై ఆరు పిటిషన్లు విచారణలో ఉన్నాయి. జస్టిస్ బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 2010లో ఇచ్చిన ముసాయిదా అవార్డు, 2013లో ఇచ్చిన తుది అవార్డులను సవాలు చేస్తూ, స్టే కోరుతూ కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ఆయా సందర్భాల్లో స్పెషల్ లీవ్ పిటిషన్లు దాఖలు చేశాయి. తదుపరి తెలంగాణ ప్రభుత్వం కృష్ణా జలాలను మళ్లీ నాలుగు రాష్ట్రాల మధ్య పంచాలని ఒకటి, నదీ జలాలను మళ్లీ పంచాలని ట్రిబ్యునల్‌కు సిఫారసు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి అంతర్రాష్ట్ర నదీ జలాల చట్టం పరిధిలో ఇచ్చిన అభ్యర్థన మన్నించనందున కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ మరొకటి, ఇలా మొత్తం 6 పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పిటిషన్లన్నీ సోమవారం జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం వద్దకు విచారణకు వచ్చాయి. ఏపీ తరపున న్యాయవాదులు జీఎన్ రెడ్డి, ఉమాపతి, కర్ణాటక తరపున వీఎన్ రఘుపతి, తెలంగాణ తరపున కృష్ణమూర్తిస్వామి విచారణకు హాజరయ్యారు. ఆయా పిటిషన్లపై విచారణ ప్రారంభించాలని నివేదించారు. అయితే ధర్మాసనం విచారణను వాయిదా వేస్తూ సెప్టెంబర్ 18న విచారణ తేదీలను ప్రకటిస్తామని పేర్కొంది.

కృష్ణా, గోదావరి జలాలపై సదస్సు నేడు..

సాక్షి, అమరావతి: కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగం, రాష్ట్ర వైఖరి అనే అంశంపై మంగళవారం విజయవాడలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో సదస్సు ఏర్పాటు చేసినట్టు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ తెలిపారు.

తుపాకీ మిస్ ఫైర్.. ఆర్మీ జవాన్ మృతి

అర్ధవీడు: తుపాకీ మిస్ ఫైర్ కావడంతో ప్రకాశం జిల్లాకు చెందిన ఆర్మీ జవాను మృతి చెందాడు. ఈ మేరకు అతని తల్లిదండ్రులకు సోమవారం అధికారుల నుంచి సమాచారం అందింది. అర్ధవీడు మండలం పాపినేనిపల్లెకు చెందిన తమ్మినేని అశోక్‌కుమార్ (21) రెండేళ్ల కిందట ఆర్మీలో చేరాడు. ప్రస్తుతం జమ్ముకాశ్మీర్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం ఉదయం విధుల్లో ఉండగా తుపాకీ మిస్ ఫైర్ కావడంతో అశోక్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తల్లిదండ్రులు నరసింహారావు, కాశమ్మలకు సమాచారం అందింది. భౌతికకాయాన్ని స్వగ్రామమైన పాపినేనిపల్లెకు తెచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తల్లిదండ్రులు చెప్పారు. మృతుడికి ఒక సోదరుడున్నాడు.

ఉపాధి హామీ పథకానికి రూ.641 కోట్లు

సాక్షి, న్యూఢిల్లీ: ఉపాధి హామీ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.641 కోట్లు విడుదల చేస్తూ కేంద్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మెటీరియల్, అడ్మినిస్ట్రేటివ్ కాంపోనెంట్ కింద ఈ మొత్తాన్ని విడుదల చేసినట్టు పేర్కొంది. ఈ నిధులకు సంబంధించి ఉత్తర్వులు అందిన మూడు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను కూడా విడుదల చేసి పథకం అమలుకు వినియోగించాలని కేంద్రం స్పష్టం చేసింది.

తప్పుచేస్తే చర్యలు తీసుకోండి

శాసన సభ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్

నగరంపాలెం(గుంటూరు): 'నా కుటుంబ సభ్యులు నిజంగా తప్పు చేస్తే విచారణ చేసి చర్యలు తీసుకోండి' అని శాసన సభ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ అన్నారు. గుంటూరులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నేతలను ఇబ్బందిపెట్టే పనిలో భాగంగా ప్రభుత్వం తన కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేస్తోందన్నారు.

కోడెల కుమారుడిపై అట్రాసిటీ కేసు

నరసరావుపేట టౌన్ : ఏపీ శాసనసభ మాజీ స్పీకర్ కోడెల కుమారుడి అవినీతి బాగోతం మరొకటి వెలుగు చూసింది. నరసరావుపేట పట్టణానికి చెందిన ఎమ్మార్పీఎస్ నేత కాల్వ రవి తన బంధువు ఎం.నాగరాజుకు ఉద్యోగం ఇప్పించే విషయంలో కోడెల తనయుడు శివరామ్‌ను కలిశారు. నాగరాజుకు జిల్లా పరిషత్‌లో అటెండర్‌గా ఉద్యోగం ఇప్పిస్తానని శివరామ్, అతని పీఏ నాగప్రసాద్ నమ్మబలికి రూ.7 లక్షలు తీసుకున్నారు. నెలలు గడుస్తున్నా ఉద్యోగం ఇప్పించకపోవడంతో తీసుకున్న డబ్బులు తిరిగివ్వాలని వారిద్దరినీ కాల్వ రవి నిలదీశాడు. దీంతో కులం పేరుతో దూషించి దాడికి పాల్పడారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శివరామ్, అతని పీఏ గుత్తా నాగప్రసాద్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు నరసరావుపేట టూటౌన్ సీఐ ఐ.కృష్ణయ్య సోమవారం తెలిపారు.

పుష్పశ్రీవాణి ఎన్నికను రద్దు చేయండి

సాక్షి, అమరావతి: విజయనగరం జిల్లా, కురుపాం నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా విజయం సాధించిన ఉప ముఖ్య మంత్రి పాముల పుష్పశ్రీవాణి ఎన్నికను సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. పుష్పశ్రీవాణి ఎస్‌టీ కాదని, ఆమె ఎన్నికను రద్దు చేయాలని కోరుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీల తరపున ఎన్నికల్లో పోటీ చేసిన నిమ్మక సింహాచలం, నిమ్మక జయరాజు వ్యాజ్యాన్ని దాఖలు చేశారు.

'విద్యుత్ ధరలు తగ్గించాల్సిందే'

సాక్షి, అమరావతి: గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాల పనిబట్టే కార్యక్రమం మొదలైంది. ఇందులో భాగంగా ఇంధన శాఖ కార్యదర్శి శ్రీకాంత్ నాగులాపల్లి నేతృత్వంలో సోమవారం విజయవాడ విద్యుత్ సౌధలో పవన, సౌర విద్యుత్ ఉత్పత్తిదారులతో ప్రాథమికంగా చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఖరిని ఉత్పత్తిదారులకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పవన విద్యుత్‌కు యూనిట్‌కు రూ. 4.84, సోలార్‌కు రూ. 6.15 వరకూ చెల్లించిన విషయం తెలిసిందే. ఇక మీదట ఈ భారాన్ని మోసే స్థితిలో డిస్కమ్‌లు లేవని, విద్యుత్ ధరలను రూ. 2.50కు తగ్గించుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. లేని పక్షంలో విద్యుత్ తీసుకోలేమని తేల్చి చెప్పారు.

ఏపీ కో-ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఫణి పేర్రాజు

భవానీపురం (విజయవాడ పశ్చిమ): ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడిగా టీవీ ఫణి పేర్రాజు, జనరల్ సెక్రటరీగా కె.భావనారుషి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలో ఎన్నికల అధికారి ఎస్ఎస్ఎస్ చంద్రకుమార్, సహాయ ఎన్నికల అధికారి పి.దుర్గాప్రసాద్ సమక్షంలో ఎన్నికలు సోమవారం జరిగాయి. కోశాధికారి వైవీ కోటేశ్వరరావు నేతృత్వంలోని 18 మంది కార్యవర్గ సభ్యులు నామినేషన్లు సమర్పించారు. ఎవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా ఏపీజేఏసీ, అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏపీ జేఏసీ అమరావతి కోశాధికారి మురళీకృష్ణ నాయుడు, కో-చైర్మన్ నారాయణరెడ్డి తదితరులు అభినందించారు.

సాక్షి
మంగళవారం, జూలై, 9

‘రాజన్న రాజ్యం’ లక్ష్యంగా...

ప్రకృతి సహకరిస్తుందో లేదో... పంట సరిగా పండుతుందో లేదో...పండాక గిట్టుబాటవుతుందో కాదో తెలియని అయోమయావస్థలో నిత్యం కష్టాల సేద్యం చేస్తున్నా, చినుకు పడి నేలంతా చిగురించాలన్న ఆశ, ధ్యాస తప్ప మరేమీ లేని రైతన్న రుణం తీర్చుకోలేనిది. అలాంటి రైతు కంట కన్నీరు రాకూడదని, అతడు ఎలాంటి ఇబ్బందులూ పడకూడదని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తపించేవారు. ఆయన వారసుడిగా రాజకీయ రంగంలోకి అడుగుపెట్టి అఖండ మెజారిటీతో నెలరోజులక్రితం అధికార బాధ్యతలు చేపట్టిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కూడా రైతు సంక్షేమానికి పాటుబడే సంప్రదాయాన్ని చిత్తశుద్ధితో కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం జరిగిన రైతు దినోత్సవం ఆయన సత్సంకల్పానికి అద్దం పట్టింది. రైతులకు సున్నా వడ్డీకే రుణాలు అందించే పథకం, పంట రుణాలకింద ఈసారి రూ. 84,000 కోట్లు ఇవ్వాలని నిర్ణయించి అమలు ప్రారంభించడం, పాదయాత్రలో ఇచ్చిన హామీకి అనుగుణంగా రైతులకు తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ పగటిపూటే ఇవ్వడం, ఉచిత పంట లబీమా, ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు తదితరాలన్నీ ఆ కోవలోనివే. పైగా రైతులు కష్టాల్లో ఉన్నారని తెలుసుకుని పెట్టుబడి సాయంగా వైఎస్సార్ భరోసా పథకం కింద అందించదలచిన వార్షిక సాయం రూ. 12,500 మొత్తాన్ని ఏడు నెలలముందుగా అక్టోబర్ నుంచే అమలు చేయాలని నిర్ణయించారు.

గతంలో చంద్రబాబు సర్కారు రూ. 384 కోట్ల బకాయిలు చెల్లించకపోవడం వల్ల విత్తన సేకరణ అసాధ్యమవుతున్నదని అధికారులు తన దృష్టికి తీసుకొచ్చిన మరుక్షణం ఆ బకాయిల్ని తీర్చడం, వేరుశెనగ విత్తనాలకు కొరత ఉందని తెలుసుకుని యుద్ధ ప్రాతిపదికన వేరే రాష్ట్రాల్లో కొనుగోలు చేయించి నెల్లాళ్లలోనే 3.57 లక్షల క్వింటాళ్లు పంపిణీ చేయడం, పొగాకు రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదని తెలిసి కొనుగోలుదారులతో మాట్లాడి ఒప్పించడం రైతులపట్ల జగన్‌కున్న చిత్తశుద్ధిని వెల్లడిస్తాయి. రైతుల కడగండ్లపై సంపూర్ణ అవగాహన ఉన్న నిపుణులు, శాస్త్రవేత్తలు, మంత్రులు, అధికారులతో అగ్రికల్చర్ మిషన్ ఏర్పాటు చేశారు. వైఎస్సార్ జిల్లాలోని జమ్మలమడుగులో జరిగిన రైతు దినోత్సవ ప్రధాన సభలో సోమవారం జగన్ నవరత్నాలకు శ్రీకారం చుట్టారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు చెందిన కుటుంబాలు నిరాధారమవుతున్నాయని గ్రహించి ప్రకటించిన రాజన్న బీమా పథకం అమలును ఈ వేదికనుంచే ప్రారంభించారు. రెండేళ్లక్రితం అప్పుల బాధ తట్టుకోలేక ప్రాణం తీసుకున్న యువ రైతు విశ్వనాథ కుటుంబానికి రూ. 7 లక్షల రూపాయల చెక్కు అందజేశారు.

రైతు దినోత్సవం సందర్భంగా జగన్‌మోహన్ రెడ్డి రైతులనుద్దేశించి రాసిన లేఖను చూసినా, జమ్మలమడుగు సభలో చేసిన ప్రసంగాన్ని విన్నా... రైతుల శ్రేయస్సు కోసం, వారి సంక్షేమం కోసం ఆయన పడుతున్న తపన వెల్లడవుతుంది. మనది ప్రధానంగా వ్యవసాయ దేశం. రైతుల రెక్కల కష్టంపైనే ఈ జాతి మనుగడ ఆధారపడి ఉంది. ఎన్నడో 1966లోనే విత్తన చట్టం వచ్చినా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో మన ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. పొలంలో పంట ఏపుగా కనబడుతున్నా దానికి పూత రాదు. కాపుగాసే జాడే కనబడదు. వందల రూపాయలు పోసి కొన్న విత్తనాల్లో సత్తువ లేదని గ్రహించేసరికల్లా పుణ్యకాలం గడిచిపోతుంది. అంతవరకూ ఆ పొలంపై ఎరువుల కోసం, పురుగుమందుల కోసం చేసిన వేల రూపాయల సొమ్మంతా బూడిదలో పోసిన పన్నీరవుతుంది. రైతు దగాపడతాడు. ఇంటిల్లిపాదీ బావురుమంటారు. అప్పటికే అప్పులపాలైన రైతుకు ఆత్మహత్య తప్ప మరే దారీ కనబడదు. ఈ దుస్థితిని పూర్తిగా మార్చాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సంకల్పించారు. కల్తీ విత్తనాలు, నకిలీ ఎరువులు, పురుగు మందులను నిరోధించడానికి చర్యలు చేపట్టబోతున్నట్టు ప్రకటించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రయోగశాలలు ఏర్పాటు చేసి నాణ్యతను నిర్ధారిస్తామని చెప్పారు. ఎరువులు, పురుగుమందుల కోసం ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే అవి లభ్యమయ్యేలా చేస్తామని తెలియజేశారు. ఈ ప్రయోగశాలలు ప్రారంభమైతే రైతులకెంతో మేలవుతుంది. బోగస్ పరిశోధనల పేరు చెప్పి, నాణ్యమైన సంకర జాతి విత్తనాలంటూ మాయదారి ప్రచారం చేసి సొమ్ము చేసుకుని రైతులను నిలువునా ముంచేయడం ఇకపై సాధ్యపడదు. అత్యధికంగా ఉండే చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకు రుణాల లభ్యత సరిగా లేదు. అవి ఎక్కువగా మోతుబరి రైతులకే దక్కుతాయి. ఇక కౌలు రైతుల కథ చెప్పనవసరమే లేదు. సక్రమంగా పండితే, మంచి ధరొస్తే ఏమోగానీ...పంట నష్టం జరిగితే కౌలు రైతు గోడు వినేవారెవరూ ఉండరు. ఎవరూ పట్టించుకోని అలాంటివారి కష్టాలు తీర్చేందుకు వైఎస్ జగన్ నడుంబిగించారు. భూ యాజమాన్యపు హక్కులకు భంగం వాటిల్లకుండానే కౌలు రైతులకు అండగా నిలిచేందుకు చట్టం తీసుకురావాలని ఆయన నిర్ణయించారు. రైతులకు అండగా ఉండేందుకు సహకార రంగాన్ని బలోపేతం చేయదల్చుకున్నారు. గోదావరి జలాలు కరువు ప్రాంతాలకు తరలించి వాటిన సస్య సీమలుగా మార్చే బృహత్తర ప్రణాళిక రచిస్తున్నారు.

ప్రభుత్వాలు ఏటా ప్రకటించే భారీ బడ్జెట్లు, వార్షిక రుణ ప్రణాళికలు క్షేత్ర స్థాయిలో రైతుల కష్టాలను సరిగా తీర్చలేకపోయాయి. రైతులను పట్టిపీడిస్తున్న సమస్యలేమిటో, ఎక్కడెక్కడ వారికి సమస్యలెదురవుతున్నాయో పాదయాత్ర సందర్భంగా ప్రత్యక్షంగా తెలుసుకోబట్టే ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతు సంక్షేమ నిర్ణయాలు తీసుకున్నారు. అచిరకాలంలోనే వీటి సత్ఫలితాలు అందరికీ అంది జగన్‌మోహన్‌రెడ్డి బాస చేసిన ‘రాజన్న రాజ్యం’ సాకారమవుతుందన్న భరోసా కలుగుతోంది.

గ్రహం అనుగ్రహం

శ్రీ వికారి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు ఆషాఢమాసం, తిథి శు.సప్తమి ఉ.9.21 వరకు, తదుపరి అష్టమి, నక్షత్రం హస్త రా.9.33 వరకు, తదుపరి చిత్త, వర్జ్యం ఉ.6.54, నుంచి 8.25 వరకు, తదుపరి తె.5.07 నుంచి 6.38 వరకు (తెల్లవారితే బుధవారం) దుర్ముహూర్తం ఉ.8.09 నుంచి 9.01, వరకు, తదుపరి రా.10.56 నుంచి 11.40 వరకు, అమృతఘడియలు... ప.3.55 నుంచి 5.22 వరకు.

సూర్యోదయం : 5.34
సూర్యాస్తమయం: 6.32
రాహుకాలం : ప. 3.00 నుంచి 4.30 వరకు
యమగండం : ఉ.9.00 నుంచి 10.30 వరకు

నిరాశాజనకం.. నిరుత్సాహకరం

విశ్లేషణ

ప్రభాత్ పట్నాయక్

దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను పరిష్కరించే స్ఫూర్తి కూడా కేంద్ర బడ్జెట్‌లో కొరవడటం చూస్తే ఆశ్చర్యమేస్తుంది. ప్రభుత్వ మొత్తం వ్యయం, ప్రజలను ప్రభావితం చేస్తున్న రంగాల్లో పెట్టే వ్యయంలో కూడా పెరుగుదల కనిపించడం లేదు. తీవ్రమైన నిరుద్యోగిత అలుముకున్న తరుణంలో పనికి ఆహార పథకం తిరోగమించడం ప్రమాదకరం. ప్రభుత్వం స్వయంగా ఖర్చుపెట్టడం, సంక్షేమ పథకాలకు నిధులు వెచ్చించడానికి బదులుగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు మరింతగా తలుపులు బార్లా తెరవడం అంటే.. ప్రజలపై ప్రభుత్వం నేరుగా ఆయుధం గురిపెడుతున్నట్లే లెక్క. విదేశీ రుణాలపై అధికంగా ఆధారపడటం కేంద్రప్రభుత్వాన్ని మరింత విదేశీ ఒత్తిళ్లకు లోబడేలా చేస్తుంది. అంతకు మించి రాష్ట్రాలకు ఆదాయం తగ్గిపోయి కేంద్రంపై ఆధారపడటం.. భారత సమాఖ్యతత్వానికి, ప్రజాస్వామ్యానికే ఇది గొడ్డలిపెట్టు అవుతుంది.

ఆర్థిక శాస్త్రాన్ని ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నడూ బలమైన అంశంగా భావించలేదు. తొలి దఫా పాలనలో అది తీసుకొచ్చిన కీలకమైన సంస్కరణలు పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ ఎంత వినాశకరంగా పరిణమించాయో అందరికీ తెలిసిందే. కాబట్టే 2019-20 కేంద్ర బడ్జెట్ మనకు ఏదో తెచ్చిపెడుతుందని భావించడం అర్థరహితం. ఇలాంటి సందర్భంలో కూడా దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను ఎలా పరిష్కరించాలి అనే స్ఫూర్తి కూడా కేంద్ర బడ్జెట్‌లో కొరవడటం చూస్తే ఆశ్చర్యమేస్తుంది. ఆర్థిక కార్యాచరణ నెమ్మదించడం, వ్యవసాయరంగ సంక్షోభం. భారీస్థాయి నిరుద్యోగిత, విదేశీ చెల్లింపుల భారం వంటి సీరియస్ సమస్యలపై కూడా బడ్జెట్ పెద్దగా దృష్టి కేంద్రీకరించినట్లు లేదు.

ముఖ్యంగా రాబడి వృద్ధి రేటు మందగించిపోతోంది. ఆర్థిక కార్యాచరణ మందగించడం ఒక కారణం కాగా, పేలవమైన జీఎస్టీ వసూళ్లు ప్రధాన కారణం. 2018-19కి గాను సవరించిన వసూళ్ల అంచనాను ప్రస్తుత ఆర్థిక మంత్రి ఉల్లేఖించారు. ఇవి గత సంవత్సరం బడ్జెట్ అంచనాలకు సమీపంగా ఉన్నాయి. కానీ తాజాగా కాగ్ ప్రకటించిన గణాంకాలకంటే ఇవి కాస్త అధికంగా ఉండటం గమనార్హం. కాగ్ నివేదిక ప్రకారం 2018-19 సంవత్సరంలో కేంద్రప్రభుత్వం బడ్జెట్ అంచనాతో పోలిస్తే జీఎస్టీ రాబడిలో రూ. 1.6 లక్షల కోట్లు తక్కువగా నమోదైంది. ఇక 2019-20 ఆర్థిక సంవత్సరంలో పరిస్థితి ఇంకా మెరుగ్గా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేసినా వాస్తవానికి అలా కనిపించడం లేదు.

బడ్జెట్ ప్రకారం చేసిన వ్యయంలో కూడా పెరుగుదల కనిపించడం లేదు. మొత్తం వ్యయం, ప్రజలపై ప్రభావితం చేస్తున్న రంగాల్లో పెట్టిన వ్యయం విషయంలో కూడా పెరుగుదల కనిపించడం లేదు. చాలావరకు పెరిగిన వ్యయాలు సాధారణ జీడీపీలో అంచనా వేసిన రేటు ప్రకారంగానే జరుగుతూ వచ్చాయి. మరింత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే మహాత్మాగాంధీ జాతీయ పనికి ఆహార పథకం విషయంలో 2018-19కి గాను సవరించిన అంచనాలతో సరిపోల్చితే తగ్గుముఖం పట్టింది. దేశవ్యాప్తంగా తీవ్రమైన నిరుద్యోగిత అలుముకున్న తరుణంలో పనికి ఆహార పథకం తిరోగమించడం ప్రమాద ఘంటికలను మోగిస్తోంది.

చేసిన ఈ వ్యయాలకు సంబంధించిన గణాంకాలు కూడా 2018-19కి గాను సవరించిన అంచనాల ప్రాతిపదికపైనే పొందుపర్చడమైనది. సవరించిన అంచనాల కంటే వాస్తవ అంచనా తగ్గుముఖం పట్టినందు వల్ల 2019-20లో కూడా ఈ పతనం కొనసాగుతుందని స్పష్టమవుతోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో అంతర్జాతీయ ద్రవ్యవ్యవస్థ ఒత్తిళ్లను సంతృప్తిపర్చాల్సి ఉందని ఎన్డీఏ భావిస్తున్నందున అంచనా వేసిన ఈ వ్యయాలనైనా కేంద్రప్రభుత్వం ఖర్చుపెట్టగలదా అనేది సందేహమే. ముంచుకొస్తున్న మాంద్య పరిస్థితుల్లో వ్యయానికి సంబంధించి పెట్టుకున్న లక్ష్యాలను కూడా కొనసాగించడం కష్టమే కావచ్చు.

ఈ పరిస్థితుల్లో దేశానికి అవసరమైంది రాబడి, ఖర్చుల గణాంకాలను వల్లించే బడ్జెట్‌పై కేవలం చర్చ కాదు. ఆర్థిక వ్యవస్థను వేగవంతం చేసే అదనపు రాబడి వనరులపై తక్షణం దృష్టి సారించాల్సి ఉంది. కానీ ఈ కోణంలో ఎలాంటి సృజనాత్మక ఆలోచనలను చేపట్టడానికీ ఎన్డీఏ ప్రభుత్వం తిరస్కరించడం గమనార్హం. ప్రస్తుతం కేంద్రానికి వస్తున్న రాబడుల ట్రెండ్స్‌ని భవిష్యత్తుకు కూడా సూచికలుగా అలా ప్రస్తావించడం మినహా తాజా బడ్జెట్ పెద్దగా ఊడబొడిచిందేమీ లేదు.

ఈ దఫా బడ్జెట్‌లో గణనీయంగా పేర్కొనాల్సిన విషయం ఏమిటంటే సంపద పన్ను పెంచడం. దేశంలోని బిలియనీర్ల మొత్తం ఆదాయం రూ. 560 లక్షల కోట్లుగా అంచనా. వీరిపై కనీసం ఒక్క శాతం సంపద పన్ను పెంచినా సరే కేంద్రప్రభుత్వానికి రూ. 5.6 లక్షల కోట్ల ఆదాయం వచ్చే అవకాశముంది. ఇక వారి వారసత్వ ఆస్తులపై కూడా పన్ను పెంచినట్లయితే అదనంగా రూ.9.3 లక్షల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఈ రెండు రకాల పన్నులను దేశీయ బిలియనీర్లపై విధించినట్లయితే రూ.15 లక్షల కోట్ల రాబడి కేంద్ర ఖజానాకు సమకూరుతుంది. దేశంలో కునారిల్లుతున్న సంక్షేమ పథకాలకు ఈ భారీ మొత్తం కాస్త ఊపిరి పోసే అవకాశం ఉంది. ఇంత రాబడి వచ్చినట్లయితే, ప్రతి భారతీయుడికీ అయిదు ప్రాథమిక హక్కులకు హామీ ఇవ్వవచ్చు. అవేమిటంటే, ఆహార హక్కు, ఉపాధి హక్కు, సెకండరీ స్థాయివరకు నాణ్యమైన విద్యను పొందే హక్కు, ప్రభుత్వం నిర్వహించే జాతీయ ఆరోగ్య సేవ ద్వారా నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ హక్కు, వృద్ధాప్యంలో ఉన్న ప్రతి ఒక్కరికీ నెలకు రూ. 2,000ల వృద్ధాప్య పింఛను (ఇప్పుడు నెలకు రూ. 200 మాత్రమే ఇస్తున్నారు). హక్కుతోపాటు దివ్యాంగులకు ప్రయోజనాలు కూడా కల్పించవచ్చు.

నిజానికి, బడ్జెట్ సమర్పించడానికి ముందు, సంపన్నులపై వారసత్వ పన్ను విధిస్తారని భావించారు. ఆశ్చర్యకరంగా ప్రస్తుత బడ్జెట్ దాని ప్రస్తావన అయినా తేలేదు. మరోవైపున, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల గురించి ఊదరగొడుతున్నారు. తాజా బడ్జెట్‌లో ఏదైనా వ్యూహాత్మకపరమైన అంశం ఏదైనా ఉందంటే, దేశంలోనికి ఎఫ్‌డీఐలను ఆకర్షించడం మాత్రమే. ఇది కూడా కార్మికుల హక్కులను అణిచివేయడం, భూమిని మరింత సులభంగా స్వాధీనపర్చుకోవడం ద్వారా అమలు కానుంది. ఈ రకమైన అభివృద్ధిని కొనసాగించడం అంటే నిరుద్యోగితను మరింతగా పెంచడానికే దారితీస్తుంది. ప్రభుత్వం స్వయంగా ఖర్చుపెట్టడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిధులు వెచ్చించడం అనే అంశాలను దేశ ఆర్థిక వ్యవస్థ చోదకశక్తిగా మార్చడానికి బదులుగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు మరింతగా తలుపులు బార్లా తెరవడం అనేది ప్రజలపై ప్రభుత్వ ఆయుధంగా మారనుంది. ప్రపంచ ఆర్థికవ్యవస్థ మందగమనంలోకి జారిపోతున్న తరుణంలో, బహుళ జాతీయ సంస్థలు ఆయా దేశాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కోల్పోతున్న తరుణంలో ప్రభుత్వమే ఖర్చుపెట్టడం ద్వారా అభివృద్ధిని ముందుకు తీసుకుపోవడం ప్రజా ప్రయోజనాలకు పట్టం కట్టినట్లవుతుంది. నరేంద్రమోదీ ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మేక్ ఇన్ ఇండియా నినాదం లక్ష్యమే ఇది. కానీ ఆ మార్గంలో గత ఐదేళ్లలో కేంద్రం ఎంతమేరకు నడిచింది?

కేంద్ర ప్రభుత్వం కొన్ని తీపి మాటలు చెబుతూ కొద్దిమేరకు పెట్టుబడులను తీసుకురాగలిగినట్లు చెప్పుకోవడం నిజమని భావించినప్పటికీ, అది గత అయిదేళ్లలో ఎన్ని ఉద్యోగాలను సృష్టించగలిగింది అనేది ప్రశ్న. ఒకవైపు బహుళ జాతి సంస్థలు, మరోవైపు దేశీయ బడా వాణిజ్య వేత్తలు సాధించిన వృద్ధి రేటు అధికంగా ఉందని ప్రచారం జరుగుతున్నప్పటికీ, పెంచి చెబుతున్న ఇంత భారీ జీడీపీ రేట్లు కూడా దేశ శ్రామిక వర్గానికి అవసరమైన సహజ ఉపాధిని పెంచలేకపోవడం గమనార్హం. ఇలాంటి తరహా వృద్ధి ధోరణులతో దేశీయ నిరుద్యోగితను తొలగిస్తామని చెప్పడం పూర్తిగా అవాస్తవికమే అవుతుంది. ఇదంతా అందరికీ అనుభవైకవేద్యమైన విషయమే కానీ మోదీ ప్రభుత్వం కూడా మధ్యయుగాల ఫ్రాన్స్ బర్బన్ రాజుల్లాగా, ‘నేర్చుకున్నదీ లేదు.. మర్చిపోయిందీ లేదు’ అనే దోరణిలో కూరుకుపోవడం విశేషం.

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో పొందుపర్చిన రెండు అంశాలు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలకు దారి తీయనున్నాయి. ఒకటి. ప్రభుత్వ రుణాల కోసం అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్లను సంప్రదించడం. దీనివెనుక ఎలాంటి విలువైన కారణం కూడా కనిపించడం లేదు. ఎందుకంటే ప్రభుత్వ రుణాలపై పరిమితి అనేది ద్రవ్యలోటుపై స్వయంగా విధించుకున్న సీలింగ్‌పై ఆధారపడి ఉంటుందే తప్ప దేశీయ మార్కెట్లో రుణాలు సాధించలేని ప్రభుత్వ అసమర్థతపై ఆధారపడి ఉండదు. ప్రభుత్వం విదేశాల నుంచి రుణాలకు ప్రయత్నించడం పెరగటం అంటే, భారత ప్రభుత్వంపై అంతర్జాతీయ ద్రవ్యసంస్థల పట్టును మరింతగా పెంచడమే అవుతుందని మర్చిపోరాదు. ఇలాంటి నేపథ్యంలో రుణాలను తేవడంలో వాటిని తీర్చడంలో ఏమాత్రం ఆలస్యం జరిగినా దేశంపై నిరంకుశంగా మితవ్యయాన్ని రుద్దడానికి ఆస్కారం ఉంటుంది. పైగా బడ్జెట్ విదేశీ మారక మార్కెట్టును ద్రవ్యమార్కెట్‌తో ముడిపెట్టింది. దీనివల్ల రూపాయి పతనం మరింత పెరిగి ప్రభుత్వంపై రుణభారం ఆకాశాన్ని అంటుతుంది. అంతిమంగా కేంద్ర ప్రభుత్వం విదేశీ ఒత్తిళ్లకు పూర్తిగా లోబడాల్సిన పరిస్థితి ఏర్పడక మానదు.

ఇక రెండో అంశం సమాఖ్యతత్వానికి చెందినది. జీఎస్టీని తనకు తానుగా భారత రాజ్యాంగంలోని సమాఖ్య చట్రంపై చేసిన భారీ దాడిగా చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి వివేచన లేకుండా ఈ ఒకే దేశం ఒకే పన్ను విధానాన్ని గుడ్డిగా ఆమోదించేశాయి. కానీ ఆశించిన రాబడిలో జీఎస్టీ విఫలం కావడం రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంపై దారుణ ప్రభావం వేసింది. దీనికంటే మిన్నగా ప్రస్తుత కేంద్ర బడ్జెట్‌లో, కేంద్రప్రభుత్వం తన రాబడిని పెంచుకోవడానికి సెస్సులు, సర్చార్జీలను పునరుద్ధరించింది. అంటే ఇలా ఆర్జించే రాబడిలో రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రం వాటా ఉండదు. ఒక్కమాటలో చెప్పాలంటే ఆర్థిక వనరులను కేంద్ర ప్రభుత్వం గుప్పిటలో ఉంచుకోవడానికి ఇది ఇతోధికంగా ఉపయోగపడుతోంది. ఇది చాలా ప్రమాదకరమైన పరిణామం. ఎందుకంటే రాష్ట్రాలు ఒక మూలకు నెట్టబడి కేంద్రం సహాయానికి దేబిరించాల్సి వస్తుంది. కేంద్రం కూడా తనకు అనుకూలంగా ఉండే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు, వ్యతిరేకంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలను ఉపేక్షించడం అలవాటు చేసుకునే స్థితి ఏర్పడుతుంది. భారత సమాఖ్యతత్వానికి, ప్రజాస్వామ్యానికే ఇది గొడ్డలి పెట్టు అవుతుంది.

వ్యాసకర్త విశ్రాంత ఆర్థిక ఆచార్యులు, జేఎన్‌యూ, ఢిల్లీ

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల ‘మనసులోని మాట’లు తాజాగా ఇలా...!

గోప్యత

“ఢిల్లీ ప్రభుత్వం బడి పిల్లలకు ఆధార్ కార్డు ఉండాలంటోంది. కానీ, ఇష్టపడినవారే ఇవ్వొచ్చునని కొందరు ఆప్ ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నారు. తోటి పిల్లల తల్లిదండ్రులు ఆధార్ నంబర్ అందజేస్తుంటే ఆ కార్డు లేని తల్లిదండ్రులు మౌనంగా ఉండిపోగలరా? అది లేక పోతే తమ పిల్లలకు బడిలో తిండి దొరకదని ఆందో ళన పడరా? కనుక ఆధార్ కార్డు అడగటం గోప్యతకు భంగకరమే”

– ప్రియాంక చతుర్వేది
శివసేన నాయకురాలు, కాలమిస్టు

ఎంతమాట!

“మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ ఇరాన్‌లో దౌత్య వేత్తగా ఉన్నప్పుడు పదే పదే జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని పదవీ విరమణ చేసిన రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్(రా) అధికారులు చెబుతున్నారు. ఈ విషయంలో దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోమని వారు కోరుతున్నారు”

– ప్రీతీ గాంధీ, బీజేపీ మహిళా మోర్చా

మంది ఎక్కువే

“మన వ్యవసాయ రంగంలో రైతులు ఎక్కువగా ఉన్నారంటూ ప్రధాని ఆర్థిక సలహామండలి లోని షామికా రవి చేసిన వ్యాఖ్యలో వాస్తవముంది. వీరిలో కొంతమందినైనా వేరే రంగాలకు తరలించగలిగితే ఎంత బాగుంటుంది! కానీ, ఇది అంత సులభం కాదు”

– సుమంత్ రామన్
రాజకీయ విశ్లేషకుడు

అక్రమాలపుట్ట

“బిహార్ వెళ్లినప్పుడు స్థానిక పత్రికలు చదివితే అనేకానేక విషయాలు తెలుస్తాయి. చిన్న చిన్న నేరాల గురించిన భోగట్టా కూడా వాటిల్లో ఉంటుంది. అనిల్ యాదవ్, సునీల్‌యాదవ్ అనే ఇద్దరు సోదరులు ఏడాది క్రితం సరిహద్దు భద్రతా దళం(బీఎస్ఎఫ్) నుంచి బయటికొచ్చి తప్పించుకు తిరుగుతున్నారు. ఆ సోదరులు చట్టవిరుద్ధంగా ఇసుక మైనింగ్ చేస్తూ డబ్బు గడిస్తున్నారు. ఇద్దరూ కూడా ఒక ఎన్నికల పార్టీలో సభ్యులు. అది ఏ పార్టీ అయి ఉంటుందని ఊహించినవారికి బహుమతులు మాత్రం లేవండోయ్!”

– షెఫాలీ వైద్య
రచయిత్రి, పర్యాటకురాలు

డబ్బెక్కడ?

“ఈసారి బడ్జెట్ చూస్తే సైనిక రంగ ఆధునికీకరణకు నిధులు సరిగా కేటాయించలేదు. నావికా, వైమానిక దళాల పాత వాయిదా మొత్తాల్ని చెల్లించే స్థితిలో కూడా లేవు. ఇదెంతో విచారించదగ్గ విషయం”

– రుచిరా చతుర్వేది, కాంగ్రెస్ సోషల్ మీడియా జాతీయ కన్వీనర్

భస్మాసుర హస్తమవుతున్న ఫిరాయింపులు

సందర్భం

చాడ వెంకట్‌రెడ్డి

ఇటీవల టీడీపీకి చెందిన నలుగురు రాజ్యసభ సభ్యులు బీజేపీ పక్షంలో విలీనమవడంతో మరోసారి పార్టీ ఫిరాయింపుల అంశంపై చర్చ తెరపైకి వచ్చింది. ఒక పార్టీనుంచి గెలిచిన ప్రజాప్రతినిధి మరో పార్టీలో చేరితే ప్రజాస్వామ్యంపై విశ్వాసం పోతుందనే ఉద్దేశంతో పార్టీ ఫిరాయింపుల చట్టం వచ్చింది. కానీ అధికారంలో ఉన్న పార్టీలు నిర్లజ్జగా ఫిరాయింపులను ప్రోత్సహించడం ద్వారా ప్రజల దృష్టిలో ఎన్నికలు పలచనవుతున్నాయి. ప్రాంతీయ పార్టీలు తమ స్వప్రయోజనాలు నెరవేర్చుకోవడానికి రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నాయి. బెంగాల్‌లో మమతా బెనర్జీ, తెలంగాణలో కేసీఆర్, ఆంధ్రప్రదేశ్‌లో మొన్నటి వరకు బాబు ఏమి చేశారు? రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతూ ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను లాక్కొని, నోళ్ళు నొక్కే దుశ్చర్యకు పాల్పడ్డారు. ఇప్పుడా సెగ వారికి తగులుతోంది.

తెలంగాణలో కాంగ్రెస్‌ను ఖతం చేస్తే ఎదురులేదనుకున్నారు కేసీఆర్. గతంలో టీడీపీ, సీపీఐ, వైసీపీ, కాంగ్రెస్, బీఎస్పీ ఎంఎల్‌ఏలను తనలో కలిపేసుకున్న కేసీఆర్, ఈ అసెంబ్లీలో ఏకంగా మూడింట రెండొంతుల మంది కాంగ్రెస్ ఎంఎల్‌ఏలను తమ పార్టీలోకి విలీనం చేసుకున్నారు. పార్లమెంటు ఎన్నికలలో తెలంగాణలో అనూహ్యంగా కాంగ్రెస్‌కు 3, బిజెపికి 4 సీట్లు రావడంతో ఖంగుతిన్నారు. ఇప్పుడు బీజేపీ నాయకత్వం టీఆర్ఎస్ పని పట్టనున్నట్లు చెబుతున్నారు. బెంగాల్‌లో కమ్యూనిస్టులు లేకుండా తిరుగులేని శక్తిగా ఎదుగుదామనుకున్న మమతా బెనర్జీకి చుక్కెదురై 18 సీట్లతో బీజేపీ పాగా వేయడంతో తాను తీసుకున్న గోతిలో తానే పడినట్లుగా పరిస్థితులు తారుమారయ్యాయి.

చంద్రబాబు కూడా ఏపీలో పార్టీ పిరాయింపులకు పెద్ద పీట వేయడంతో ఆయన కూర్చున్న కొమ్మను ఆయనే నరుక్కున్నట్లు అయింది. ఆయన అధికారంలో ఉండగా వైసీపీకి చెందిన 23 మంది ఎంఎల్‌ఏలు, ముగ్గురు ఎంపీలను టీడీపీలో చేర్చుకొని కొందరికి మంత్రిపదవులు కట్టబెట్టారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫిరాయింపుల దెబ్బతిన్న జగన్ తాను అధికారంలోకి వచ్చాక ఫిరాయింపులను ప్రోత్సహించనని ప్రకటించడం ఆహ్వానించదగిన పరిణామం. కానీ ఏపీ అసెంబ్లీలో ఒక్క సీటు కూడా గెలుచుకోని బీజేపీ అక్కడ ఫిరాయింపు ప్రక్రియ ద్వారా బలోపేతమయ్యేందుకు పావులు కదుపుతోందని చెబుతున్నారు. వామపక్షాలు మినహాయిస్తే పార్టీల ఫిరాయింపులు నిత్యకృత్యమైనాయి.

టీడీపీ రాజ్యసభ సభ్యులు నలుగురు బీజేపీలోకి మారడం సిగ్గుచేటు. 15 రోజుల క్రితమే ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రజా ప్రతినిధులు పార్టీ మారినప్పుడు విధిగా అదే రోజు వారి పదవి కోల్పోయే చట్టముండాలని అభిలషించారు. ఎన్‌డిఏలో భాగస్వామిగా ఉన్న జనతాదళ్(యు) పక్ష నాయకుడు, రాజ్యసభ ఎంపి శరద్‌యాదవ్ ఆ పార్టీని వీడిన కొద్ది రోజులకే రాజ్యసభ చైర్మన్‌గా ఉన్న వెంకయ్య ఆయన సభ్యత్వాన్ని రద్దు చేశారు. దేశమంతటా ఫిరాయింపులు తామరతంపరగా జరుగుతున్న సమయంలో అత్యంత వేగంగా తీసుకున్న ఈ చర్య ద్వారా వెంకయ్య అందరినీ ఆశ్చర్య చకితులను చేశారు. కానీ టీడీపీ రాజ్యసభ సభ్యుల వ్యవహారంలో వెంకయ్య పాత్ర దేశాన్ని నిర్ఘ

ఆధార్ బిల్లు సుప్రీం తీర్పును అధిగమించడమే..

రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఆధార్ బిల్లు సుప్రీం కోర్టు తీర్పును ఉల్లంఘించడమే అవుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి అన్నారు. సోమవారం రాజ్యసభలో ఆధార్ బిల్లుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ''2018 సెప్టెంబర్‌లో ఆధార్ చట్టంలోని సెక్షన్ 57ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఆధార్ డేటాను ప్రైవేటు సంస్థలతో పంచుకోవడాన్ని రాజ్యాంగ విరుద్ధమని, వ్యక్తుల గోప్యతకు భంగమని స్పష్టం చేసింది. టెలికాం, ఈ- కామర్స్ కంపెనీలు ఆధార్ డేటాను వినియోగించుకునేందుకు అభ్యర్థన చేయజాలవని పేర్కొంది.'' అని విజయసాయిరెడ్డి తెలిపారు. అలాగే డేటా ప్రొటెక్షన్ యాక్ట్ తొలుత ప్రవేశపెట్టాలని, తదుపరి ఆధార్ చట్టాన్ని సవరించాలని సుప్రీం కోర్టు చెప్పిందని విజయసాయిరెడ్డి గుర్తు చేశారు.

డెంటల్ కౌన్సిల్‌లో రాష్ట్రాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

సెంట్రల్ డెంటల్ కౌన్సిల్‌లో అన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కేంద్రాన్ని వైఎస్సార్‌సీపీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి కోరారు. డెంటల్ కౌన్సిల్ బిల్లుపై సోమవారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి రాష్ట్రం విభిన్న సమస్యలు కలిగి ఉన్నందున ప్రాతినిధ్యం తప్పనిసరని పేర్కొన్నారు. బిల్లుకు మద్దతు పలుకుతున్నట్టు తెలిపారు.

పార్లమెంట్ ఆవరణలో వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

లోక్‌సభ స్పీకర్‌కు ఎంపీ బాలశౌరి వినతి

సాక్షి, న్యూఢిల్లీ: దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని పార్లమెంట్ ఆవరణలో ఏర్పాటు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను వైఎస్సార్‌సీపీ ఎంపీ వల్లభనేని బాలశౌరి కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన లోక్‌సభలో స్పీకర్‌ను ఆయన చాంబర్‌లో కలిసి వినతి పత్రం ఇచ్చారు. రాజకీయాల్లోకి రాకముందే ప్రజాసేవలో నిమగ్నమై.. రూపాయి డాక్టర్‌గా సేవలందించిన వైఎస్సార్.. అనంతరం రెండు సార్లు ఆంధ్రప్రదేశ్ సీఎంగా ప్రజారంజక పాలన అందించారని గుర్తుచేశారు. వైఎస్సార్ పథకాలను దేశవ్యాప్తంగా పలు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ మహనీయ విగ్రహాన్ని పార్లమెంటులో ప్రతిష్టించి ఆయనకు సముచిత గౌరవం కల్పించాలని విన్నవించారు.

ఈఎస్ఐ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత

లోక్‌సభలో వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రశ్నకు కేంద్రం జవాబు

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ఈఎస్ఐ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది కొరత ఉందని కేంద్రం తెలిపింది. లోక్‌సభలో సోమవారం వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అడిగిన రాతపూర్వక ప్రశ్నకు కేంద్ర కార్మిక మంత్రి సంతోష్‌కుమార్ గంగ్వార్ జవాబిస్తూ.. ఏపీలోని విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, ఆదోని ఈఎస్ఐ ఆసుపత్రుల్లో 109 వైద్య సిబ్బంది పోస్టులకుగాను 26 ఖాళీలు ఉన్నాయని, అలాగే పారా మెడికల్ సిబ్బంది పోస్టులు 335 ఖాళీ ఉన్నాయని తెలిపారు. తెలంగాణలోని నాచారం, నిజామాబాద్, ఆర్.కె.పురం, సనత్‌నగర్, సిర్పూర్ కాగజ్‌నగర్, వరంగల్ ఈఎస్ఐ ఆస్పత్రుల్లో 357 వైద్య సిబ్బంది పోస్టులకుగాను 118 ఖాళీలు ఉన్నాయని, అలాగే 892 పారామెడికల్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. కాగా, కాకినాడలో ట్రిపుల్ ఐటీ విద్యా సంస్థ ఈ విద్యా సంవత్సరమే తరగతులు ప్రారంభించడానికి వీలుగా తాత్కాలిక వసతి అందుబాటులో ఉందని, అందువల్ల తరగతుల ప్రారంభానికి వీలుగా ఉత్తర్వులు జారీచేయాలని కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి రమేష్ పోఖ్రియాల్‌ను కోరారు.

బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం

వైఎస్సార్‌సీపీ ఎంపీ రఘురామ కృష్ణంరాజు

సాక్షి, న్యూఢిల్లీ: కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని వైఎస్సార్‌సీపీ ఎంపీ కనుమూరు రఘురామ కృష్ణంరాజు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం తక్షణమే పోలవరం ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌పై సోమవారం లోక్‌సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ''కేంద్ర బడ్జెట్‌లో మాకు అన్యాయం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇది బాధాకరం. ఏపీ ప్రజలు చాలా ఆశలు పెట్టుకున్నారు. ఏపీ విభజన సమయంలో ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలిపోయాయి. బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ ప్రస్తావనే లేదు. విభజిత రాష్ట్రంగా, రాజధాని కూడా లేని రాష్ట్రంగా ఉన్నందున ప్రత్యేక శ్రద్ధ కనపరచాల్సిన అవసరం ఉంది. పారిశ్రామిక రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వాల్సి ఉంది. పన్నుల మినహాయింపు ఇవ్వాల్సిన అవసరముంది. ఇవన్నీ చట్టంలో పొందుపరచలేదు. కానీ ఏపీకి ఉపశమనం కలిగించేలా బడ్జెట్‌లో ఈ హామీలను ప్రస్తావించాల్సింది. గతంలో వెనుకబడిన జిల్లాలకు రూ.350 కోట్లు ఇచ్చి వెనక్కి తీసుకున్నారు. గత ప్రభుత్వం వినియోగపత్రాలు ఇవ్వలేదని కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది' అని పేర్కొన్నారు.

12,671 గ్రామ సచివాలయాలు

- శాఖలవారీగా నియామకానికి చర్యలు ఆరంభం
- 2,000 మంది జనాభాకు ఒకటి చొప్పున గ్రామ సచివాలయాల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం
- గ్రామ కార్యదర్శితో కలిపి ప్రతి చోటా 11 మంది ఉద్యోగుల నియామకం
- వివిధ శాఖల ఉన్నతాధికారులు, కలెక్టర్లకు పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి ద్వివేది లేఖ

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా 12,671 గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసేందుకు పంచాయితీరాజ్ శాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. గ్రామ సచివాలయాల ఉద్యోగుల నియామకాల కోసం చర్యలు చేపట్టాలని సూచిస్తూ వివిధ శాఖల ముఖ్యకార్యదర్శులు, 13 జిల్లాల కలెక్టర్లకు పంచాయితీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేదీ సోమవారం లేఖలు రాశారు. జిల్లాలవారీగా గ్రామ సచివాలయాల సంఖ్య, ఉద్యోగుల వివరాలను శాఖలవారీగా తెలియజేస్తూ అందుకు అనుగుణంగా నియామక ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా అక్టోబరు 2వతేదీ నాటికి గ్రామ సచివాలయాల వ్యవస్థ అమలులోకి వచ్చేలా చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో అవినీతికి ఏమాత్రం తావులేకుండా, పథకాల ప్రయోజనాన్ని లబ్ధిదారులకు వేగంగా చేరవేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తాను ప్రమాణస్వీకారం చేసిన రోజే గ్రామ సచివాలయాల ఏర్పాటుపై ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ప్రతి గ్రామ సచివాలయంలో పది మంది చొప్పున కొత్తగా ఉద్యోగులను నియమిస్తామన్నారు. వీరిని పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులుగానే గుర్తిస్తామని భరోసా ఇచ్చారు.

సీఎం ఆదేశాల మేరకు ప్రణాళిక సిద్ధం

గ్రామీణ ప్రాంతాల్లోని మొత్తం 13,065 గ్రామ పంచాయితీలను పంచాయితీరాజ్ శాఖ 12,671 గ్రామ సచివాలయాలుగా వర్గీకరించింది. తొలుత 9,480 గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేయాలని భావించినా ప్రతి రెండు వేల మంది జనాభాకు ఒక గ్రామ సచివాలయం చొప్పున ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో వీటిని 12,671కి పెంచుతూ అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు.

ప్రతి గ్రామ సచివాలయంలో 11 మంది ఉద్యోగులు

ఒక్కో గ్రామ సచివాలయంలో పంచాయితీ కార్యదర్శి ఆధ్వర్యంలో మొత్తం 11 మంది చొప్పున ఉద్యోగులు పనిచేసేలా ప్రణాళిక రూపొందించారు. పట్టణ ప్రాంతాలకు దగ్గరగా ఉండే చోట మరికొంత మందిని అదనంగా నియమించే అవకాశం ఉందని పంచాయితీరాజ్‌శాఖ అధికారులు పేర్కొంటున్నారు. గ్రామ సచివాలయాల్లో పనిచేసే వివిధ రకాల ఉద్యోగుల పర్యవేక్షణ బాధ్యతలు పంచాయితీరాజ్, రెవెన్యూ, వైద్యారోగ్య, పశుసంవర్ధక, మహిళా శిశు సంక్షేమం, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, వ్యవసాయం, ఉద్యానవన, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల పరిధిలో ఉంటాయి.

గ్రామ సచివాలయాల ఉద్యోగుల హోదా, విధులు

	ఉద్యోగి హోదా	విధులు	పర్యవేక్షణ శాఖ
1.	పంచాయతీ కార్యదర్శి	గ్రామ సచివాలయ కన్వీనర్, పన్నులు వసూలు, పారిశుద్ధ్యం, సంక్షేమ కార్యక్రమాలు	పంచాయతీరాజ్ శాఖ
2.	వీఆర్వో	భూముల పర్యవేక్షణ వ్యవహారాలు, పౌరసరఫరాలు	రెవిన్యూ శాఖ
3.	సర్వే అసిస్టెంట్	భూముల సర్వే	రెవిన్యూ (సర్వే)
4.	ఏఎన్ఎం	గ్రామ ప్రజల ఆరోగ్య పర్యవేక్షణ	వైద్య ఆరోగ్య శాఖ
5.	వెటర్నరీ లేదా ఫిషరీస్ అసిస్టెంట్	పశు వైద్యం, పాడి, మత్స్య శాఖ కార్యక్రమాలు	పశుసంవర్ధక శాఖ
6.	మహిళల రక్షణ ఉద్యోగి	మహిళా పోలీసు, మహిళా కౌన్సెలింగ్, మహిళల రక్షణ	మహిళా శిశు సంక్షేమ శాఖ
7.	ఇంజనీరింగ్ అసిస్టెంట్	మంచినీటి సరఫరా, ఇతర ఇంజనీరింగ్ పనులు	పంచాయతీరాజ్ ఇంజనీరింగ్
8.	ఎలక్ట్రికల్ అసిస్టెంట్	విద్యుత్ సరఫరా, వీధి దీపాల పర్యవేక్షణ, విద్యుత్ కనక్షన్లు ఇవ్వడం	పంచాయతీరాజ్ శాఖ
9.	అగ్రి, హార్టికల్చర్ ఎంపీఈవోలు	వ్యవసాయ సూచనలు, ఉత్పత్తి, మరియు మార్కెటింగ్	అగ్రికల్చర్, హార్టికల్చర్
10.	డిజిటల్ అసిస్టెంట్	గ్రామ సచివాలయంలో సింగిల్ విండో సిస్టమ్ పర్యవేక్షణ,	పంచాయతీరాజ్
11.	వెల్ఫేర్ అసిస్టెంట్	పింఛన్ల పంపిణీ, పొదుపు సంఘాలు, ఇతర అన్ని సంక్షేమ కార్యక్రమాలు, ఇళ్ల నిర్మాణం	సాంఘికసంక్షేమ, గిరిజన శాఖలు

ఇతర కీలకాంశాలు

- గ్రామ సచివాలయాల్లో నియమించే వారిని పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులుగానే పరిగణిస్తారు. ఉద్యోగంలో నియమించిన మొదటి రెండేళ్ల పాటు ప్రొబేషనరీగా ఉంచి గౌరవ వేతనం అందజేస్తారు.
- కేవలం సంబంధిత శాఖ వ్యవహారాలకే పరిమితం కాకుండా గ్రామ సచివాలయ పరిధిలో ఏ పని అప్పగించినా చేయడానికి సిద్ధంగా ఉండాలి.
- గ్రామ సచివాలయాల సిబ్బందిని జిల్లా ఎంపిక కమిటీ ద్వారా నియమిస్తారు. వీరికి సంబంధిత శాఖలు తగిన విధంగా ప్రత్యేక శిక్షణ ఇస్తాయి.
- గ్రామ సచివాలయాల్లో పనిచేసే సిబ్బంది పర్యవేక్షణకు సంబంధిత శాఖలు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసుకోవాలి.

జిల్లాలవారీగా గ్రామ సచివాలయాల సంఖ్య

జిల్లా	గ్రామ పంచాయతీలు	కొత్తగా ఏర్పాటయ్యే గ్రామ సచివాలయాలు
అనంతపురం	1029	1196
చిత్తూరు	1372	1096
తూర్పు గోదావరి	1072	1330
గుంటూరు	1031	1053
కృష్ణా	980	933
కర్నూలు	909	953
ఎస్పీఎస్ఆర్ నెల్లూరు	940	703
ప్రకాశం	1038	919
శ్రీకాకుళం	1148	1253
విశాఖపట్నం	925	807
విజయనగరం	921	726
పశ్చిమ గోదావరి	909	1036
వైఎస్సార్	791	666
మొత్తం	13065	12671

మహానేత అడుగు జాడల్లోనే వైఎస్ జగన్ పాలన

- ఏపీ భవన్‌లో వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఎంపీలు
- పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నివాళి
- వైఎస్సార్‌కు శ్రద్ధాంజలి ఘటించిన తెలంగాణ నేతలు

సాక్షి, న్యూఢిల్లీ/హైదరాబాద్/అమరావతి/విజయవాడ సిటీ: ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అడుగు జాడల్లోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తారని వైఎస్సార్‌సీపీ ఎంపీలు విశ్వాసం వ్యక్తం చేశారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో ఎంపీలు పాల్గొన్నారు. పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి, లోక్‌సభాపక్ష నేత మిథున్‌రెడ్డి కేక్ కట్ చేశారు. తొలుత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విజయసాయిరెడ్డి మాటాడుతూ.. రైతే దేశానికి వెన్నెముక అని బలంగా నమ్మి రైతు సంక్షేమానికి, పారిశ్రామిక, సేవా రంగాల అభివృద్ధికి వైఎస్సార్ ఎనలేని కృషి చేశారన్నారు. ప్రతి గింజ మీద దాన్ని తినే వారి పేరు రాసి ఉంటుందని చెప్పినట్టుగానే.. రాష్ట్రంలో రైతు పండించే ప్రతి గింజ మీద ఆ రైతు పేరుతోపాటు వైఎస్సార్ పేరు కూడా ఉంటుందన్నారు. ఆ స్థాయిలో రైతుల సంక్షేమం, అభ్యున్నతి కోసం ఆయన కృషి చేశారని గుర్తు చేశారు. వైఎస్సార్ రక్తం పంచుకుని పుట్టిన ఆయన తనయుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తండ్రి అడుగు జాడల్లోనే పనిచేస్తారని, వైఎస్సార్ ప్రవేశపెట్టిన అన్ని పథకాలను అమలు చేస్తారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలోనే నంబర్-1గా నిలుపుతారని అన్నారు. ఎంపీ వంగా గీత మాట్లాడుతూ.. రైతులతో మహానేతకు విడదీయలేని బంధం ఉందన్నారు. రైతుల గుండెల్లో ఆయన చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఆయన అడుగుజాడల్లోనే నడుస్తూ తామంతా రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీ మార్గాని భరత్ అన్నారు. ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బాలశౌరి, మాంగుట శ్రీనివాసులురెడ్డి, రఘురామకృష్ణంరాజు, రెడ్డెప్ప, నందిగం సురేష్, గొడ్డేటి మాధవి, దుర్గాప్రసాద్, తలారి రంగయ్య పాల్గొన్నారు.

ఢిల్లీ ఏపీ భవన్‌లో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న ఎంపీ విజయసాయిరెడ్డి. చిత్రంలో వైఎస్సార్‌సీపీ ఎంపీలు, నేతలు

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..

వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని విజయవాడలోని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంక్షేమ రాజ్యాన్ని తీసుకొచ్చిన మహనీయుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. వైఎస్సార్ విగ్రహానికి మంత్రి వెలంపల్లి, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైఎస్సార్ టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ్‌రెడ్డి, మాజీ మేయర్ రత్నబిందు, పార్టీ అధికార ప్రతినిధి ఎన్.పద్మజ, మాజీ కార్పొరేటర్లు జె.దామోదరరావు, చోడిశెట్టి సుజాత, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు అడపా శేషు, జానారెడ్డి, మైలవరపు దుర్గారావు, అదనపు కార్యదర్శి తోట శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి అరుణ్, యువజన విభాగం రాష్ట్ర నేత రామిరెడ్డి పాల్గొన్నారు.

విజయవాడలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మంత్రి వెలంపల్లి, ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితర నేతలు

తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో..

పదిమందికీ పట్టెడన్నం పెట్టే రైతులు చల్లగా జీవించాలని కలలుగన్న మనసున్న మహారాజు వైఎస్ రాజశేఖరరెడ్డి అని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. రాజశేఖరరెడ్డి 70వ జయంతి సందర్భంగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రాజకీయాలను హుందాగా నడిపిన గొప్ప నేత రాజన్న అని, భ్రష్టుపట్టిన నేటి రాజకీయాలను సమూలంగా మార్చేందుకు జగన్‌మోహన్‌రెడ్డిని మనకు అప్పగించి వెళ్లిపోయారన్నారు.

తెలంగాణ నేతల నివాళి

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డికి వైఎస్సార్‌సీపీ తెలంగాణ నేతలు ఘనంగా నివాళులర్పించారు. సోమవారం లోటస్‌పాండ్‌లోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కేక్ కట్ చేసి రక్తదాన శిబిరం నిర్వహించారు. అంధులకు చెస్ కిట్లను పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ తెలంగాణ అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సీఎంగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గడపకూ, గుండెకూ చేరినందున వైఎస్సార్ పేరు చిరస్థాయిగా తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ప్రవుల్లారెడ్డి, జె.మహేందర్‌రెడ్డి, నగర అధ్యక్షుడు బొడ్డు సాయినాథ్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షులు కె.అమృతాసాగర్, సేవాదళ్ విభాగం నేత బండారు వెంకటరమణ, ఎస్సీసెల్ అధ్యక్షుడు ఎన్.రవికుమార్ పాల్గొన్నారు.

విత్తనాలివ్వకుండా రైతు దినోత్సవమా?

ప్రతిపక్ష నేత చంద్రబాబు

సాక్షి, అమరావతి: రైతులకు విత్తనాలు ఇవ్వకుండానే ప్రభుత్వం రైతు దినోత్సవం జరపడం హాస్యాస్పదంగా ఉందని ప్రతిపక్ష నేత చంద్రబాబు విమర్శించారు. గుంటూరులోని టీడీపీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. రాజన్న రాజ్యం తెస్తామని చెప్పి రైతు వ్యతిరేక రాజ్యం చేశారని ఆరోపించారు. పోలవరం పనులపై దుష్ప్రచారం చేస్తున్నారని, రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే పనులు ఆలస్యమయ్యాయని ఆరోపించారు. నాలుగేళ్లలో 70 శాతం పనులు పూర్తిచేస్తే తమను విమర్శిస్తున్నారన్నారు. తన ప్రభుత్వంలో జరిగిన పనులన్నీ ప్రజా ప్రయోజనం కోసమే చేశామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును తాము ఏడాదికి పూర్తి చేయాలని టార్గెట్ పెడితే సీఎం జగన్ దాన్ని మూడేళ్లకు పెంచారని విమర్శించారు. పింఛన్ మూడు వేలు చేస్తానని చెప్పి రూ.250 మాత్రమే ఇచ్చి వృద్ధులను మోసం చేశారని ఆరోపించారు.

'కోనేరు కమిటీ సిఫార్సులను అమలు చేయండి'

సాక్షి, అమరావతి: వైఎస్సార్ జయంతి సందర్భంగా కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను నూతన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘ నాయకులు సోమవారం ఆయా జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించారు. భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ చేసి రాష్ట్రంలో దళితుల ఆత్మగౌరవాన్ని నిలపాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎంఎల్‌సీ జల్లి విల్సన్ కోరారు. ఈ మేరకు వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి కె.వెంకటకృష్ణకు అందజేశారు.

మాట తప్పని మహనీయుడు

ఆంధ్రప్రదేశ్ గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్

సాక్షి,అమరావతి: మాట తప్పని..మడమ తిప్పని రాజకీయ నేత దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఆంధ్రప్రదేశ్ గోపాల మిత్ర సర్వీస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కె.వెంకటేశులు, రాష్ట్ర అధ్యక్షుడు సారికి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కె.వీరభద్రయ్య అన్నారు. సోమవారం తాడేపల్లిలోని తెలుగు తల్లి విగ్రహం సమీపంలో ఆంధ్రప్రదేశ్ గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశులు మాట్లాడుతూ.. మహానేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా తన పాలనను దేశానికే ఆదర్శంగా నిలిపారని, తండ్రి ఆదర్శాలను తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమే అధిగమించగలరని చెప్పారు. గోపాలమిత్ర సమస్యలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నామని అన్నారు. మహిళా అధ్యక్షురాలు పి.నాగమణి, కె.వెంకటరమణ పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం

వైభవంగా వైఎస్సార్ 70వ జయంతి వేడుకలు

గుంటూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి, ఎమ్మెల్యే ముస్తఫా, నాయకులు లేళ్ల అప్పిరెడ్డి, పాదర్తి, మోదుగుల, ఏసురత్నం తదితరులు

- నివాళులర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు
- ఉత్తమ రైతులకు సన్మానాలు
- రైతులకు రుణాలు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, విత్తనాల పంపిణీ

సాక్షి, అమరావతి/సాక్షి, నెట్‌వర్క్: దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 70వ జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లోనూ, దేశ, విదేశాల్లోనూ సోమవారం ఘనంగా జరిగాయి. ఏపీ ప్రభుత్వం వైఎస్సార్ జయంతిని 'వైఎస్సార్ రైతు దినోత్సవం'గా ప్రకటించిన సంగతి తెలిసిందే. వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగులోని కన్నెలూరులో సోమవారం జరిగిన రైతు దినోత్సవం ప్రధాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. రైతులు, పేదలు, వృద్ధులు, విద్యార్థులు, మహిళలు, తదితర వర్గాలకు లబ్ధి చేకూర్చే నవరత్నాలకు కడప గడప నుంచే శ్రీకారం చుడుతున్నట్టు ప్రకటించారు. రాష్ట్రంలో ఊరూవాడా అనే తేడా లేకుండా ప్రజలు వైఎస్సార్‌ను స్మరించుకుంటూ, ఆయన ప్రవేశపెట్టిన పథకాలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించాయి. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆయా నియోజకవర్గాల వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తలు, జిల్లా ముఖ్య నేతలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విజయవాడలో రాష్ట్ర పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తన క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు.

సర్వేపల్లి నియోజకవర్గంలో ఎడ్లబండిపై ఎమ్మెల్యే కాకాణి తదితరులు

రైతుల కష్టాలకు టీడీపీ విధానాలే కారణం: చంద్రబోస్

రైతుల కష్టాలకు గత టీడీపీ ప్రభుత్వ విధానాలే కారణమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖా మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ ధ్వజమెత్తారు. పశ్చిమ గోదావరి జిల్లా మార్టేరులోని వరి పరిశోధన కేంద్రంలో రైతు దినోత్సవ సభలో ఆయన మాట్లాడారు. మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, కలెక్టర్ ముత్యాలరాజు, తదితరులు పాల్గొన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో 19 నియోజకవర్గాల పరిధిలో రైతు దినోత్సవం సందడిగా సాగింది. అమలాపురంలో మంత్రి పినిపే విశ్వరూప్ కార్యక్రమాలను ప్రారంభించారు. మచిలీపట్నం జెడ్పీ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి పేర్ని నాని పాల్గొన్నారు.

రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షం: మంత్రి బాలినేని

రైతులకు స్ప్రింక్లర్లను అందజేస్తున్న మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి

రైతుల లోగిళ్లు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒంగోలు పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన రైతు దినోత్సవ సభలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ పోలా భాస్కర్‌తోపాటు జిల్లా అధికారులు పాల

బెంగళూరులో హోటల్ నుంచి వెళ్లిపోతున్న జేడీఎస్ ఎమ్మెల్యేలు

మంత్రులంతా రాజీనామా

- అసంతృప్త ఎమ్మెల్యేలను బుజ్జగించేందుకు పదవీ త్యాగం
- కర్ణాటకలో కాంగ్రెస్-జేడీఎస్ ప్రభుత్వం చివరి అస్త్రం
- 21 మంది కాంగ్రెస్, 9 మంది జేడీఎస్ మంత్రుల రాజీనామా
- వీలైనంత త్వరగా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ
- రెబెల్స్ రాజీనామాలు ఆమోదించవద్దని స్పీకర్‌కు కాంగ్రెస్ వినతి
- ప్రభుత్వానికి ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేల షాక్.. బీజేపీకి మద్దతు

సాక్షి, బెంగళూరు/న్యూఢిల్లీ

కర్ణాటకం రోజుకో మలుపు తిరుగుతూ మరింత ఉత్కంఠ రేపుతోంది. అధికారాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్-జేడీఎస్ కూటమి, ఎలాగైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బీజేపీ సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్-జేడీఎస్ ముఖ్యనేతలు సోమవారం చివరి అస్త్రాన్ని ప్రయోగించారు. అసంతృప్త నేతలకు మంత్రి పదవులు ఇచ్చేందుకు వీలుగా కాంగ్రెస్ నుంచి 21 మంది మంత్రులు, జేడీఎస్‌కు చెందిన 9 మంది మంత్రులు తమ పదవులకు రాజీనామా సమర్పించారు. మరోవైపు ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేలు తమ మంత్రి పదవులకు రాజీనామా చేసి బీజేపీకి మద్దతు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కర్ణాటకం మరింత రంజుగా మారింది. కర్ణాటక డిప్యూటీ సీఎం పరమేశ్వర ఇంట్లో సమావేశమైన కాంగ్రెస్ నేతలు, జేడీఎస్ ప్రతినిధులు ఈ మేరకు చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా పరమేశ్వరతో సమావేశమైన సీఎం కుమారస్వామి రాష్ట్ర రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. మంత్రుల రాజీనామా నేపథ్యంలో వీలైనంత త్వరగా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపడతామని అధికారిక వర్గాలు తెలిపాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం మొత్తం 34 మంత్రి పదవులకు గానూ కాంగ్రెస్ 22, జేడీఎస్ 12 మంత్రి పదవులను తీసుకునేలా ఇరుపార్టీల మధ్య అంగీకారం కుదిరింది. అయితే తమకు న్యాయం జరగలేదంటూ 13 మంది అసంతృప్త ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా సమర్పించారు. కాగా, ఈ రాజీనామాలను ఆమోదించవద్దని కాంగ్రెస్ న్యాయవిభాగం స్పీకర్ రమేశ్‌కుమార్‌ను కోరింది. ఈ ఎమ్మెల్యేలు నియమ నిబంధనల మేరకు, స్వచ్ఛందంగా రాజీనామాలు సమర్పించలేదని స్పష్టం చేసింది.

ఇద్దరు మంత్రుల రాజీనామా

కర్ణాటకలో ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న అధికార కూటమికి మరో షాక్ తగిలింది. ఇటీవల కుమారస్వామి కేబినెట్‌లో మంత్రులుగా నియమితులైన స్వతంత్ర ఎమ్మెల్యేలు హెచ్.నగేశ్, ఆర్.శంకర్‌లు తమ మంత్రి పదవులకు రాజీనామా సమర్పించారు. సోమవారం ఉదయం బెంగళూరులోని రాజ్‌భవన్‌కు చేరుకున్న నగేశ్, గవర్నర్ వజూభాయ్‌వాలాకు తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. సీఎం కుమారస్వామి నేతృత్వంలోని జేడీఎస్-కాంగ్రెస్ ప్రభుత్వానికి తాను మద్దతును ఉపసంహరించుకుంటున్నట్లు నగేశ్ లేఖలో తెలిపారు. ఒకవేళ గవర్నర్ బీజేపీని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానిస్తే తాను మద్దతు ఇస్తానని స్పష్టం చేశారు. అలాగే మంత్రి ఆర్.శంకర్ కూడా ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. అనంతరం బీజేపీకి బహిరంగంగా మద్దతు పలికారు. మరోవైపు తన సమస్యలను పరిష్కరించకుంటే అధికార కూటమిని వీడుతానని మంత్రి రహీమ్ మహమూద్ ఖాన్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ తనను అవమానించిందనీ, అందుకే త్వరలో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరుతానని బహిష్కృత ఎమ్మెల్యే రోషన్ బేగ్ ప్రకటించారు. మంగళవారం జరిగే సీఎల్పీ భేటీని తాను బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు.

తుది నిర్ణయం అధిష్టానానికే

పార్టీ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా కాంగ్రెస్ మంత్రులంతా రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. 'సోమవారం మేం మంత్రులతో భేటీ అయ్యాం. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ మంత్రులు తమ పదవులకు రాజీనామాలు సమర్పించారు. కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై తుది నిర్ణయాన్ని పార్టీ అధిష్టానానికి వదిలిపెట్టారు. కర్ణాటక ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు ప్రయత్నిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక బీజేపీని నిలువరించేందుకు మంత్రులు చేసిన త్యాగాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. బీజేపీ ఇప్పటికే ఐదుసార్లు మా ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నించి విఫలమైంది' అని వేణుగోపాల్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే పదవులకు రాజీనామాలు చేసిన నేతలు తిరిగివస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ విషయమై కాంగ్రెస్ నేత, మాజీ సీఎం సిద్దరామయ్య మాట్లాడుతూ.. 'పార్టీపై మాకు పూర్తి విశ్వాసముంది. కేబినెట్ పునర్వ్యవస్థీకరణ విషయంలో కాంగ్రెస్ అధిష్టానికి పూర్తి స్వేచ్ఛనిచ్చాం. కాంగ్రెస్ మంత్రులు శివనదా పాటిల్, ఆర్వీ దేశ్‌పాండేలు వ్యక్తిగత కారణాలతో ఈ సమావేశానికి హాజరుకాకపోయినా రాజీనామాకు తమ సమ్మతిని తెలియజేశారు. సామాజిక న్యాయం, ప్రాంతం, అర్హతల ఆధారంగా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఉంటుంది' అని తెలిపారు.

నేను దేనికీ భయపడను: కుమారస్వామి

కర్ణాటకలో రాజకీయ సంక్షోభంపై సీఎం కుమారస్వామి తొలిసారి నోరువిప్పారు. తాను దేనికీ భయపడబోననీ, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి తాను ఏమాత్రం ఆలోచించడం లేదని స్పష్టం చేశారు. 'ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాన్ని పరిపాలించాల్సిన బాధ్యత నాపై ఉంది. ఆ బాధ్యతను నెరవేర్చడంపైనే నేను దృష్టి సారించా. ఇప్పుడు జరుగుతున్న రాజకీయ పరిణామాలపై నేను దృష్టి సారించలేదు. అంత అవసరం కూడా నాకు లేదు' అని వ్యాఖ్యానించారు. కర్ణాటక గవర్నర్ వజూభాయ్ వాలా ఎమ్మెల్యేల కొనుగోళ్లను ప్రోత్సహిస్తున్నారని కర్ణాటక డిప్యూటీ సీఎం పరమేశ్వర ఆరోపించారు.

గోవాకు రెబెల్ ఎమ్మెల్యేలు

కాంగ్రెస్-జేడీఎస్‌కు చెందిన 13 మంది రెబెల్ ఎమ్మెల్యేలు సోమవారం ముంబై నుంచి గోవాకు బయలుదేరారు. 10 మంది కాంగ్రెస్, ముగ్గురు జేడీఎస్ ఎమ్మెల్యేలు గోవాకు చేరుకోనున్నట్లు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. బీజేపీ ముంబై యువమోర్చా అధ్యక్షుడు మోహిత్ వీరితో ఉన్నట్లు వెల్లడించాయి. వీరంతా గోవా శివార్లలోని ఓ రిసార్టులో బస చేస్తారని పేర్కొన్నాయి.

నేటి నుంచి బీజేపీ ఆందోళన

కర్ణాటక సీఎం కుమారస్వామి ప్రభుత్వం మైనారిటీలో పడిపోయిందనీ, ఆయన వెంటనే రాజీనామా చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది. కుమారస్వామి రాజీనామా చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నుంచి ఆందోళనలు చేపడతామని కర్ణాటక బీజేపీ చీఫ్ యడ్యూరప్ప హెచ్చరించారు.

మీడియాతో మాట్లాడుతున్న సిద్ధరామయ్య, కేసీ వేణుగోపాల్, దినేశ్ గుండూరావు

స్పీకర్ నిర్ణయమే కీలకం..

కాంగ్రెస్-జేడీఎస్ కూటమికి ఇప్పటికే 13 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరో ఇద్దరు మంత్రులు బీజేపీకి మద్దతు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కర్ణాటక అసెంబ్లీ స్పీకర్ రమేశ్ కుమార్ ఏ నిర్ణయం తీసుకుంటారన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రాజీనామాలన్నీ పద్ధతి ప్రకారం, నిర్దిష్ట నమూనాలో ఉంటే వాటిని ఆమోదించడం తప్ప స్పీకర్ మరో ప్రత్యామ్నాయం ఉండదు. అయితే, ఆమోదానికి కొంత వ్యవధి తీసుకోవడం ద్వారా ప్రభుత్వానికి ఒక అవకాశం కల్పించవచ్చు. లేదా బలపరీక్షకు సిద్ధంకావాలని సీఎం కుమారస్వామిని ఆదేశించవచ్చు. స్పీకర్ గనుక రాజీనామాలను ఆమోదిస్తే ఆ క్షణమే కుమారస్వామి సర్కారు మైనారిటీలో పడిపోతుంది. కుమార స్వామి బలపరీక్షకు ఒప్పుకోకపోతే బీజేపీ అవిశ్వాస తీర్మానాస్త్రాన్ని ప్రయోగించే అవకాశం ఉంది. అంతేకాకుండా స్పీకర్‌ను తొలగించాలని కూడా ఆ పార్టీ డిమాండు చేయవచ్చు. అదే జరిగితే సభలో బల పరీక్ష తప్పదు. ఒకవేళ స్పీకర్ నిర్ణయం సరిగా లేదని భావిస్తే ఇరు పక్షాల్లో ఎవరైనా కోర్టుకు వెళ్లే అవకాశం కూడా ఉంది.

బలాబలాలు ఇలా...

224 మంది సభ్యులున్న అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు 113 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. రాజీనామాల ముందు వరకు సంకీర్ణ ప్రభుత్వానికి 118 మంది ఎమ్మెల్యేలున్నారు. ఒకవేళ స్పీకర్ రమేశ్ కుమార్ 13 మంది రెబెల్ ఎమ్మెల్యేల రాజీనామాలను ఆమోదిస్తే అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్య 211కు తగ్గిపోతుంది. అలాగే ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ 106 అవుతుంది. అదే సమయంలో అధికార జేడీఎస్-కాంగ్రెస్ కూటమి బలం 103కు పడిపోతుంది. ఇదే జరిగితే 105 మంది ఎమ్మెల్యేల బలం ఉన్న బీజేపీ ఇద్దరు స్వతంత్రుల మద్దతు (107) తో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అస్కారముంది.

కేంద్రానికి ఎలాంటి సంబంధం లేదు: రాజ్‌నాథ్

కర్ణాటకలో జరుగుతున్న రాజకీయ పరిణామాలతో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా కాంగ్రెస్ పక్షనేత అధిర్ రంజన్ చౌదరి తొలుత మాట్లాడుతూ..'కర్ణాటక, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు బీజేపీ కుట్ర పన్నుతోంది. అందులో భాగంగానే మా ఎమ్మెల్యేలను ముంబైలోని స్టార్ హోటల్‌కు తరలించారు. ఎమ్మెల్యేలు గవర్నర్ వజూభాయ్‌వాలాను కలిసిన వెంటనే అప్పటికప్పుడు కార్లు, విమానాలు, హోటల్ సదుపాయాలు ఏర్పాటైపోయాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది. 303 మంది లోక్‌సభ ఎంపీలున్నప్పటికీ మీ కడుపు నిండలేదు. ఇప్పుడు మీ(బీజేపీ) కడుపు, ఢిల్లీ గేటు ఒకేలా కనిపిస్తున్నాయి' అని దుయ్యబట్టారు. దీంతో రాజ్‌నాథ్ స్పందిస్తూ..'కర్ణాటకలో ప్రస్తుతం ఏదైతే జరుగుతుందో, దానికి మాకు ఎలాంటి సంబంధం లేదు. మీ పార్టీలో పెద్దపెద్ద నేతలే(రాహుల్ గాంధీ, సింధియా తదితరులు) రాజీనామాలు చేస్తున్నారు. దీన్ని రాహుల్ గాంధీయే ప్రారంభించారు' అని తేల్చిచెప్పారు. దీంతో కాంగ్రెస్ నేతలు 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అనే నినాదాలున్న ప్లకార్డులతో ఆందోళనకు దిగారు. తమ ఎమ్మెల్యేలను కొనేందుకు ఎంత నగదు వెచ్చించారో చెప్పాలని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌లను కాంగ్రెస్ ట్విట్టర్‌లో డిమాండ్ చేసింది.

12 మందికి యెడ్డీ కేబినెట్‌లో చోటు!

సాక్షి ప్రతినిధి, న్యూఢిల్లీ: యడ్యూరప్ప నేతృత్వంలో త్వరలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని బీజేపీవర్గాలు తెలిపాయి. కాంగ్రెస్-జేడీఎస్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన 13 మంది ఎమ్మెల్యేలకు యడ్యూరప్ప మంత్రివర్గంలో చోటు దక్కుతుందని వెల్లడించాయి. ఈ విషయమై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ మాట్లాడుతూ..'13 మంది ఎమ్మెల్యేలు ఇప్పటికే రాజీనామా చేసినందున వారికి విప్ జారీ వర్తించదు. వీరి రాజీనామాలపై నిర్ణయాన్ని స్పీకర్ ఆలస్యం చేయగలరే తప్ప తిరస్కరించలేరు' అని స్పష్టం చేశారు. ప్రభుత్వం పడిపోకుండా ఉండేందుకు అసెంబ్లీ సమావేశాలను వాయిదావేయడం లేదా రద్దుచేసే చాన్సుందని విశ్వసనీయవర్గాలు తెలిపాయి.

యూపీలో ఘోరం

అదుపుతప్పి కాల్వలో పడిన బస్సు ● 29 మంది మృతి

ఆగ్రా: ఉత్తరప్రదేశ్‌లో సోమవారం వేకువ జామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. లక్నో నుంచి ఢిల్లీకి యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై వెళ్తున్న బస్సు అదుపు తప్పి కాల్వలో పడిపోవడంతో 29 మంది ప్రయాణికులు ప్రాణాలుకోల్పోయారు. 18 మంది గాయపడ్డారు. యూపీలోని అవధ్ డిపోకు చెందిన 'జనరథ్' బస్ లక్నో నుంచి ఢిల్లీలోని ఆనంద్‌విహార్ బస్‌స్టేషన్‌కు బయల్దేరింది. సోమవారం వేకువజామున 4 గంటలవేళ ఎత్మద్‌పూర్ సమీపంలో అదుపు తప్పిన బస్సు రైలింగ్‌ను ఢీకొట్టి పక్కనే ఉన్న నాలాలోకి దూసుకుపోయింది. ఆ సమయంలో ప్రయాణికులంతా గాఢ నిద్రలో మునిగి ఉండటం, నాలాలో సుమారు 8 అడుగుల మేర నీరు ప్రవహిస్తుండటంతో ప్రమాద తీవ్రత పెరిగింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు.. గాయపడిన ప్రయాణికులను రక్షించగలిగారు. కొన్ని మృతదేహాలు కొట్టుకుపోయాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనలో చనిపోయిన 29 మందిలో 19 మందిని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. 18 మంది క్షతగాత్రులను వెంటనే సమీప ఆస్పత్రులకు తరలించారు. పూర్తిగా నుజ్జయిన బస్సును కాల్వ నుంచి బయటకు తీసేందుకు అధికారులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. 'టూ టయర్ స్లీపర్ కోచ్ బస్సు యమునా ఎక్స్‌ప్రెస్‌వే పై నుంచి అదుపు తప్పి ఝుర్నా నాలాలో పడిపోయింది. ఈ ఘటనలో 29 మంది చనిపోగా 18 మంది గాయపడ్డారు' అని యూపీ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రధాని మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటన సమాచారం అందుకున్న వెంటనే డిప్యూటీ సీఎం దినేశ్ శర్మ ఘటనా స్థలికి చేరుకుని, సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ప్రమాద బాధితులకు అవసరమైన అన్ని రకాల సాయం తక్షణమే అందేలా చూడాలని జిల్లా కలెక్టర్‌ను సీఎం ఆదేశించారు. ఈ ఘటనకు దారితీసిన కారణాలపై దర్యాప్తు జరిపి 24 గంటల్లో నివేదిక అందజేయాలని సీఎం ఆదిత్యనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున సాయం ప్రకటించింది. నోయిడాను ఢిల్లీ శివార్లలోని ఆగ్రాతో కలిపే 165 కిలోమీటర్ల ఆరు లేన్ల ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. విశాలమైన ఈ రహదారిపై వాహనాల అతివేగం కారణంగా, ముఖ్యంగా రాత్రివేళ, వేకువజామున ఎక్కువగా సంభవిస్తున్నాయని రోడ్డు భద్రత నిపుణులు ఎప్పటి నుంచో హెచ్చరిస్తున్నారు.

బస్సు నుంచి మృతదేహాలను బయటకు తెస్తున్న పోలీసులు

తర్వాతి టార్గెట్ రాజస్తాన్, మధ్యప్రదేశ్?

కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం కోసం మోదీ, షా వ్యూహాలు!

లోక్‌సభ ఎన్నికల్లో విజయోత్సాహంతో కర్ణాటకలో ఆపరేషన్ కమలానికి తెరతీసిన బీజేపీ తదుపరి లక్ష్యంపై ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి రాహుల్ గాంధీ రాజీనామా చేసిన నేపథ్యంలో తదుపరి పార్టీ అధ్యక్ష పదవిని దక్కించుకోవడానికి వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత పోరుని, వృద్ధ తరం, యువతరం మధ్య కాంగ్రెస్‌లో ఉన్న విభేదాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాలు తమకు అనుకూలంగా మార్చుకునే దిశగా పావులు కదుపుతున్నట్టుగా తెలుస్తోంది.

మధ్యప్రదేశ్‌లో అంతర్గత పోరు బీజేపీకి కలిసొస్తుందా ?

మొత్తం 230 అసెంబ్లీ స్థానాలున్న రాష్ట్రంలో గత ఏడాది జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధారణ ఆధిక్యానికి రెండు స్థానాల దూరంలో ఆగి, 114 సీట్లకు పరిమితమైంది. బీజేపీ 109 స్థానాలను సంపాదించింది. ఎస్పీ, బీఎస్పీ సహకారంతో ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేసినా, బీజేపీకి కూడా 109 సీట్లు ఉండటంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న ఆందోళనైతే మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌లో ఉంది. అంతేకాకుండా ముఖ్యమంత్రి కమల్‌నాథ్, మరో కీలక నాయకుడు జ్యోతిరాదిత్య సింధియా మధ్య సయోధ్య అంతగా లేదు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి సింధియా రాజీనామా చేసిన వెంటనే, ఆయనను జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షుడిని చేయాలంటూ పోస్టర్లు వెలిశాయి. ఆయన మద్దతుదారులు ముఖ్యమంత్రి కమల్‌నాథ్ పదవీ దాహంతో సీఎం కుర్చీని వదలట్లేదని విమర్శిస్తున్నారు. కమల్‌నాథ్‌పై 1984 సిక్కు అల్లర్ల కేసు, ఆదాయానికి మించిన ఆస్తులున్నాయనే ఆరోపణలు ఉండగా, కేంద్రం వీటిపై దృష్టి సారిస్తోంది.

రాజస్తాన్‌లో అంత ఈజీ కాదు

మొత్తం 200 స్థానాలున్న రాజస్తాన్‌లో కాంగ్రెస్ మేజిక్ ఫిగర్‌కు ఒక్క సీటు దూరంలో ఉండిపోయింది. 99 స్థానాలు గెలుచుకొని ఇతరుల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అటు బీజేపీకి 73 స్థానాలు రావడంతో రాజస్తాన్‌లో గెహ్లోట్ ప్రభుత్వాన్ని పడగొట్టడం ఈజీకాదు. రాజస్తాలో ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్, ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. రెండు అధికార కేంద్రాలతో ఆ రాష్ట్రంలో పరిపాలన సజావుగా సాగడం లేదు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష పదవికి వీరిద్దరి మధ్య కూడా పోరు నడుస్తోంది. ఒకవైపు అనుభవం,మరోవైపు యువరక్తం.. మధ్యప్రదేశ్, రాజస్తాన్‌లలో ఇవే పరిస్థితులు కాంగ్రెస్‌లో అంతర్గత పోరుకి తెరతీశాయి. ఈ పరిస్థితుల్ని క్యాష్ చేసుకోవడానికి బీజేపీ ప్రయత్నాలైతే చేస్తుంది కానీ రాజస్తాన్‌లో నెంబర్ గేమ్ బీజేపీకి అనుకూలంగా లేదు.

కాంగ్రెస్ ముక్త భారత్ సాధ్యమేనా?

కాంగ్రెస్ పార్టీ అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాల వారీగా బలహీనపడినప్పటికీ అది జాతీయ పార్టీ అవ్వడం వల్ల దానికి కలిగే నష్టం అంతగా ఉండదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి ఆటుపోట్లు ఎన్నింటినో కాంగ్రెస్ ఇప్పటికే చూసింది. 1967 సమయంలో కాంగ్రెస్ పార్టీ ఏకఛత్రాధిపత్యంగా దేశాన్ని ఏలింది. కానీ 1975లో అత్యవసర పరిస్థితి తర్వాత ఆ పార్టీ ప్రతిష్ట అధఃపాతాళానికి పడిపోయింది. కానీ, 1984 ఎన్నికల్లో రాజీవ్ గాంధీ నేతృత్వంలో 414 స్థానాలు సాధించి రికార్డు నెలకొల్పింది. ప్రస్తుతం మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్, పంజాబ్, కర్ణాటక రాష్ట్రాల్లో నూకేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో మాత్రమే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు అనుకూలంగా పరిస్థితులు లేకపోయినా ఆ పార్టీ పనైపోయిందని అనుకోవడానికి వీల్లేదు.

పట్టాలపైకి ప్రైవేట్ రైలు

న్యూఢిల్లీ: ఢిల్లీ -లక్నో మార్గంలో మొట్టమొదటి ప్రైవేట్ రైలును నడిపేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది. త్వరలోనే ఈ మార్గంలో తేజస్ ఎక్స్‌ప్రెస్‌తోపాటు మరో రైలును పట్టాలెక్కించనుంది. ప్రైవేటీకరణకు ప్రభుత్వం చేస్తున్న యత్నాలపై రైల్వే ఉద్యోగసంఘాల వ్యతిరేకతను పట్టించుకోకుండా 100 రోజుల ఎజెండాను అమలు చేసేందుకు రైల్వే శాఖ సన్నద్ధమైందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ -లక్నో తేజస్ ఎక్స్‌ప్రెస్ ప్రైవేటీకరణ యోచనను రైల్వే శాఖ 2016లోనే ప్రకటించింది. కానీ, ఇందుకు సంబంధించిన టైం టేబుల్‌ను తాజాగా విడుదల చేసింది. పట్టాలెక్కడానికి సిద్ధంగా ఉన్న ఈ రైలు ప్రస్తుతం యూపీలోని ఆనంద్‌నగర్ రైల్వే స్టేషన్‌లో ఉంది. ప్రైవేట్ ఆపరేటర్ల నుంచి టెండర్లను ఆహ్వానించి త్వరలోనే వారికి అప్పగించనుంది.

'న్యూస్‌ప్రింట్‌పై 10% సుంకం ఎత్తివేయండి'

న్యూఢిల్లీ: న్యూస్ ప్రింట్ (వార్తా పత్రికలు, మేగజీన్లు ముద్రించేందుకు అవసరమైన కాగితం) దిగుమతులపై 10 శాతం సుంకం విధిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుని, పత్రికలను ఆదుకోవాలని భారత వార్తాపత్రికల సంఘం (ఐఎన్ఎస్) కేంద్రాన్ని అభ్యర్థించింది. ప్రకటనల ఆదాయం తక్కువగా ఉండటం, పెరిగిన ముడి సరుకుల ధరలు, డిజిటల్ మీడియా ప్రభావం తదితరాల కారణంగా వార్తాపత్రికలు ఆర్థిక కష్టాల్లో ఉన్నాయనీ, న్యూస్‌ప్రింట్ దిగుమతులపై 10 శాతం సుంకం విధించడంతో చిన్న, మధ్యస్థాయి పత్రికలు తీవ్ర కష్టాల్లోకి జారుకుని మూతపడతాయని ఐఎన్ఎస్ ఆందోళన వ్యక్తం చేసింది.

ఆదాయపు పన్ను లెక్కింపులో తప్పులు: కాగ్

న్యూఢిల్లీ: వినోదం, క్రీడలు, అమ్యూజ్‌మెంట్ పార్కుల రంగంలోని కంపెనీలు చెల్లించాల్సిన పన్నులను లెక్కించడంలో ఆదాయపు పన్ను విభాగం పలు తప్పులు చేసిందని కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) ఓ నివేదికలో తెలిపింది. ఈ తప్పుల కారణంగా ప్రభుత్వం రూ. 2,267.82 కోట్ల ఆదాయాన్ని నష్టపోయిందంది. 2013-14 ఆర్థిక సంవత్సరం నుంచి 2016-17 ఆర్థిక సంవత్సరం వరకు పై రంగాల్లోని వివిధ కంపెనీలు చెల్లించిన పన్నుల లెక్కలను కాగ్ పరిశీలించి, తన నివేదికను పార్లమెంటులో ప్రవేశపెట్టింది.

'మన్మోహన్ నేతృత్వంలో సీడబ్ల్యూసీ'

న్యూఢిల్లీ: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అధ్యక్షతన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) తక్షణమే భేటీ అయ్యి, కీలక నిర్ణయాలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత కరణ్ సింగ్ (88) సోమవారం అన్నారు. రాహుల్ తొలిసారి తన రాజీనామాను సమర్పించి ఆరు వారాలు గడిచిపోయాయనీ, కానీ ఇంతవరకు పార్టీ మరో ప్రత్యామ్నాయం గురించి ఆలోచించడం లేదనీ, ప్రస్తుతం పార్టీలో నెలకొన్న నైరాశ్యతను తొలగించడం తక్షణావసరమని కరణ్ సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోని పక్షంలో అనిశ్చితి ఇలాగే కొనసాగి పార్టీ కార్యకర్తలు తీవ్ర నిరాశలో మునిగిపోతారని కరణ్ సింగ్ హెచ్చరించారు.

అది దురుద్దేశాల నివేదిక

కశ్మీర్‌లో పరిస్థితిపై ఐరాస నివేదికపై భారత్ మండిపాటు

న్యూఢిల్లీ/జెనీవా: కశ్మీర్‌లో పరిస్థితిపై ఐక్యరాజ్యసమితి(ఐరాస) మానవ హక్కుల విభాగం జారీచేసిన నివేదికపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దురుద్దేశాలు, అవాస్తవాలతో కూడిన ఈ నివేదిక.. పాకిస్తాన్ నుంచి పుట్టుకొస్తున్న ఉగ్రవాదం అనే మూలాంశాన్ని విస్మరించిందని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. కశ్మీర్‌లో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించేందుకు అటు పాకిస్తాన్ లేదా ఇటు ఇండియా ఏ చర్యలూ తీసుకోలేదని ఐరాస తాజా నివేదికలో పేర్కొంది. దీనిపై విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రవీశ్ ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు.

సీమాంతర ఉగ్రవాదాన్ని విస్మరించారు..

'భారత ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారాలను ఉల్లంఘిస్తూ, కశ్మీర్‌లో మూల సమస్య అయిన సీమాతంర ఉగ్రవాదాన్ని విస్మరిస్తూ ఈ నివేదికను రూపొందించారు. పాక్ నుంచి పుట్టుకొస్తున్న ఉగ్రవాదుల వల్ల జరుగుతున్న నష్టాన్ని పట్టించుకోలేదు. ఇండియాకు, ఉగ్రవాదాన్ని ప్రభుత్వమే ప్రోత్సహించే పాకిస్తాన్‌కు మధ్య కృత్రిమ పోలిక తేవాలన్న ప్రయత్నం ఈ తాజా నివేదికలో కనిపిస్తోంది. దీనిపై ఐరాస మానవ హక్కుల కార్యాలయానికి ఇండియా తన తీవ్ర నిరసనను తెలిపింది. నివేదికను ఇలా విడుదల చేయడం వల్ల ఐరాస విశ్వసనీయత, చిత్తశుద్ధి దెబ్బతింది. భారత విధానాలు, ఆచరణలు, విలువలను విస్మరించిన ఈ నివేదిక తన విశ్వసనీయతనే ప్రమాదంలోకి నెట్టుకుంది' అని చెప్పారు.

వాహనాలకు 'నైట్రోజన్' టైర్లు

న్యూఢిల్లీ: టైర్ల నాణ్యతను పెంచేందుకు టైర్ల తయారీలో రబ్బర్‌తో సిలికాన్ కలపడాన్ని తప్పనిసరి చేయాలని కేంద్రం యోచిస్తోంది. ఈ విషయాన్ని ఓ

లార్డ్స్ దారిలో కివీస్ అడ్డంకి

'భారత్ సెమీఫైనల్ ప్రత్యర్థి న్యూజిలాండ్' శనివారం అర్ధరాత్రి దాటాక ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మ్యాచ్ ఫలితం వచ్చాక సగటు టీమిండియా అభిమానిని ఒకింత సంతోషపర్చిన మాట ఇది! కివీస్‌తో పోరు అనగానే ఇక గెలుపు ఖాయం అన్నట్లుగా అన్ని వైపుల నుంచి ఫ్యాన్స్ నిశ్చింతంగా కనిపిస్తున్నారు. ఫైనల్ ప్రత్యర్థి గురించి మాత్రమే చర్చిస్తున్నారు. మరి నిజంగా ప్రపంచ కప్ సెమీఫైనల్ మాత్రం అంత ఏకపక్షంగా సాగుతుందా? అద్భుత విజయాలతో ఊపు మీదున్న భారత జట్టు నాకౌట్ ఒత్తిడిని అధిగమించి అలవోకగా న్యూజిలాండ్‌కు చెక్ పెడుతుందా?

ఎనిమిది మ్యాచ్‌లలో ఒకే ఒక ఓటమి మినహా ఏడు సాధికారిక విజయాలతో సెమీస్ చేరిన జట్టు మనదైతే... పాక్‌తో సమానంగా ఐదు విజయాలే సాధించినా, వరుసగా గత మూడు మ్యాచ్‌లలో ఓడిన తర్వాత కూడా రన్‌రేట్ రూపంలో అదృష్టం కలిసొచ్చి ముందంజ వేసిన టీమ్ న్యూజిలాండ్. బలబలాల పరంగా ప్రత్యర్థి కంటే ఎంతో మెరుగ్గా కనిపిస్తున్న కోహ్లి సేనకే విజయావకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఐసీసీ టోర్నీలో అనూహ్య ప్రదర్శన కనబర్చడం అలవాటుగా మార్చుకున్న కివీస్ అంత సులువుగా లొంగుతుందా?

ఫుట్‌బాల్ సంగతేమో కానీ ఇప్పుడు మాత్రం మాంచెస్టర్ మొత్తం నీలి రంగు పులుముకుంది. విండీస్‌తో మ్యాచ్ తర్వాత కోహ్లి చేసిన వ్యాఖ్య ఇది. అంతకుముందు ఇదే మైదానంలో పాకిస్తాన్‌తో పోరులో కూడా 'మెన్ ఇన్ బ్లూ' అభిమాన సంద్రం తరలి వచ్చింది. ఒక రకంగా సొంతగడ్డలా కనిపిస్తోన్న ఓల్డ్ ట్రఫోర్డ్‌లో కోహ్లి సేన ముందు 'బ్లాక్ క్యాప్స్' నిలవగలదా? మూడోసారి జగజ్జేతగా నిలిచేందుకు రెండడుగుల దూరంలో ఉన్న భారత్‌కు లార్డ్స్ ప్రయాణంకంటే ముందు కివీస్ సవాల్ ఎదురుగా నిలిచింది. ఈ నేపథ్యంలో ఇక అందరి కళ్లూ భారత్-న్యూజిలాండ్ తొలి సెమీస్‌పైనే ఉన్నాయి.

బౌల్ట్ X రోహిత్

రోహిత్ శర్మ ప్రపంచకప్‌లో ఇప్పటికే 647 పరుగులు సాధించాడు. సచిన్ చేసిన ఆల్‌టైమ్ వరల్డ్ కప్ రికార్డు (673)ని దాటేందుకు కేవలం 27 పరుగుల దూరంలో ఉన్న అతను సెమీస్‌లోనూ చెలరేగితే భారత్‌కు తిరుగుండదు. కాబట్టి అతడిని ఆపేందుకు కివీస్ తమ 'ట్రంప్ కార్డ్' ట్రెంట్ బౌల్ట్‌ను ప్రయోగిస్తుందనడంలో సందేహం లేదు. బౌల్ట్ బౌలింగ్‌లో రోహిత్ రికార్డు గొప్పగా లేదు. ముఖ్యంగా లెఫ్టార్మ్ పేసర్లు వేసే ఇన్‌స్వింగర్లను ఎదుర్కోవడంలో అతని బలహీనత చాలా సార్లు బయటపడింది. వార్మప్ మ్యాచ్‌లో కూడా బౌల్ట్ సరిగ్గా ఇలాంటి బంతితోనే రోహిత్‌ను ఎల్బీగా ఔట్ చేశాడు. ఈసారి రోహిత్ అతడిని ఎంత బాగా ఎదుర్కొంటాడో చూడాలి. వన్డేల్లో బౌల్ట్ బౌలింగ్‌లో 136 బంతులు ఎదుర్కొన్న రోహిత్ 64.7 స్ట్రయిక్ రేట్‌తో 88 పరుగులు మాత్రమే చేయగలిగాడు. నాలుగుసార్లు అతని బౌలింగ్‌లో ఔటయ్యాడు.

సెమీస్ చేరాయిలా...

భారత్		న్యూజిలాండ్
దక్షిణాఫ్రికాపై 6 వికెట్లతో విజయం	1	శ్రీలంకపై 10 వికెట్లతో విజయం
ఆస్ట్రేలియాపై 36 పరుగులతో విజయం	2	బంగ్లాదేశ్‌పై 2 వికెట్లతో విజయం
న్యూజిలాండ్‌తో మ్యాచ్ రద్దు	3	అఫ్గానిస్తాన్‌పై 7 వికెట్లతో విజయం
పాకిస్తాన్‌పై 89 పరుగులతో విజయం	4	భారత్‌తో మ్యాచ్ రద్దు
అఫ్గానిస్తాన్‌పై 11 పరుగులతో విజయం	5	దక్షిణాఫ్రికాపై 4 వికెట్లతో విజయం
వెస్టిండీస్‌పై 125 పరుగులతో విజయం	6	వెస్టిండీస్‌పై 5 పరుగులతో విజయం
ఇంగ్లండ్ చేతిలో 31 పరుగులతో ఓటమి	7	పాకిస్తాన్ చేతిలో 6 వికెట్లతో ఓటమి
బంగ్లాదేశ్‌పై 28 పరుగులతో విజయం	8	ఆస్ట్రేలియా చేతిలో 86 పరుగులతో ఓటమి
శ్రీలంకపై 7 వికెట్లతో విజయం	9	ఇంగ్లండ్ చేతిలో 119 పరుగులతో ఓటమి

"నేను భారీ స్కోర్లు సాధించలేదనే బెంగ లేదు. ఈ ప్రపంచకప్‌లో జట్టు అవసరాలకు అనుగుణంగా నేను భిన్నమైన పాత్ర పోషిస్తున్నాను. మధ్య ఓవర్లలో ఒకవైపు పాతుకుపోయి ఇన్నింగ్స్‌ను నడిపించాల్సిన నా బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తే తర్వాత వచ్చే పాండ్యా, పంత్, ధోని, కేదార్‌లాంటివాళ్లు భారీ షాట్లతో చెలరేగిపోతారు. భారీ ఆరంభం లభించినప్పుడు అవసరమైతే మూడో స్థానంలో కూడా వేరేవారిని పంపిస్తాను తప్ప నేనే ఆడాలనేమీ లేదు. పరిస్థితిని బట్టి మారడం ముఖ్యం. దాని వల్లే మ్యాచ్‌లు గెలుస్తూ వచ్చాం. ధోని అంటే మాకందరికీ అపార గౌరవం ఉంది. మాపై బలవంతంగా ఏమీ రుద్దకుండా మాకు మార్గదర్శిగా పని చేయడం చిన్న విషయం కాదు. 2008 అండర్-19 ప్రపంచకప్‌లో విలియమ్సన్‌ను నా బౌలింగ్‌లో ఔట్ చేయడం ఇంకా గుర్తుంది. అవసరమైతే ఇప్పుడు మళ్లీ బౌలింగ్ చేస్తానేమో.

-విరాట్ కోహ్లి

3-3

ప్రపంచకప్‌లో ఆరుసార్లు సెమీఫైనల్ చేరిన భారత్ 3సార్లు ఓడి (1987, 1996, 2015) మూడుసార్లు ఫైనల్ చేరింది. ఇందులో 2003 ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడగా.. 1983, 2011లలో విజేతగా నిలిచింది.

1-6

ప్రపంచ కప్‌లో ఏడుసార్లు సెమీస్ చేరిన న్యూజిలాండ్ 2015లో ఫైనల్ చేరడం మినహా మిగతా ఆరు సార్లు (1975, 1979, 1992, 1999, 2007, 2011) సెమీస్‌లోనే ఓడింది. అత్యధికంగా ఆరు సార్లు సెమీస్‌లో ఓడిన రికార్డు కివీస్ పేరిటే ఉంది.

4-3

ప్రపంచకప్‌లో భారత్, న్యూజిలాండ్ జట్లు ఏడుసార్లు తలపడ్డాయి. నాలుగు మ్యాచ్‌ల్లో న్యూజిలాండ్ గెలిచింది. మూడు మ్యాచ్‌ల్లో భారత్‌కు విజయం దక్కింది. ఈ రెండు జట్లు 2003 తర్వాత మళ్లీ ఓ ప్రపంచకప్ మ్యాచ్‌లో అమీతుమీ తేల్చుకోనుండటం విశేషం. 2003 ప్రపంచకప్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై భారత్ ఏడు వికెట్లతో గెలిచింది.

ఫైనల్‌పై గురి పెట్టిన భారత్

నేడు న్యూజిలాండ్‌తో సెమీఫైనల్ పోరు ● అమితోత్సాహంతో టీమిండియా

పోటీకి సై అంటున్న విలియమ్సన్ బృందం

మధ్యాహ్నం 3 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్-1లో ప్రత్యక్ష ప్రసారం

మాంచెస్టర్: ప్రపంచ కప్ లీగ్ దశలో భారత్, న్యూజిలాండ్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో 'ఫేస్ టు ఫేస్'లో ఆధిపత్యం ఎవరిదో తేలలేదు. ప్రాక్టీస్ మ్యాచ్‌లో మనపై కివీస్ చెలరేగినా అది అసలు సమరం మాత్రం కానే కాదు. ఇప్పుడు ఇరు జట్లు నేరుగా నాకౌట్ మ్యాచ్‌లోనే తలపడుతున్నాయి. నేడు ఇక్కడి ఓల్డ్ ట్రఫోర్డ్ మైదానంలో జరిగే తొలి సెమీఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను భారత్ ఎదుర్కోనుంది. 2015లోనూ భారత్ సెమీస్ చేరి ఆసీస్ చేతిలో ఓడగా... కివీస్ తుదిపోరుకు అర్హత సాధించి అక్కడ కుదేలైంది. ఇటీవలే కోహ్లి, బుమ్రా లేకుండానే కివీస్‌ను వారి సొంతగడ్డపైనే వన్డే సిరీస్‌లో 4-1తో చిత్తు చేసిన భారత్‌కు ప్రత్యర్థి బలహీనతలపై పక్కా అవగాహన ఉందనడంలో సందేహం లేదు.

మార్పులు ఉంటాయా...

వరుస విజయాలతో జోరు మీదున్న జట్టు నాకౌట్ మ్యాచ్‌కు వెళుతుంటే సహజంగానే మార్పులకు ఆస్కారం ఉండదు. భారత జట్టు కూడా దాదాపు అదే తరహాలో ఆలోచిస్తోంది. అనితర సాధ్యమైన రీతిలో ఐదు సెంచరీలతో రోహిత్ శర్మ చెలరేగి ఆడుతుండగా, కోహ్లి ఈసారి సహాయక పాత్రలో సమర్థంగా రాణించాడు. ఓపెనర్‌గా రాహుల్ సఫలం కావడం కూడా భారత్‌లో ఆందోళన తగ్గించింది. అయితే సెమీఫైనల్ ఆరంభ ఓవర్లలో వీరంతా బౌల్ట్‌ను సమర్థంగా ఎదుర్కోవడం ముఖ్యం. బౌల్ట్‌కు అవకాశమిస్తే అతను మొత్తం బ్యాటింగ్‌ను కుప్పకూల్చగలడు. నాలుగో స్థానంలో పంత్ సామర్థ్యంపై కొంత అపనమ్మకం కనిపిస్తున్నా, అతని స్థానానికి ఢోకా లేదు. పాండ్యా దూకుడును కొనసాగించాల్సి ఉండగా... ధోని ఈసారి ఒక గొప్ప ఇన్నింగ్స్ ఆడకపోతాడా అని అంతా ఆశగా ఎదురు చూస్తున్నారు. లంకతో మ్యాచ్‌లో ధోనికి బ్యాటింగ్ చేయాల్సిన అవసరం రాలేదు. ఓవరాల్‌గా తన బ్యాటింగ్‌పై అత్తెసరు మార్కులే వేయించుకున్న మాజీ కెప్టెన్ కూడా చెలరేగితే టీమిండియాకు తిరుగుండదు. ఇద్దరు రెగ్యులర్ పేసర్లతోనే ఆడితే గత మ్యాచ్‌లాగే రవీంద్ర జడేజా కొనసాగే అవకాశం ఉంది. అయితే పిచ్‌ను బట్టి అవసరమైతే ప్రత్యామ్నాయ స్పిన్నర్‌గా పనికొస్తాడు కాబట్టి దినేశ్ కార్తీక్ స్థానంలో కేదార్ జాదవ్ తిరిగి రావచ్చు. అయితే లంకతో మ్యాచ్‌లో పాండ్యా కూడా పూర్తి పది ఓవర్ల కోటా వేశాడు కాబట్టి ఈ మార్పు సందేహమే.

విలియమ్సన్ మినహా...

టోర్నీ ఆరంభంలో చెలరేగిన న్యూజిలాండ్ ఆ తర్వాత తడబడింది. తమ చివరి మూడు మ్యాచ్‌లలో పరాజయాలే అందుకు నిదర్శనం. సరిగ్గా చెప్పాలంటే ఒక్క కెప్టెన్ విలియమ్సన్ మినహా మిగతా వారంతా అంతంత మాత్రంగానే ఆడుతున్నారు. సీనియర్ రాస్ టేలర్ కూడా వరుసగా విఫలమవుతుండటంతో ఆ జట్టు బ్యాటింగ్ బలహీనంగా కనిపిస్తోంది. గప్టిల్ ఘోరంగా ఆడుతుండగా... రెండో ఓపెనర్‌గా మార్చి మార్చి మున్రో, నికోల్స్‌లను ఆడించినా ఇద్దరూ చేతులెత్తేశారు. మిడిలార్డర్‌లో కీపర్ లాథమ్ పర్వాలేదనిపిస్తున్నాడు. ఆల్‌రౌండర్లుగా నీషమ్, గ్రాండ్‌హోమ్ తమ విలువను చూపిస్తే కివీస్ పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సాంతీ స్థానంలో ఫాస్ట్ బౌలర్ ఫెర్గూసన్ రావడం ఖాయమైంది. మూడో పేసర్ హెన్రీ స్థానంలో లెగ్ స్పిన్నర్ సోధికి అవకాశం ఇవ్వాలని కూడా కివీస్ మేనేజ్‌మెంట్ ఆలోచిస్తోంది. గత రెండు మ్యాచ్‌లలో సాన్‌ట్నర్‌ను తప్పించి రెండో స్పిన్నర్ లేని కొరత ఆ జట్టులో బాగా కనిపించింది. పోరాటపటిమలో ఎక్కడా తగ్గని న్యూజిలాండ్ జట్టు వరుసగా రెండోసారి ఫైనల్‌కు చేరాలని పట్టుదలగా ఉంది.

తుది జట్లు (అంచనా)

భారత్: కోహ్లి (కెప్టెన్), రోహిత్, రాహుల్, పంత్, ధోని, పాండ్యా, కార్తీక్/జాదవ్, జడేజా, భువనేశ్వర్, కుల్దీప్, బుమ్రా.

న్యూజిలాండ్: విలియమ్సన్ (కెప్టెన్), గప్టిల్, మున్రో, టేలర్, లాథమ్, నీషమ్, గ్రాండ్‌హోమ్, సాన్‌ట్నర్, ఫెర్గూసన్, బౌల్ట్, హెన్రీ/సోధి.

విలియమ్సన్

రిజర్వ్ డే ఉంది...

సెమీఫైనల్ రోజున మాంచెస్టర్‌లో కొంత వర్ష సూచన ఉన్నా, అది మ్యాచ్‌కు అంతరాయం కలిగించకపోవచ్చు. ఒకవేళ మంగళవారం మ్యాచ్ జరగకపోతే రిజర్వ్ డే బుధవారం దానిని నిర్వహిస్తారు. రిజర్వ్ డే రోజు కూడా మ్యాచ్ సాధ్యం కాకపోతే గ్రూప్ దశలో ఎక్కువ పాయింట్లు సాధించిన జట్టు (భారత్) ఫైనల్లోకి ప్రవేశిస్తుంది. మ్యాచ్ రోజున ఒక జట్టు ఇన్నింగ్స్ పూర్తయి రెండో జట్టు ఇన్నింగ్స్ ప్రారంభమై మధ్యలో ఆగిపోతే (డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలోనూ విజేత తేలకపోతే)... ఎక్కడ ఆట ఆగిపోయిందో అక్కడి నుంచే మ్యాచ్‌ను రిజర్వ్ డే రోజున కొనసాగిస్తారు. ఒకవేళ సెమీఫైనల్ మ్యాచ్ 'టై'గా ముగిస్తే విజేతను నిర్ణయించేందుకు టి20 తరహాలో 'సూపర్ ఓవర్' నిర్వహిస్తారు. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రోజు సూపర్ ఓవర్ సాధ్యపడకపోతే రిజర్వ్ డే రోజున సూపర్ ఓవర్ వేయిస్తారు. ఒకవేళ వర్షం కారణంగా రిజర్వ్ డే రోజున కూడా సూపర్ ఓవర్ వీలుకాకపోతే లీగ్ దశలో ఎక్కువ పాయింట్లు సాధించిన జట్టు (భారత్) ఫైనల్‌కు చేరుతుంది.

పిచ్, వాతావరణం

ఓల్డ్ ట్రఫోర్డ్ మైదానం బ్యాటింగ్‌కు అనుకూలం. భారీ స్కోర్లకు అవకాశం ఉంది. భారత్ ఇప్పటికే ఇక్కడ పాక్, విండీస్‌లపై గెలవగా... కివీస్ చేతిలో విండీస్ త్రుటిలో ఓడింది ఇక్కడే. మోర్గాన్ 17 సిక్సర్లు ఇదే స్టేడియంలో బాదాడు. అయితే ఈ మ్యాచ్‌కు కొత్తగా వేసిన పిచ్‌ను వాడుతున్నారు. టాస్ గెలిచిన జట్టు ముందుగా బ్యాటింగ్ చేయడం ఖాయం. ఈ ప్రపంచకప్‌లో ఈ మైదానంలో జరిగిన 5 లీగ్ మ్యాచ్‌లలో తొలుత బ్యాటింగ్ చేసిన జట్టే గెలిచింది. ప్రపంచ కప్ రెండో దశకు వచ్చేసరికి పిచ్‌లు జీవం కోల్పోయి రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడం కష్టంగా మారిపోయింది. గత 20 మ్యాచ్‌లలో రెండోసారి బ్యాటింగ్ చేసిన టీమ్ 4 మ్యాచ్‌లే గెలవగలిగింది.

'కోపా' కింగ్ బ్రెజిల్

రియో డి జనీరో: వందేళ్లకంటే ఎక్కువ చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మక కోపా అమెరికా కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో బ్రెజిల్ జట్టు విజేతగా నిలిచింది. పెరూ జట్టుతో జరిగిన ఫైనల్లో బ్రెజిల్ 3-1 గోల్స్ తేడాతో గెలుపొందింది. విఖ్యాత మరకానా స్టేడియంలో జరిగిన ఈ తుది సమరంలో బ్రెజిల్ తరపున ఎవర్టన్ సోరెస్ (15వ ని.లో), గాబ్రియెల్ జీసస్ (45+3వ ని.లో), రిచర్లిసన్ (90వ ని.లో) ఒక్కోగోల్ చేశారు. పెరూ జట్టుకు పాలో గురెరో (44వ ని.లో) ఏకైక గోల్‌ను అందించాడు. 70వ నిమిషంలో గాబ్రియెల్ జీసస్‌కు రెడ్ కార్డు లభించడంతో చివరి 20 నిమిషాలు బ్రెజిల్ జట్టు 10 మంది ఆటగాళ్లతోనే ఆడింది. 2007 తర్వాత బ్రెజిల్ జట్టు కోపా అమెరికా కప్‌ను సాధించడం ఇదే తొలిసారి. ఓవరాల్‌గా బ్రెజిల్ ఈ టైటిల్‌ను తొమ్మిదిసార్లు కైవసం చేసుకుంది. ఈ టోర్నీలో దక్షిణ అమెరికా నుంచి పది దేశాలు పాల్గొనగా... ఆసియా నుంచి జపాన్, ఖతర్ జట్లను ప్రత్యేకంగా ఆహ్వానించారు.

బార్టీ ఆట ముగిసింది

లండన్: ఎర్ర మట్టి కోర్టులపై చెలరేగి ఫ్రెంచ్ ఓపెన్‌లో చాంపియన్‌గా నిలిచిన యాష్లే బార్టీ (ఆస్ట్రేలియా) పచ్చిక కోర్టులపై మాత్రం తడబడింది. ప్రపంచ నంబర్‌వన్, టాప్ సీడ్ హోదాలో వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో బరిలోకి దిగిన యాష్లే బార్టీ ప్రస్థానం ప్రిక్వార్టర్ ఫైనల్లోనే ముగిసింది. యాష్లే బార్టీతోపాటు మూడో సీడ్ కరోలినా ప్లిస్కోవా (చెక్ రిపబ్లిక్), ఆరో సీడ్ పెట్రా క్విటోవా (చెక్ రిపబ్లిక్) కూడా ప్రిక్వార్టర్స్ దాటకుండానే ఇంటిముఖం పట్టారు. 15 ఏళ్ల అమెరికా రైజింగ్ స్టార్ కోరి గాఫ్ సంచలన ప్రదర్శనకు ప్రిక్వార్టర్ ఫైనల్లో ఏడో సీడ్ సిమోనా హలెప్ (రొమేనియా) అడ్డుకట్ట వేసింది. హలెప్‌తోపాటు ఎనిమిదో సీడ్ స్వితోలినా (ఉక్రెయిన్), ఏడుసార్లు చాంపియన్ సెరెనా విలియమ్స్ కూడా క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు.

- ప్రిక్వార్టర్స్‌లోనే ఓడిన ప్రపంచ నంబర్‌వన్, టాప్ సీడ్
- మూడో సీడ్ ప్లిస్కోవా, ఆరో సీడ్ క్విటోవా కూడా
- క్వార్టర్ ఫైనల్లో ఫెడరర్, జొకోవిచ్, నాదల్
- వింబుల్డన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్

గతేడాది వింబుల్డన్‌లో మూడో రౌండ్లో ఓడిన బార్టీ ఈ ఏడాది ఒక అడుగు ముందుకేసింది. సోమవారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో 23 ఏళ్ల బార్టీ 6-3, 2-6, 3-6తో అన్‌సీడెడ్ అలీసన్ రిస్కీ (అమెరికా) చేతిలో కంగుతింది. తొలి సెట్‌లో ప్రభావం చూపించిన ఈ ఫ్రెంచ్ ఓపెన్ చాంపియన్ తర్వాత రెండు సెట్లలోనూ నిరాశపరిచింది. ఇతర ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో హలెప్ 6-3, 6-3తో కోరి గాఫ్‌పై అలవోక విజయం సాధించింది. అమెరికా టెన్నిస్ దిగ్గజం, 11వ సీడ్ సెరెనా 6-2, 6-2తో వరుస సెట్లలో కార్లా స్వారెజ్ నవారో (స్పెయిన్)పై, స్వితోలినా 6-4, 6-2తో పెట్రా మార్టిక్ (క్రొయేషియా)పై గెలుపొందారు. మూడో సీడ్ ప్లిస్కోవా 6-4, 5-7, 11-13తో కరోలినా ముచోవా (చెక్ రిపబ్లిక్) చేతిలో... ఆరో సీడ్ క్విటోవా 6-4, 2-6, 4-6తో 19వ సీడ్ జొహన్నా కొంటా (బ్రిటన్) చేతిలో కంగుతింది.

సీడెడ్ ఆటగాళ్ల జోరు...

పురుషుల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్ జొకోవిచ్ (సెర్బియా)తోపాటు మాజీ చాంపియన్స్ ఫెడరర్ (స్విట్జర్లాండ్), రాఫెల్ నాదల్ (స్పెయిన్) క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో జొకోవిచ్ 6-3, 6-2, 6-3తో ఉగో హంబర్ట్ (ఫ్రాన్స్)పై, మూడో సీడ్ నాదల్ 6-2, 6-2, 6-2తో జొవో సొసా (పోర్చుగల్)పై, రెండో సీడ్ ఫెడరర్ 6-1, 6-2, 6-2తో బెరెటిని (ఇటలీ)పై సునాయాస విజయం సాధించారు. ఇతర మ్యాచ్‌ల్లో 21వ సీడ్ డేవిడ్ గాఫిన్ (బెల్జియం) 7-6 (11/9), 2-6, 6-3, 6-4తో ఫెర్నాండో వెర్డాస్కో (స్పెయిన్)పై, 23వ సీడ్ బాటిస్త అగుట్ (స్పెయిన్) 6-3, 7-5, 6-2తో బెనొయిట్ పెయిర్ (ఫ్రాన్స్)పై నెగ్గారు. పురుషుల డబుల్స్ మూడో రౌండ్‌లో దివిజ్ శరణ్ (భారత్)-మార్సెలో డెమోలైనర్ (బ్రెజిల్) జంట 5-7, 7-6 (8/6), 6-7 (3/7), 3-6తో టాప్ సీడ్ కుబోట్ (పోలాండ్)-మార్సెలో మెలో (బ్రెజిల్) జోడీ చేతిలో ఓడిపోయింది.

యాష్లే బార్టీ

రన్నరప్ కశ్యప్

కెనడా ఓపెన్ టోర్నీ

కాల్గరి: ఈ ఏడాది తొలి టైటిల్ సాధించాలని ఆశించిన భారత బ్యాడ్మింటన్ అగ్రశ్రేణి క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్‌కు నిరాశ ఎదురైంది. కెనడా ఓపెన్ సూపర్-100 టోర్నమెంట్‌లో ఈ హైదరాబాద్ ప్లేయర్ రన్నరప్‌గా నిలిచాడు.పురుషుల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ 36వ ర్యాంకర్ కశ్యప్ 22-20, 14-21, 17-21తో ప్రపంచ 126వ ర్యాంకర్ లీ షి ఫెంగ్ (చైనా) చేతిలో పోరాడి ఓడిపోయాడు. 76 నిమిషాల పాటు జరిగిన ఈ పోరులో 32 ఏళ్ల కశ్యప్ తొలి గేమ్‌ను సాధించినా... ఆ తర్వాత 19 ఏళ్ల లీ షి ఫెంగ్ పుంజుకొని వరుసగా రెండు గేమ్‌లను సొంతం చేసుకొని టైటిల్‌ను దక్కించుకున్నాడు.

హిమ దాస్‌కు రెండో స్వర్ణం

న్యూఢిల్లీ: భారత స్టార్ అథ్లెట్ హిమ దాస్ వారం వ్యవధిలో అంతర్జాతీయ టోర్నమెంట్‌లో రెండో స్వర్ణ పతకాన్ని సాధించింది. పోలాండ్‌లో జరిగిన కుట్నో అథ్లెటిక్స్ మీట్‌లో హిమ దాస్ మహిళల 200 మీటర్ల విభాగంలో పసిడి పతకాన్ని దక్కించుకుంది. హిమ 23.97 సెకన్లలో గమ్యానికి చేరి విజేతగా నిలిచింది. భారతేతే చెందిన విస్మయ 24.06 సెకన్లలో రేసును ముగించి రజత పతకం దక్కించుకుంది. గత మంగళవారం పొజ్నాన్ అథ్లెటిక్స్ గ్రాండ్‌ప్రి మీట్‌లోనూ హిమ 200 మీటర్ల విభాగంలో స్వర్ణం సాధించింది. పురుషుల 200 మీటర్ల విభాగంలో మొహమ్మద్ అనస్ బంగారు పతకాన్ని గెల్చుకున్నాడు. అతను 21.18 సెకన్లలో గమ్యానికి చేరి చాంపియన్‌గా నిలిచాడు. పొజ్నాన్ గ్రాండ్‌ప్రిలోనూ అనస్ స్వర్ణం నెగ్గడం విశేషం.

సాక్షి బిజినెస్
మంగళవారం
9-7-2019
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
793 ▼	252 ▼
38,721	11,559

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30గం॥లకు)

నాస్‌డాక్	8,092	▼ 70
డోజోన్స్	26,805	▼ 117
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,549	▼ 4
డాక్స్	12,544	▼ 25
షాంఘై	2,933	▼ 78
నికాయ్	21,534	▼ 212

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	67.80	69.44
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	84.41	87.49
€	యూరో	ఎస్‌బీఐ	75.60	78.47
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	62.13	64.54
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	46.95	49.13
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	49.49	51.34
SAR	సౌదీ రియాల్	ఫామెక్స్	17.65	19.36
UAE D	యూఏఈ దిర్హామ్	ఫామెక్స్	18.07	19.58
¥	చైనా యువాన్	ఫామెక్స్	9.39	10.75

బడ్జెట్.. ముంచెన్!

పన్ను పోటుతో భారీ పతనం

- సంపన్నులపై సర్‌చార్జీ భారం
- దీంతో విదేశీ ఇన్వెస్టర్లకు మరింత పన్ను సెగ
- అంచనాలను మించిన అమెరికా ఉద్యోగ గణాంకాలు
- తగ్గిన ఫెడ్ రేట్ల కోత అంచనాలు
- గ్లోబల్ ఈక్విటీలకు తగ్గిన మోర్గాన్ స్టాన్లీ పెట్టుబడులు
- నష్టాల్లో ప్రపంచ మార్కెట్లు
- జూన్ క్వార్టర్ ఫలితాలపై ఆందోళన
- 38,800 పాయింట్ల దిగువకు సెన్సెక్స్
- 793 పాయింట్లు పతనమై 38,721 వద్ద ముగింపు
- 11,600 పాయింట్ల కిందకు నిఫ్టీ
- 253 పాయింట్ల నష్టంతో 11,559 వద్ద ముగింపు
- ఈ ఏడాది ఇదే అత్యధిక నష్టం...

ఎందుకు పడిందంటే...

ఎఫ్‌పీఐలపై పన్ను

సంపన్న వర్గాలపై మరింత పన్ను విధించాలన్న ప్రతిపాదన.. భారత్‌లో ఇన్వెస్ట్ చేస్తున్న 2,000కు పైగా విదేశీ ఫండ్స్‌పై తీవ్రంగానే ప్రభావం చూపగలదని నిపుణులంటున్నారు. ట్రస్టుల మార్గంలో భారత్‌లో ఇన్వెస్ట్ చేస్తున్న ఎఫ్‌పీఐలపై తాజా సర్‌చార్జీ భారం మరింతగా పెరుగుతుందని, ఫలితంగా పన్ను పరంగా భారత్‌కు ఉన్న ఆకర్షణ తొలగుతుందని, విదేశీ పెట్టుబడులు నీరసిస్తాయని నిపుణులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ తాజా ప్రతిపాదన కారణంగా విదేశీ ఇన్వెస్టర్లపై దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను(ఎల్‌టీసీజీ) భారం మరింతగా పెరుగుతుంది. ఈ పన్ను విషయమై త్వరలోనే వివరణ ఇస్తామని సీబీడీటీ చైర్మన్ పేర్కొనగా, ఇక ఎలాంటి వివరణ అవసరం లేదని, అంతా స్పష్టంగా ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెగేసి చెప్పారు. దీంతో అమ్మకాలు వెల్లువెత్తాయి.

బడ్జెట్ ప్రతిపాదనలు...

లిస్టెడ్ కంపెనీల్లో ప్రజలకు కేటాయించే కనీస వాటాను 25 శాతం నుంచి 35 శాతానికి పెంచాలని బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. ఫలితంగా స్టాక్ మార్కెట్లో షేర్ల సప్లై పెరిగి లిక్విడిటీ ఆవిరైపోతుంది. ఐటీ, పీఎస్‌యూ షేర్లపై ప్రభావం అధికంగా ఉంటుంది. ఇక ఎమ్‌ఎన్‌సీలు మన మార్కెట్ నుంచి డీలిస్ట్ కావడానికి ప్రయత్నాలు చేస్తాయి. ఇక సంపన్నులపై అధిక పన్నులు విధించడం, షేర్ల బైబ్యాక్‌పై 20 శాతం పన్ను తదితర ప్రతిపాదనలు కూడా మార్కెట్‌పై తీవ్రమైన ప్రభావమే చూపుతున్నాయి.

ప్రపంచ మార్కెట్ల పతనం...

అమెరికా ఆర్థిక వ్యవస్థలో వృద్ధి అంతంతమాత్రంగానే ఉంది. దీంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేట్ల కోతకు సిద్ధమవుతోంది. అయితే గత శుక్రవారం వెలువడిన ఉద్యోగ గణాంకాలు అంచనాలను మించాయి. ఆర్థిక వ్యవస్థ బానే ఉందన్న సంకేతాలు ఈ గణాంకాలు ఇవ్వడంతో ఫెడరల్ రిజర్వ్ రేట్లకోత విషయంలో పునరాలోచించే అవకాశాలున్నాయన్న అంచనాలు పెరిగాయి. మరోవైపు అంతర్జాతీయ బ్రోకరేజ్ సంస్థ, మోర్గాన్ స్టాన్లీ ప్రపంచ దేశాల స్టాక్ మార్కెట్లను డౌన్‌గ్రేడ్ చేయడమే కాకుండా ప్రపంచ ఈక్విటీ మార్కెట్లలో తన పెట్టుబడులను తగ్గించుకోవాలని(ఇది దాదాపు ఐదేళ్ల కనిష్ట స్థాయి) నిర్ణయించుకోవడం కూడా ప్రతికూల ప్రభావం చూపించింది. ఈ కారణాలన్నింటి వల్ల ప్రపంచ మార్కెట్లు పతనమయ్యాయి. చైనా షాంఘై సూచీ 2.5 శాతం, హాంగ్ సెంగ్ సూచీ 1.5 శాతం, జపాన్ నికాయ్ సూచీ 1 శాతం, దక్షిణ కొరియా కోస్పి సూచీ 2.2 శాతం చొప్పున పతనమయ్యాయి. ఇక యూరప్‌సూచీలు నష్టాల్లో ఆరంభమై, నష్టాల్లోనే ముగిశాయి.

జూన్ క్వార్టర్ ఫలితాలు.. ఎలా ఉంటాయో ?

వినియోగం తగ్గి ఆర్థిక వ్యవస్థ మందగమనంగా ఉన్న నేపథ్యంలో నేటి నుంచి ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక ఆర్థిక ఫలితాలు వెలువడనున్నాయి. బ్యాంక్‌లు మినహా ఇతర రంగాల కంపెనీల ఆర్థిక ఫలితాల్లో పెద్దగా మెరుపులు ఉండకపోవచ్చని, అంతంతమాత్రంగానే ఉండొచ్చన్న ఆందోళన నెలకొన్నది.

విదేశీ ఇన్వెస్టర్లపై పన్ను పోటు మరింతగా పెరుగుతుందనే ఆందోళనతో సోమవారం మన స్టాక్ మార్కెట్ భారీగా పడిపోయింది. అంతర్జాతీయ సంకేతాలు ప్రతికూలంగా ఉండటంతో అమ్మకాలు వెల్లువెత్తాయి. బీఎస్‌ఈ సెన్సెక్స్ 38,800 పాయింట్ల దిగువకు, నిఫ్టీ, 11,600 పాయింట్ల దిగువకు పతనమయ్యాయి. ఇంట్రాడేలో 907 పాయింట్ల వరకూ పతనమైన బీఎస్‌ఈ సెన్సెక్స్ చివరకు 793 పాయింట్ల నష్టంతో 38,721 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక ఇంట్రాడేలో 288 పాయింట్ల మేర క్షీణించిన ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 253 పాయింట్ల నష్టంతో 11,559 పాయింట్ల వద్దకు చేరింది. సెన్సెక్స్, నిఫ్టీలు ఈ ఏడాది బాగా నష్టపోయింది ఈ రోజే. సెన్సెక్స్, నిఫ్టీలు 2 శాతానికి పైగా నష్టపోయాయి. శాతం పరంగా చూస్తే, 2016, ఏప్రిల్ తర్వాత ఈ సూచీలు అత్యధికంగా నష్టపోవడం ఇదే మొదటిసారి. ఆర్థిక, వాహన, చమురు షేర్లు బాగా నష్టపోయాయి. అన్ని రంగాల సూచీలు నష్టాల్లోనే ముగిశాయి. వర్షాలు అంతంత మాత్రంగానే కురుస్తుండటం, డాలర్‌తో రూపాయి మారకం విలువ పడిపోవడం ప్రతికూల ప్రభావం చూపించాయి.

అంచనాలు తల్లకిందులు...

మందగమనంలో ఉన్న వినియోగ రంగానికి జోష్‌నివ్వడానికి కేంద్రం బడ్జెట్‌లో తాయిలాలు ఇవ్వగలదని అందరూ అంచనా వేశారని శాంక్టమ్ వెల్త్ మేనేజ్‌మెంట్ ఎనలిస్ట్ సునీల్ శర్మ పేర్కొన్నారు. ఈ అంచనాలన్నీ తల్లకిందులు కావడం, మరోవైపు రానున్న ఆర్థిక ఫలితాలు మరింత అధ్వానంగా ఉండబోతున్నాయన్న ఆందోళనతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతిన్నదని వివరించారు. సెన్సెక్స్ భారీ నష్టాల్లో ఆరంభమైంది. రోజు గడుస్తున్న కొద్దీ ఎలాంటి ఊరటలేక పోగా, ఈ నష్టాలు అంతకంతకూ పెరిగాయి.

మరిన్ని విశేషాలు..

- ఇటీవల ప్రతిరోజూ ఆల్‌టైమ్ హైలను తాకుతున్న బజాజ్ ఫైనాన్స్ షేర్ 8 శాతం నష్టంతో రూ.3,415 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో బాగా నష్టపోయిన షేర్ ఇదే.
- అమ్మకాలు తగ్గుతుండటంతో వాహన కంపెనీలు ఉత్పత్తిలో కోత విధిస్తున్నాయన్న వార్తలు వాహన షేర్లను పడగొట్టాయి. హీరో మోటోకార్ప్ 5.3 శాతం, మారుతీ సుజుకీ 5.2 శాతం, టాటా మోటార్స్ 3.4 శాతం, బజాజ్ ఆటోలు 2 శాతం చొప్పున నష్టపోయాయి.
- ఇండెక్స్ హెవీ వెయిట్ షేర్లు భారీగా పతనమయ్యాయి. ఓఎన్‌జీసీ 5.4 శాతం, ఎల్ అండ్ టీ 4.3 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.85 శాతం చొప్పున కుదేలయ్యాయి.
- పంజాబ్ నేషనల్ బ్యాంక్ షేర్ భారీగా పతనమైంది. భూషణ్ పవర్ అండ్ స్టీల్ లిమిటెడ్‌కు సంబంధించిన ఖాతాలో రూ.3,800 కోట్ల మోసం జరిగిందన్న విషయం వెలుగులోకి రావడంతో బీఎస్‌ఈలో పీఎన్‌బీ షేర్ 11 శాతం నష్టంతో రూ.72.80 వద్ద ముగిసింది.
- ఎల్ అండ్ టీ కంపెనీ ఇటీవలనే బలవంతంగా చేజిక్కించుకున్న మైండ్‌ట్రీ షేర్ 10 శాతం నష్టంతో రూ.774 వద్ద ముగిసింది. మైండ్‌ట్రీ వ్యవస్థాపకులు కృష్ణకుమార్ నటరాజన్, ఎన్‌ఎస్. పార్థసారథి, రోస్టో రావణన్‌లు తమ తమ డైరెక్టర్ల పదవులకు, కంపెనీ పదవులకు రాజీనామా చేయడం దీనికి కారణం.
- దాదాపు 300కు పైగా షేర్లు తాజా ఏడాది కనిష్ట స్థాయిలకు పడిపోయాయి. మారుతీ సుజుకీ, టీవీఎస్ మోటార్; హీరో మోటోకార్ప్, ఈరోస్ మీడియా, ఎస్కార్ట్స్, సన్ టీవీ, కాక్స్ అండ్ కింగ్స్, గోవా కార్బన్, గ్రాఫైట్ ఇండియా తదితర షేర్లు ఈ పతన జాబితాలో ఉన్నాయి.
- ఎల్ అండ్ టీ రేటింగ్‌ను అంతర్జాతీయ బ్రోకరేజ్ సంస్థ, బ్యాంక్ ఆఫ్ అమెరికా డౌన్‌గ్రేడ్ చేయడంతో ఎల్ అండ్ టీ షేర్ 4% నష్టంతో రూ.1,490 వద్ద ముగిసింది.

2 రోజులు.. రూ. 5 లక్షల కోట్లు ఆవిరి

స్టాక్ మార్కెట్ భారీ నష్టాల కారణంగా సోమవారం ఇన్వెస్టర్ల సంపద రూ.3.39 లక్షల కోట్లు హరించుకుపోయింది. ఇన్వెస్టర్ల సంపదగా పరిగణించే బీఎస్‌ఈలో లిస్టైన కంపెనీల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.3,39,193 కోట్లు ఆవిరై రూ.1,47,96,303 కోట్లకు పడిపోయింది. బడ్జెట్ రోజు సంపద నష్టాన్ని కూడా కలుపుకుంటే మొత్తం రెండు రోజుల్లో ఇన్వెస్టర్ల సంపద రూ.5,61,773 కోట్లు హరించుకుపోయింది.

ఎదురీదిన యస్ బ్యాంక్

అన్ని షేర్లు క్షీణించినా, యస్ బ్యాంక్ మాత్రం ఎదురీదింది. ఆరంభంలోనే ఐదేళ్ల కనిష్ట స్థాయి, రూ.85.70కు పడిపోయిన ఈ షేర్ తర్వాత పుంజుకొని 5.5 శాతం లాభంతో రూ.93 వద్ద ముగిసింది. బ్యాంక్ ఆర్థిక స్థితిగతులు భేషుగ్గా ఉన్నాయని యాజమాన్యం స్పష్టతనివ్వడంతో పాటు ఉన్నత స్థాయిల్లోని నిర్వహణ పదవులను భర్తీ చేయడం కూడా కలిసి వచ్చింది. సెన్సెక్స్‌లో ఈ షేర్‌తో పాటు టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ మాత్రమే లాభపడ్డాయి. మొత్తం మీద 31 సెన్సెక్స్ షేర్లలో 28 షేర్లు నష్టపోయాయి.

రూపాయికి 'ఈక్విటీ' సెగ!

24 పైసల నష్టంతో 68.66కు రూపాయి

ముంబై: ఈక్విటీ మార్కెట్ల భారీ నష్టాలు రూపాయి మారకపు విలువపై కూడా త్రీవ ప్రభావం చూపాయి. ఇంటర్‌బ్యాంక్ ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్ మారకంలో రూపాయి విలువ 24 పైసలు పడిపోయి 68.66 వద్ద ముగిసింది. దీనితో వరుసగా మూడు ట్రేడింగ్ సెషన్ల నుంచీ బలపడుతూ వస్తున్న రూపాయికి బ్రేక్ పడింది. పటిష్ట ఉపాధి కల్పనా గణాంకాల నేపథ్యంలో అమెరికా ఫెడ్ ఫండ్ రేటు (2.25-2.50 శ్రేణి) సమీపకాలంలో తగ్గించకపోవచ్చన్న అంచనాలూ రూపాయి సెంటిమెంట్‌ను బలహీనపరిచాయి. ఆరు దేశాల కరెన్సీలతో ట్రేడయ్యే డాలర్ ఇండెక్స్ బలోపేతం, ఇతర కరెన్సీలతో కూడా డాలర్ పటిష్టత వంటి అంశాలు గమనార్హం. అక్టోబర్ 9వ తేదీన రూపాయి చరిత్రాత్మక కనిష్ట స్థాయి 74.39 వద్ద ముగిసింది. క్రూడ్ ధరల పెరుగుదల, డాలర్ పటిష్టస్థాయి, అంతర్జాతీయ, దేశీయ ఆర్థిక అనిశ్చితులు దీర్ఘకాలంలో రూపాయి విలువను ఆందోళనకు గురిచేసేవే అని నిపుణుల అంచనా.

మార్కెట్లోకి 'రెనో డస్టర్' అధునాతన వెర్షన్

- ధరల శ్రేణి రూ.8-12.5 లక్షలు
- 25 సరికొత్త ఫీచర్లు జత...

న్యూఢిల్లీ: వాహన తయారీ కంపెనీ 'రెనో' తాజాగా తన ప్రముఖ ఎస్‌యూవీ డస్టర్‌లో అధునాతన వెర్షన్‌ను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. ఈ కారు ధరల శ్రేణి రూ.8 లక్షల నుంచి 12.5 లక్షలు(ఎక్స్‌షోరూమ్ ఢిల్లీ)గా ఉంది. నూతన డస్టర్ మొత్తం 25 సరికొత్త ఫీచర్లు, టెక్నాలజీ అప్‌డేట్స్‌తో విడుదలైనట్లు కంపెనీ సోమవారం ప్రకటించింది. ఆపిల్ కార్‌ప్లే, వాయిస్ గుర్తింపుతో పనిచేసే ఆండ్రాయిడ్ ఆటో ఇన్ఫోటైన్‌మెంట్.. ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ (ఈఎస్‌పీ), హిల్-స్టార్ట్ అసిస్ట్ వంటి భద్రతా ఫీచర్లు ఉన్నట్లు తెలియజేసింది. 1.5 లీటర్ పెట్రోల్ పెట్రోల్, డీజిల్ ఇంజిన్లతో ఈకారు లభిస్తుండగా.. పెట్రోల్ వెర్షన్‌లో సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్, డీజిల్‌లో ఆటో మేటెడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్ ఉన్నాయి. కారు విడుదల సందర్భంగా రెనో ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ వెంకటరామ్ మామిలపల్లె మాట్లాడుతూ.. 'మా ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోలో డస్టర్ కీలక పాత్ర పోషిస్తోంది. భారత్‌లో బ్రాండ్‌ను బలపరిచే పరంగా స్పష్టమైన లక్ష్యం కంపెనీకి ఉంది' అని ఆయన వ్యాఖ్యానించారు.

దిగుమతులు తగ్గించడానికే..

పసిడిపై సుంకం పెంచాం • రెవెన్యూ కార్యదర్శి అజయ్ భూషన్

న్యూఢిల్లీ: దేశంలోకి అనవసర దిగుమతులు తగ్గించాలన్న విధానంలో మేరకే 2019-20 బడ్జెట్‌లో పసిడిపై సుంకాన్ని 10 శాతం నుంచి 12.5 శాతానికి పెంచినట్లు రెవెన్యూ కార్యదర్శి అజయ్ భూషణ్ పాండే పేర్కొన్నారు. సుంకాల పెంపు వల్ల ఇప్పటికే తీవ్రంగా ఉన్న పసిడి అక్రమ దిగుమతులు, రవాణా మరింత తీవ్రమవుతాయని వ్యక్తమవుతున్న ఆందోళనలను రెవెన్యూ కార్యదర్శి ప్రస్తావిస్తూ, ప్రభుత్వం ఇలాంటి చర్యల నిరోధానికి తగిన అన్ని చర్యలనూ తీసుకుంటుందన్నారు. ఆర్థిక వ్యవస్థ మొత్తం పరిస్థితులు, ప్రయోజనాల ప్రాతిపదికన విధాన నిర్ణయాలు ఉంటాయి తప్ప, ఒకరి అభిప్రాయాలు, ఉద్దేశాల ప్రకారం ఉండబోవనీ ఆయన స్పష్టం చేశారు. అవసరేతర దిగుమతులకు విదేశీ కరెన్సీని వినియోగించకూడదన్నది ప్రభుత్వ విధానమని తెలిపారు. పసిడిపై దిగుమతి సుంకం పెంపు వల్ల ఈ విభాగంలో బ్లాక్ మార్కెటింగ్ 30% పెరుగుతుందన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. దేశీ మార్కెట్‌లో ఆభరణాల ధర మరింత పెరిగే అవకాశం ఉందన్న విశ్లేషణలూ ఉన్నాయి.

ఎయిరిండియా ప్రైవేటీకరణ ఒప్పకోం

చైర్మన్‌తో భేటీలో ఉద్యోగ సంఘాల స్పష్టీకరణ

ముంబై: నష్టాలు, రుణభారంతో కుంగుతున్న ప్రభుత్వ రంగ ఎయిరిండియాను ప్రైవేటీకరించేందుకు కేంద్రం మరోసారి ప్రయత్నాలు ప్రారంభించడంపై ఉద్యోగ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ప్రైవేటీకరణతో అనేక మంది ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందనే భయాలు నెలకొన్న దరిమిలా యాజమాన్యానికి తమ ఆందోళన గురించి తెలియజేశాయి. ప్రైవేటీకరణ ప్రణాళికపై సోమవారం చైర్మన్ అశ్వనీ లోహానీతో జరిగిన సమావేశంలో 13 ఉద్యోగ సంఘాలు ఈ మేరకు తమ అభిప్రాయాలు తెలిపాయి. దాదాపు రెండు గంటల పాటు సాగిన సమావేశంలో .. కంపెనీని మళ్లీ గట్టెక్కించేందుకు తాము అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని, శాయశక్తులా కృషి చేస్తామని ఉద్యోగ సంఘాలు తెలిపాయి. అయితే, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణను ఒప్పుకునేది లేదని స్పష్టం చేశాయి. ఎయిరిండియాలో డిజిన్వెస్ట్‌మెంట్‌ను వేగంగా పూర్తి చేయాలన్న ఉద్దేశంతో ఇటీవలి బడ్జెట్‌లో కేంద్రం కంపెనీకి నామమాత్రంగా రూ. లక్ష మాత్రమే కేటాయించింది. అలాగే అక్టోబర్ లోగా విక్రయ ప్రక్రియ పూర్తి చేయాలని డెడ్‌లైన్ కూడా విధించినట్లు వార్తలు వచ్చాయి.

ఫార్మా వృద్ధి 11-13%

- దేశీయంగా 9-10 శాతం గ్రోత్
- ఇక్రా 2019-20 వార్షిక నివేదికలో వెల్లడి

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత ఔషధ పరిశ్రమ 11-13 శాతం వృద్ధి నమోదు చేయవచ్చని ఇక్రా వెల్లడించింది. దేశీయ మార్కెట్‌లో ఆర్యోగకర డిమాండ్ ఇందుకు కారణమని వివరించింది. అలాగే యూఎస్ మార్కెట్లో ధరల ఒత్తిడి తగ్గడం, నూతన ఉత్పత్తుల విడుదల, ఇప్పటికే విక్రయిస్తున్న మందుల విషయంలో కంపెనీల వాటా పెరగడం వంటి అంశాలు పరిశ్రమను నడిపిస్తాయని తెలిపింది. ధరల నియంత్రణ, జనరిక్స్ తప్పనిసరి చేయడం, తయారీ కేంద్రాలపై యూఎస్ఎఫ్‌డీఏ తనిఖీల వంటి రెగ్యులేటరీ పరమైన జోక్యం వృద్ధిని పరిమితం చేస్తాయని అభిప్రాయపడింది. 21 కంపెనీల ఆధారంగా ఇక్రా ఈ నివేదికను రూపొందించింది. 2018-19లో భారత ఫార్మా ఇండస్ట్రీ వృద్ధి 12 శాతంగా ఉంది. 2018-19లో డాలరుతో పోలిస్తే రూపాయి 8.4 శాతం పతనం కంపెనీల యూఎస్ మార్కెట్ వాటా వృద్ధికి తోడ్పడింది.

యూఎస్ మార్కెట్లో ఇలా..

ఇక్రా ప్రకారం.. ఈ ఆర్థిక సంవత్సరంలో ధరల ఒత్తిడి స్థిరంగా ఉండడం, ప్రత్యేక ఉత్పత్తులు, తక్కువ పోటీ ఉన్న ఔషధాల విడుదల, కొనుగోలు చేసిన వ్యాపారాల కన్సాలిడేషన్ వంటివి భారతీయ కంపెనీల యూఎస్ మార్కెట్ వాటా వృద్ధికి దోహదం చేసే అంశాలు. యూఎస్‌లో ఏఎన్‌డీఏ పోర్ట్‌ఫోలియోను కొనుగోలు చేసిన అరబిందో, డాక్టర్ రెడ్డీస్, గ్లెన్‌మార్క్ తదితర కంపెనీలు రానున్న రోజుల్లో వృద్ధికి కారణం కానున్నాయి. 2019 జనవరి-మార్చిలో యూరప్, యూఎస్ విపణి మద్దతుతో భారత ఫార్మా ఇండస్ట్రీ ఆదాయం వృద్ధి 11.8%గా నమోదైంది. యూఎస్ విషయంలో ఇది 21.2 శాతంగా ఉందని ఇక్రా కార్పొరేట్ రేటింగ్స్ వైస్ ప్రెసిడెంట్ గౌరవ్ జైన్ తెలిపారు. కొన్ని సంస్థల ఆదాయం తగ్గినప్పటికీ యూరప్ వృద్ధి 18.8 శాతంగా ఉంది. గత దశాబ్దంతో పోలిస్తే భారత కంపెనీలు ఔషధాల అభివృద్ధి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుకున్నాయి. దీంతో అభివృద్ధి చెందిన మార్కెట్లలో కొత్త అవకాశాలను అందుకునేలా చేస్తోంది.

ప్రత్యేక ఔషధాలపై ఫోకస్..

గతంతో పోలిస్తే పలు భారతీయ కంపెనీలు ఆర్ అండ్‌డీలో పెట్టుబడులను పెంచాయి. 2010-11లో ఆర్‌అండ్‌డీ వ్యయం అమ్మకాల్లో 5.9% ఉంటే, 2016-17 వచ్చేసరికి ఇది 9%కి వచ్చి చేరింది. 2017-18లో 8.8%, గత ఆర్థిక సంవత్సరంలో 7.8%గా ఉన్నట్టు ఇక్రా వివరించింది. నియంత్రిత మార్కెట్లు, ఇంజెక్టేబుల్స్, ఇన్‌హేలర్స్, డెర్మటాలజీ, బయో సిమిలర్లపై కంపెనీల ఫోకస్‌తో ఆర్‌అండ్‌డీ వ్యయాలు 7.5-8% ఉంటాయని అంచనా వేసింది. ఇక ప్రత్యేక ఔషధాలు, మాలిక్యూల్స్, క్లిష్ట చికిత్సలకు అవసరమయ్యే మందుల తయారీపై భారత కంపెనీలు దృష్టిపెట్టాయి. ధరల ఒత్తిడి, ఏఎన్‌డీఏ అనుమతులు వేగంగా రావడంతో నెలకొన్న పోటీ, ఊహించినదాని కంటే తక్కువ ఆదాయ వృద్ధి వంటి యూఎస్ మార్కెట్‌లో ఉన్న పరిస్థితులనుబట్టే భారత కంపెనీలు తమ దృక్పథాన్ని మార్చుకున్నాయి. సులువుగా తయారు చేయగలిగే ఉత్పత్తులు, ఎక్కువ కంపెనీలు పోటీ పడుతున్న సాధారణ జనరిక్స్ అభివృద్ధి నుంచి వైదొలగడంతోపాటు క్లిష్ట జనరిక్స్, ప్రత్యేక ప్రొడక్టులపై భారత ఫార్మా సంస్థలు దృష్టిసారిస్తున్నాయి.

ఈఈఎస్ఎల్ నుంచి ఏసీలు

- 1.5 టన్నుల ఇన్వర్టరు ఏసీ రేటు రూ. 41,300
- తొలి దశలో ఢిల్లీలో 50వేల యూనిట్ల విక్రయం

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ సంస్థ ఎనర్జీ ఎఫీషియన్సీ సర్వీసెస్ (ఈఈఎస్ఎల్) తాజాగా ఎయిర్‌కండీషనర్స్ విక్రయం ప్రారంభించింది. 1.5 టన్నుల సామర్థ్యమున్న ఇన్వర్టర్ ఏసీ ధర రూ. 41,300గా ఉంటుందని కంపెనీ ఈఈఎస్ఎల్ ఎండీ సౌరభ్ కుమార్ తెలిపారు. కేంద్ర విద్యుత్ శాఖలో భాగమైన నాలుగు ప్రభుత్వ రంగ సంస్థలు జాయింట్ వెంచర్ సంస్థగా ఈఈఎస్ఎల్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. నివాస గృహాలు, వ్యాపార సంస్థల కోసం విద్యుత్ ఆదా చేసే ఏసీల విక్రయం కోసం 2019 ఫిబ్రవరిలో ప్రత్యేక పథకాన్ని ఈఈఎస్ఎల్ ఆవిష్కరించింది. తాజాగా తొలి దశలో ఢిల్లీలోని బీఎస్ ఈఎస్ రాజధాని పవర్ (బీఆర్‌పీఎల్), బీఎస్ఈఎస్ యమున పవర్ (బీవైపీఎల్), టాటా పవర్ ఢిల్లీ డిస్ట్రిబ్యూషన్ (టాటా పవర్ డీడీఎల్) వినియోగదారులకు 50,000 ఏసీలు అందుబాటులో ఉంచుతున్నట్లు, ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యమివ్వనున్నట్లు సౌరభ్ కుమార్ చెప్పారు. ఈఈఎస్ఎల్ మార్ట్ ద్వారానే ఆర్డర్ చేయాల్సి ఉంటుందని వివరించారు. దేశీయంగా 5.4 స్టార్ రేటింగ్‌తో అందిస్తున్న ఏకైక స్విట్ ఏసీ ఇదేనన్నారు. 5 స్టార్ రేటింగ్‌తో దాదాపు రూ. 50,000 పైగా పలికే ఇతరత్రా బ్రాండ్స్‌తో పోలిస్తే ఈ ఏసీ ఏటా సుమారు 300 యూనిట్స్ మేర విద్యుత్ ఆదా చేస్తుందన్నారు. వోల్టాస్ అత్యంత చౌకగా బిడ్ వేసి కాంట్రాక్టు దక్కించుకుంది.

హీరో వాహనాలు మరింత ప్రియం

న్యూఢిల్లీ: ద్విచక్ర వాహన దిగ్గజం హీరో మోటోకార్ప్ తన మోటార్ సైకిళ్ళు, స్కూటర్ల ధరలను ఒక శాతం వరకు పెంచినట్లు సోమవారం ప్రకటించింది. పెంచిన ధరలు తక్షణమే అమల్లోకి వచ్చేలా నిర్ణయం తీసుకుంది. ద్విచక్ర వాహనాల మోడల్ ఆధారంగా ఒక శాతం వరకు పెంపు అమల్లోకి వచ్చినట్లు ప్రకటించిన సంస్థ.. ఏ మోడల్‌కు ఎంత పెంపు ఉందనే విషయాన్ని మాత్రం ఇంకా వెల్లడించలేదు.

సావరిన్ బాండ్ల జారీపై ప్రభుత్వంతో చర్చిస్తాం!

- ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత్‌దాస్
- ఆర్థికమంత్రితో భేటీ

న్యూఢిల్లీ: విదేశీ సావరిన్ బాండ్ల జారీపై ప్రభుత్వంపై సెంట్రల్ బ్యాంక్ చర్చిస్తుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ సోమవారంనాడు పేర్కొన్నారు. 2019-20 వార్షిక బడ్జెట్ ప్రకారం 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ.4.48 లక్షల కోట్లు మార్కెట్ నుంచి సమీకరించుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యం. 2018-18లో ఈ మొత్తం 4.22 లక్షల కోట్లు. స్థూలంగా రుణ సమీకరణ గణాంకాలను చూస్తే, ఈ మొత్తాన్ని బడ్జెట్ రూ.5.71 లక్షల కోట్ల నుంచి రూ.7.1 లక్షల కోట్లకు పెంచింది. తన మొత్తం రుణాల్లో కొంత భాగాన్ని విదేశీ మార్కెట్ల ద్వారా విదేశీ కరెన్సీలో సమకూర్చుకోవాలని బడ్జెట్ నిర్దేశించింది. స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) స్థాయితో పోల్చిచూస్తే, ప్రభుత్వ (సావరిన్) విదేశీ రుణ భారం అతితక్కువగా ఉన్న ప్రపంచ దేశాల్లో భారత్ ఒకటని పేర్కొన్న ఆర్థికమంత్రి, ఈ వ్యత్యాసం ఐదు శాతం కన్నా తక్కువగా ఉందని తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. ఇప్పటివరకూ ప్రభుత్వ బాండ్లలో పెట్టుబడులు పెట్టడానికి విదేశీ ఇన్వెస్టర్లకు అనుమతి ఉంది. విదేశీ మార్కెట్లో మాత్రం బాండ్ల జారీ జరగలేదు. అయితే త్వరలో బాండ్ల జారీ ఉంటుందని ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఆదాయ-వ్యయాల మధ్య నికర వ్యత్యాసం ద్రవ్యలోటును పూడ్చుకోడానికి దోహదపడే చర్యల్లో విదేశీ సావరిన్ బాండ్ల జారీ ఒకటి. అయితే ఈ బాండ్లను ప్రభుత్వం తరపున ఆర్‌బీఐ జారీ చేస్తుంది. బడ్జెట్ నేపథ్యంలో జరిగిన ఆర్‌బీఐ బోర్డ్ సమావేశం సందర్భంగా గవర్నర్ శక్తికాంతదాస్ సోమవారం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

బడ్జెట్ అనంతరం సాంప్రదాయకంగా జరిగే ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డ్ సమావేశంలో పాల్గొన్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, గవర్నర్ శక్తికాంత్‌దాస్ తదితర సీనియర్ అధికారులు

ఆర్‌బీఐ గవర్నర్ ఏమన్నారంటే...

- స్థూల దేశీయోత్పత్తిలో ద్రవ్యలోటు శాతాన్ని 3.4 శాతం నుంచి 3.3 శాతానికి తగ్గించడం హర్షణీయం. ప్రైవేటు రంగంలో పెట్టుబడులు పెరగడానికీ దోహదపడే చర్య ఇది.
- ద్రవ్యలోటు విషయంలో ప్రభుత్వం జాగరూకతతో వ్యవహరిస్తోంది. 4.5 శాతం నుంచి 3.3 శాతానికి కట్టడి చేస్తున్న విషయం గమనార్హం.
- ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వంలో పూర్తి సమన్వయంతో ఆర్‌బీఐ పనిచేస్తుంది. పరస్పర అవగాహనా చర్చలు జరుపుతుంది.
- ప్రభుత్వంలో, అలాగే ఆర్‌బీఐలో సమగ్ర చర్చ తర్వాతే గృహ రుణ కంపెనీ (హెచ్‌ఎఫ్‌సీ) నియంత్రణ బాధ్యతలను సెంట్రల్ బ్యాంక్‌కు ఇవ్వడం జరిగింది. ఈ అదనపు బాధ్యతలను సమర్థవంతంగా ఆర్‌బీఐ నిర్వహిస్తుందన్న విశ్వాసం నాకు ఉంది. నియంత్రణ బాధ్యతలను ఆర్‌బీఐ నిర్వహిస్తే, పర్యవేక్షణా బాధ్యతలను నాబార్డ్ (వ్యయసాయ, గ్రామీణాభివృద్ధి జాతీయ బ్యాంక్) నిర్వహిస్తుంది.
- బ్యాంకులకు తానిచ్చే రుణాలపై ఆర్‌బీఐ వసూలు చేసే వడ్డీరేటు- రెపో (ప్రస్తుతం 5.75 శాతం) తగ్గింపు ప్రయోజనాన్ని బ్యాంకులు త్వరితగతిన వినియోగదారుకు మళ్లిస్తారని భావిస్తున్నాం. జూన్ 6 నాటికి ఆర్‌బీఐ 50 బేసిస్ పాయింట్లు (నాటి నిర్ణయం కూడా కలుపుకుంటే 0.75 శాతం) ఆర్‌బీఐ తగ్గిస్తే, బ్యాంకులు కేవలం 21 బేసిస్ పాయింట్ల ప్రయోజనాన్నే గృహ, వాహన, వ్యక్తిగత రుణ గ్రహీతలకు అందించాయి.
- బ్యాంకింగేతర ఫైనాన్స్ కంపెనీల (ఎన్‌బీఎఫ్‌సీ) పనితీరును ఆర్‌బీఐ జాగ్రత్తగా పరిశీలిస్తోంది.
- పెట్రో ధరల పెంపు ప్రభావం వ్యవస్థలో ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపడానికి ఇంకా సమయం పడుతుంది.
- ప్రభుత్వ రంగ బ్యాంకులకు కేంద్రం రూ.70,000 కోట్ల తాజా మూలధన సమకూర్పు సానుకూల చర్య. దీనివల్ల లిక్విడిటీ సమస్యలూ తగ్గుతాయి.

అతను మాయ చేసేవాడు

యాపిల్ స్టీవ్ జాబ్స్‌పై బిల్‌గేట్స్ వ్యాఖ్యలు

వాషింగ్టన్: ప్రత్యర్థి సంస్థ యాపిల్ సహ వ్యవస్థాపకుడు, మాజీ సీఈవో స్టీవ్ జాబ్స్ సారథ్య నైపుణ్యాలపై టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ప్రశంసలు కురిపించారు. ఉద్యోగుల్లో స్ఫూర్తి నింపి, సుదీర్ఘంగా గంటల కొద్దీ పనిచేసేలా మాయ చేయడంలో జాబ్స్ ఆరితేరిన వ్యక్తని కితాబిచ్చారు. అధఃపాతాళంలోకి జారిపోతున్న యాపిల్‌ను మళ్లీ నిలబెట్టి ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీల్లో ఒకటిగా నిలిపిన జాబ్స్ 2011లో క్యాన్సర్‌తో కన్నుమూసిన సంగతి తెలిసిందే. 'అతను మాట్లాడుతుంటే అందరూ మంత్ర ముగ్ధులైపోవడం నేను చూశాను. అయితే, నేను కూడా ఒక చిన్న పాటి మంత్రగాణ్ని కావడంతో ఆయన మాయలు, మంత్రాలేవీ నా మీద ప్రభావం చూపేవి కావు' అని ఒక ఇంటర్వ్యూలో గేట్స్ పేర్కొన్నారు. టాలెంట్‌ను గుర్తించడంలోను, వారిలో స్ఫూర్తి నింపడంలోనూ జాబ్స్‌ను మించినవారెవరూ ఇప్పటిదాకా తనకు కనిపించలేదని చెప్పారు.

ఈక్విటీ స్కీముల్లోకి భారీగా పెట్టుబడులు

ముంబై: ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యాక వరుసగా మూడు నెలల నుంచి ఓపెన్ ఎండెడ్ గ్రోత్, ఈక్విటీ ఆధారిత స్కీముల్లోకి నికరంగా పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఏప్రిల్‌లో రూ. 4,608 కోట్లు రాగా, జూన్‌లో అత్యధికంగా రూ. 7,663 కోట్లకు చేరాయి. ప్రధానంగా మల్టీ క్యాప్, లార్జ్ క్యాప్ ఫండ్స్‌లోకి గణనీయంగా పెట్టుబడులు వస్తున్నాయని మ్యూచువల్ ఫండ్స్ సంస్థల సమాఖ్య యాంఫీ సీఈవో ఎన్‌ఎస్ వెంకటేష్ చెప్పారు. జూన్‌లో ఈక్విటీ ఆధారిత స్కీముల్లోకి ఏకంగా రూ. 2,256 కోట్లు వచ్చాయని, అంతక్రితం నెలతో పోలిస్తే ఇది మూడు రెట్లు అధికమని వివరించారు. అయితే, ఇన్‌కం, డెట్ ఆధారిత స్కీముల నుంచి రూ. 1,71,349 కోట్ల మేర పెట్టుబడుల ఉపసంహరణ జరగడంతో జూన్ నెలాఖరు నాటికి ఫండ్స్ నిర్వహణలో ఉన్న ఆస్తుల పరిమాణం రూ. 24,25,040 కోట్లకు తగ్గినట్లు వెంకటేష్ చెప్పారు.

మైండ్‌ట్రీ ప్రత్యేక సంస్థగానే కొనసాగుతుంది

- ఎల్‌అండ్‌టీ సీఈవో సుబ్రహ్మణ్యన్
- సహ వ్యవస్థాపకుల నిష్క్రమణతో షేర్లు 10 శాతం డౌన్

న్యూఢిల్లీ: ఐటీ కంపెనీ మైండ్‌ట్రీలో మెజారిటీ వాటాలు కొనుగోలు చేసినప్పటికీ దాన్ని విడిగానే కొనసాగించనున్నట్లు ఇన్‌ఫ్రా దిగ్గజం ఎల్‌అండ్‌టీ సీఈవో ఎస్‌ఎన్ సుబ్రహ్మణ్యన్ తెలిపారు. గ్రూప్‌లో భాగమైన ఐటీ సంస్థ ఎల్‌అండ్‌టీ ఇన్ఫోటెక్ (ఎల్‌టీఐ), మైండ్‌ట్రీ కార్యకలాపాలు వేర్వేరుగానే ఉన్నాయని ఆయన వివరించారు. మైండ్‌ట్రీ సిబ్బంది విషయంలో ప్రస్తుతం ఎలాంటి మార్పులు, చేర్పులు చేసే యోచనేదీ లేదని ఆయన చెప్పారు. కార్యకలాపాలు యథాప్రకారంగానే కొనసాగుతాయని, రాబోయే రోజుల్లో కొత్త సీఈవోను ప్రకటించవచ్చని సుబ్రహ్మణ్యన్ తెలిపారు. 'ఎల్‌టీఐ, ఎల్‌అండ్‌టీ టెక్నాలజీ సర్వీసెస్ (ఎల్‌టీటీఎస్)కు సంబంధం లేకుండా మైండ్‌ట్రీని ప్రత్యేక సంస్థగానే కొనసాగిస్తాం. భవిష్యత్ పరిణామాల గురించి ఇప్పుడే ఊహాగానాలు చేయడం సరికాదు' అని ఆయన పేర్కొన్నారు. బలవంతపు టేకోవర్‌లో భాగంగా మైండ్‌ట్రీలో 60.06 శాతం వాటాలు కొనుగోలు చేయడం ద్వారా ఎల్‌అండ్‌టీ ప్రమోటరుగా మారిన సంగతి తెలిసిందే. ఈ టేకోవర్‌ను వ్యతిరేకిస్తూ మైండ్‌ట్రీ సహ వ్యవస్థాపకులు, బోర్డు సభ్యులు కృష్ణకుమార్ నటరాజన్ (చైర్మన్), రోస్టో రవనన్ (సీఈవో) పార్థ సారథి ఎన్‌ఎస్ (వైస్ చైర్మన్) కంపెనీ నుంచి తప్పుకుంటున్నట్లు శుక్రవారం ప్రకటించారు.

బిజినెస్ @ పార్లమెంట్

డిజిటల్ కరెన్సీపై అధ్యయనం

ప్రస్తుతం క్రిప్టోకరెన్సీలకు చట్టబద్ధత లేదని, ఇలాంటి కరెన్సీల్లో ట్రేడింగ్‌ను అనుమతించే అంశాన్ని ప్రభుత్వం అధ్యయనం చేస్తోందని కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి అనురాగ్ ఠాకుర్ లోక్‌సభకు తెలిపారు. ఇందుకు ఆర్థిక వ్యవహారాల విభాగం కార్యదర్శి సారథ్యంలో అంతర్‌మంత్రిత్వ శాఖల కమిటీని ఏర్పాటు చేసినట్లు వివరించారు.

బీఈఎమ్ఎల్ వాటా విక్రయంలో జాగ్రత్తలు

బీఈఎమ్ఎల్‌లో 26% వాటా విక్రయం సమంజసమైనదేనని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. జాతీయ భద్రతకు ఎలాంటి ఢోకా లేదని, రక్షణ రంగానికి చెందిన ఈ కంపెనీ వాటా విక్రయానికి తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన వివరించారు.

వచ్చే నెలలో మొబైల్ ట్రాకింగ్ వ్యవస్థ

న్యూఢిల్లీ: దొంగతనానికి గురైన లేదా పోయిన మొబైల్ ఫోన్స్ ఆనవాళ్లు పట్టుకునేందుకు ఉపయోగపడే ట్రాకింగ్ విధానాన్ని ఆగస్టులో అందుబాటులోకి తేవాలని టెలికం శాఖ యోచిస్తోంది. మొబైల్ ఫోన్ నుంచి సిమ్ కార్డు తీసేసినా, ఐఎంఈఐ నంబరును మార్చేసినా కూడా ట్రాకింగ్ చేయగలిగేంత శక్తివంతంగా ఈ విధానం ఉంటుందని అధికారి ఒకరు తెలిపారు. సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ-డాట్) ఇప్పటికే ఈ టెక్నాలజీని సిద్ధం చేసిందని, ఆగస్టు నుంచి సర్వీసులు ప్రారంభం కావొచ్చని ఆయన వివరించారు. ప్రస్తుత పార్లమెంటు సెషన్ ముగిశాక .. సేవల ఆవిష్కరణ కోసం మంత్రితో టెలికం శాఖ చర్చించనుందని పేర్కొన్నారు. నకిలీ హ్యాండ్‌సెట్స్, మొబైల్ దొంగతనాల సమస్యను అరికట్టేందుకు సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పేరిట ఏర్పాటైన మొబైల్ ఫోన్ ట్రాకింగ్ ప్రాజెక్టుకు కేంద్రం రూ. 15 కోట్లు కేటాయించింది.

పనిచేసేదిలా..

సిమ్ కార్డు తీసేసినా, ఐఎంఈఐ నంబరును మార్చినా కూడా చోరీకి గురైనా లేదా పోయిన ఫోను ఇతరత్రా ఏ నెట్‌వర్క్‌పైనా పని చేయకుండా చేయగలిగేలా సీఈఐఆర్ టెక్నాలజీ ఉంటుంది. అన్ని మొబైల్ ఆపరేటర్ల ఐఎంఈఐ డేటాబేస్‌ను ఇది అనుసంధానిస్తుంది. ఒకరకంగా బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న మొబైల్ టెర్మినల్స్ వివరాలను నెట్‌వర్క్ ఆపరేటర్లు పరస్పరం ఇచ్చిపుచ్చుకునేందుకు ఇది ఒక కేంద్రీయ వ్యవస్థలా పనిచేస్తుంది. తద్వారా ఒక నెట్‌వర్క్ సేవలు అందిస్తున్న మొబైల్ ఫోన్స్ ఒకవేళ చోరీకి గురైన పక్షంలో .. మిగతా టెల్కోలు కూడా ఆ మొబైల్‌కు టెలికం సేవలు అందకుండా ఆపివేయొచ్చు. దీనిపై పైలట్ ప్రాజెక్టును మహారాష్ట్రలో నిర్వహించారు.

స్టెర్లింగ్ అండ్ విల్సన్ సోలార్ ఐపీఓకు సెబీ ఓకే

న్యూఢిల్లీ: స్టెర్లింగ్ అండ్ విల్సన్ సోలార్ లిమిటెడ్ ఐపీఓకు సెబీ ఆమోదం లభించింది. ఈ ఐపీఓ ద్వారా ఈ కంపెనీ రూ.4,500 కోట్లు సమీకరిస్తుందని అంచనా. ఈ ఐపీఓలో భాగంగా ఆఫర్ ఫర్ సేల్(ఓఎఫ్ఎస్)కింద కంపెనీ చైర్మన్ ఖుర్షీద్ యజ్ఞి దారువాలా, కంపెనీ ప్రమోటర్ షాపూర్‌జీ పల్లోంజీ అండ్ కంపెనీలు షేర్లను విక్రయిస్తాయి. ఈ ఐపీఓకు గ్లోబల్ కోఆర్డినేటర్స్‌గా, బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఐసీఐసీఐ సెక్యూరిటీస్, యాక్సిస్ క్యాపిటల్, క్రెడిట్ సూసీ సెక్యూరిటీస్ (ఇండియా), డాషే ఈక్విటీస్ ఇండియా, ఐఐఎఫ్ఎల్ హోల్డింగ్స్, ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, యస్ సెక్యూరిటీస్ వ్యవహరిస్తున్నాయి.

- **టాటా టెలి సర్వీసెస్:** ఈ కంపెనీ చెల్లించాల్సిన అన్ని రుణాలను షెడ్యూల్ ప్రకారమే చెల్లించామని టాటా సన్స్ తెలిపింది. మొత్తం రూ.50,000 కోట్ల మేర రుణాలు తీర్చేశామని పేర్కొంది.

బులియన్ రూ.లలో

ముంబై	
బంగారం (24 క్యారెట్లు)	35,280
బంగారం (22 క్యారెట్లు)	33,600
వెండి (కిలో)	41,000
చెన్నై	
బంగారం (24 క్యారెట్లు)	34,680
బంగారం (22 క్యారెట్లు)	33,030
వెండి (కిలో)	41,000
హైదరాబాద్	
బంగారం (24 క్యారెట్లు)	34,680
బంగారం (22 క్యారెట్లు)	33,030
వెండి (కిలో)	41,000
ప్రొద్దుటూరు	
బంగారం (24 క్యారెట్లు)	34,200
బంగారం (22 క్యారెట్లు)	31,650
వెండి (కిలో)	38,900
విశాఖపట్నం	
బంగారం (24 క్యారెట్లు)	35,460
బంగారం (22 క్యారెట్లు)	32,980
వెండి (కిలో)	39,000
ఏపీ బులియన్ అసోసియేషన్	
బంగారం (24 క్యారెట్లు)	35,710
బంగారం (22 క్యారెట్లు)	33,030
వెండి (కిలో)	41,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	57.95 రాత్రి 11.30కు	$57.51 సోమవారం ముగింపు
బ్రెంట్	64.61 రాత్రి 11.30కు	$64.23 సోమవారం ముగింపు

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్/100కు రూ.లలో) 9-7-2019

విశాఖ	444-00
చిత్తూరు	468-00
వరంగల్	432-00
చెన్నై	475-00
ముంబై	484-00
విజయవాడ	420-00
నమక్కల్	465-00
గోదావరి	420-00
8-7-2019 ఫామ్ ధర...	
హైదరాబాద్	429-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.90
బెంగళూరు	455-00
కోల్‌కత్త	451-00
ఢిల్లీ	400-00

ఎన్‌ఎస్‌ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PORT	397.8	402.45
ASIAN PAINT	1340.25	1358.7
AXIS BANK L	782.9	806.1
BAJAJ AUTO	2777.8	2842.55
BAJAJ FINSE	7593.05	8435.35
BAJAJ FINAN	3413.3	3719.15
BHARTI AIRT	356.4	364.8
BPCL	360.85	370.05
BRITANNIA I	2781.15	2824.85
CIPLA LTD	538.45	550
COAL INDIA	232.4	241.9
EICHER MOTO	19032.9	19645.1
GAIL (INDIA)	302.1	306.4
GRASIM INDU	888.55	927.05
HCL TECHNOL	1039.05	1016.4
HDFC LTD	2259.95	2278.9
HDFC BANK L	2409.6	2472.4
HERO MOTOCO	2380.15	2512.3
HINDALCO I	197.6	198.9
HUL	1753.55	1791.4
INDIABULLS	689	727.35
ICICI BANK	425.9	436.35
INDUSIND BA	1476.5	1532.55
BHARTI INFR	262.5	261
INFOSYS LIM	717.6	718
INDIAN OIL	144.05	152.2
ITC LTD	277.45	279.45
JSW STEEL L	262.25	266.65
KOTAK MAHIN	1475.3	1517.2
LARSEN & T	1490.35	1558.35
MAHINDRA &M	635.85	642.05
MARUTI SUZU	6038.7	6360
NTPC LTD	129.6	136.5
ONGC	152.4	161.5
POWER GRID	201.25	205.85
RIL	1252.05	1263.35
SBI	355.3	370.65
SUN PHARMA	366.8	375.25
TATA MOTORS	154.55	160.2
TATA STEEL	468.05	478.35
TCS	2175.4	2163.1
TECH MAHIND	680.35	681.1
TITAN COMPA	1252.45	1278.1
ULTRATECH C	4392.35	4522.05
UPL LIMITED	662.1	665.8
VEDANTA LIM	161.95	163.65
WIPRO LTD	266.9	271.85
YES BANK LI	93.15	88.15
ZEE ENTERTA	334.65	345.9

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

ABB INDIA L	1482.2	1541.95
ACC LIMITED	1502	1546.85
AMBUJA CEME	205.4	210.2
ASHOK LEYLA	84.8	87.05
BAJAJ HOLDI	3505.55	3601.8
BANDHAN BAN	531.75	547.55
BANK OF BAR	124.65	130.45
BHEL	67.3	70.15
BIOCON LIMI	240.3	240.1
BOSCH LIMIT	15961.5	16498.3
CADILA HEAL	224.65	228.7
COLGATE PAL	1172.25	1178.2
CONTAINER C	554	575.7
DABUR INDIA	401.35	407.3
DLF LIMITED	182.4	186.95
AVENUE SUPE	1393	1356.15
GENERAL INS	225.5	231.4
GODREJ CONS	651.5	671.85
HAVELLS IND	746.55	765.55
HDFC AMC LI	1904.1	1974.15
HDFC LIFE I	462.75	473.75
HINDUSTAN P	283.1	287.5
HINDUSTAN Zinc	229.25	234.65
ICICI LOMBA	1068.95	1105.6
ICICI PRU L	381.45	398.45
VODAFONE ID	11.45	12
INTERGLOBE	1571.05	1562
L&T FINANCE	121.2	124.05
LUPIN LIMIT	734.1	735.7
MARICO LIMI	370.95	378.8
UNITED SPIR	580.95	580.5
MOTHERSON S	118.1	122.9
MRF LTD	54776.25	56003.15
NHPC LTD	23.9	24.45
THE NEW IND	144.7	149.55
NMDC LTD.	106.9	110.6
ORACLE FIN	3217.55	3293.55
PAGE INDUST	19933.5	20400.1
PIRAMAL ENT	1918.05	1991.85
PETRONET LN	245.85	248.65
P&G HYGIENE	10900.1	10887.7
PIDILITE IN	1199.6	1206.25
STEEL AUTHO	46.3	48.35
SBI LIFE IN	759.2	753.55
SHREE CEMEN	20815	21366
SIEMENS LTD	1247.35	1259.6
SHRIRAM TRA	1032.55	1077.5
UNITED BREW	1375.5	1380.8

లోక్‌సభ సచివాలయ పరిశోధన విభాగం డైరెక్టర్‌గా రంగారావు

సాక్షి, న్యూఢిల్లీ: లోక్‌సభ సచివాలయంలోని పరిశోధన, సమాచార విభాగం డైరెక్టర్‌గా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గుమ్మడిదల రంగారావు నియమితులయ్యారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఉత్తర్వులు జారీ చేశారు. రంగారావుది ప్రకాశం జిల్లా బ్రాహ్మణ నిడమానూరు. ఆయన ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించారు. రంగారావుకు ముప్పై ఏళ్లపాటు పార్లమెంట్‌లో పని చేసిన అనుభవం వుంది. కొంతకాలం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి శాఖలో పని చేశారు. పార్లమెంటరీ పరిశోధన, సమాచారం అంశానికి సంబంధించి అమెరికా, కెనడా, పోలాండ్ తదితర దేశాల్లో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుల్లో ఆయన రెండు సార్లు పాల్గొన్నారు. లోక్‌సభ సచివాలయంలో పరిశోధన, సమాచార విభాగం డైరెక్టర్ స్థాయికి ఎదిగిన మొదటి తెలుగు వ్యక్తి రంగారావు కావడం విశేషం. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పార్లమెంట్ సభ్యులు అభినందనలు తెలిపారు.

అచ్చెన్నాయుడి ఎన్నికను రద్దు చేయండి..

హైకోర్టులో వైఎస్సార్‌సీపీ నేత పేరాడ తిలక్ పిటిషన్

సాక్షి, అమరావతి / శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శ్రీకాకుళం జిల్లా టెక్కలి అసెంబ్లీ నియోజక వర్గ టీడీపీ ఎమ్మెల్యే అచ్చెన్నాయుడి ఎన్నికను సవాలు చేస్తూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పేరాడ తిలక్ హైకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి తనపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను నామినేషన్‌లో ప్రస్తావించడం తప్పనిసరని.. ఆయనపై ఉన్న క్రిమినల్ కేసులను అచ్చెన్నాయుడు దాచిపెట్టారని తెలిపారు. అనంతపురం జిల్లా, డి.హీరేహళ్ పోలీస్‌స్టేషన్‌లో 2007లో నమోదైన క్రిమినల్ కేసును అచ్చెన్నాయుడు తన ఎన్నికల అఫిడవిట్‌లో ప్రస్తావించలేదని చెప్పారు. ఈ కేసులో పోలీసులు దర్యాప్తు పూర్తిచేసి 2009లో చార్జిషీట్ కూడా దాఖలు చేశారని తెలిపారు. ఈ కేసును ఉపసంహరించుకునే నిమిత్తం గత టీడీపీ ప్రభుత్వం 2016లో జీవో కూడా జారీచేసిందని.. ఈ కేసు గురించి అచ్చెన్నాయుడికి తెలుసనేందుకు ఈ జీవోనే ప్రత్యక్ష సాక్ష్యంగా పేర్కొన్నారు. అనంతరం ఈ కేసు ప్రత్యేక కోర్టుకు బదిలీ అవగా.. అరెస్ట్ వారెంట్ కూడా జారీఅయిందని తెలిపారు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకుని అచ్చెన్నాయుడు ఎన్నికను రద్దు చేసి, తాను ఎన్నికైనట్లు ప్రకటించాలని ఆయన తన పిటిషన్‌లో కోర్టును అభ్యర్థించారు.

16న దివ్యదర్శనం, సర్వదర్శనం టోకెన్ల రద్దు

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, చంద్రగ్రహణం కారణంగా జూలై 16న దివ్యదర్శనం, సర్వదర్శనం టోకెన్లను టీటీడీ రద్దు చేసింది. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా జూలై 16న ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సర్వదర్శనం ఉండదు. చంద్రగ్రహణం కారణంగా సాయంత్రం 5 గంటల వరకే కంపార్ట్‌మెంట్లలోనికి భక్తులను అనుమతిస్తారు. రాత్రి 7 నుంచి మరుసటిరోజు ఉదయం 5 గంటల వరకు శ్రీవారి ఆలయ తలుపులు మూసి వేస్తారు. ఈ కారణంగా దివ్యదర్శనం, సర్వదర్శనం టోకెన్లను టీటీడీ రద్దు చేసింది. జూలై 17న ఉదయాత్పూర్వం 1.31 నుంచి 4.29 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. జూలై 17న ఉదయం 5 గంటలకు సుప్రభాతంతో ఆలయం తలుపులు తెరిచి శుద్ధిపుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం, అర్చన సేవలను ఏకాంతంగా చేపడతారు. మధ్యాహ్నం 12 గంటలకు సర్వదర్శనం ప్రారంభమవుతుంది.

For news in English
SAKSHI POST

Sarat Chandra IAS ACADEMY
PRELIMS + MAINS + INTERVIEW
UPSC Civil Services Coaching
Public Administration Optional by SAVEESH VARMA IPS
MAINS TEST SERIES - GROUP - 1 and UPSC
Inter + Degree + IAS
Opp. BSNL, M.G. Road Vijayawada | 9494688188

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP), and D. No. 5- 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503. Editor: V. Murali, Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23794.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ ॥ మంగళవారం
9-7-2019

త్రీ డీల్
సినిమా పేజీలో..

వెబ్‌లో పడ్డారు

ఎంటర్‌టైన్‌మెంట్ అనేది ఒక పెద్ద సాలెగూడు. యూజువలీ దాన్ని ప్రేక్షకులను పడేయడానికి వాడతారు. ప్రేక్షకులు పడాలంటే సూపర్ హీరోలు ఉండాలిగా. ఇప్పుడు హీరోయిన్‌లే వెబ్‌లో సూపర్ హీరోలు.

గతంలో సినిమాలు చూడాలంటే టెంట్ హాల్స్‌కు వెళ్లాల్సి వచ్చేది. తర్వాత థియేటర్లు వచ్చాయి. ఆపై టీవీల్లో సినిమాలు చూశాం. కంప్యూటర్‌లలో చూస్తున్నాం. ఇప్పుడు అరచేతిలోనే సినిమా ఉంది. సెల్‌ఫోన్‌లో సినిమాలు చూస్తున్నాం. సెల్‌ఫోన్‌లో చూడ్డం కోసమే తీసే సినిమాలూ తయారవుతున్నాయి. వెబ్ సిరీస్, వెబ్ మూవీస్ ఎంటర్ బటన్ దూరంలో ఉన్నాయి. సినిమా స్టార్స్ వీటిలో యాక్ట్ చేసి మరింత స్టార్‌డమ్ పొందుతున్నారు. సెల్‌ఫోన్ సూపర్‌స్టార్స్ వీరు.

ప్రతి ఇంట్లో కనీసం రెండు స్మార్ట్ ఫోన్లు ఉంటున్న రోజులు ఇవి. వినోదానికి సినిమాయే గతి అనే రోజులు మెల్లిగా తగ్గిపోతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. వెబ్ సిరీస్‌లు, యూ ట్యూబ్స్ చానెల్స్‌లోని వినోదాత్మక సరుకు పట్ల ప్రేక్షకులు ఆసక్తి చూపిస్తున్నారు. దాంతో సినిమా స్టార్లు ఈ ప్లాట్‌ఫామ్స్ మీద కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం వచ్చింది. బాలీవుడ్‌లో మొదలైన వెబ్ సిరీస్‌ల గాలి మెల్లిగా సౌత్‌కు కూడా వీస్తోంది. ముందుగా వెబ్ సిరీస్‌ల్లో నటిస్తున్న దక్షిణాది హీరోయిన్లను చూద్దాం.

ఇవి తెలుగు సిరీస్‌లు

హీరోయిన్ నిహారిక డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఊపును ముందుగానే పసిగట్టి ఎప్పుడో 'ముద్దపప్పు ఆవకాయ్' 'నాన్న కూచి' వంటి వెబ్ సిరీస్‌ల్లో నటించారు. ఇప్పుడు కూడా ఓ వెబ్ సిరీస్‌తో బిజీగా ఉన్నారట. కేవలం నటించడమే కాదు వెబ్‌సిరీస్‌లను ప్రొడ్యూస్ చేసే ఆలోచనలో కూడా ఉన్నారట నిహారిక. అలాగే తానూ ఓ వెబ్ సిరీస్‌ను ప్రొడ్యూస్ చేస్తున్నట్లు హీరో మంచు విష్ణు అనౌన్స్ చేశారు. ఇక ఇండియన్ సినిమాకి గర్వకారణమైన 'బాహుబలి' కూడా వెబ్‌లోకి రానుంది. దర్శకులు దేవా కట్టా, ప్రవీణ్ సత్తారు 'బాహుబలి'ని డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో చూపించడానికి సన్నాహాలు చేస్తున్నారు. హీరో సందీప్ కిషన్ కూడా 'ది ఫ్యామిలీ మ్యాన్' పేరుతె ఓ వెబ్ సిరీస్ చేశారు. అయితే హిందీలో తీసిన ఈ సిరీస్ తెలుగు, తమిళ భాషల్లో అనువాదమవుతోంది. అప్పుడప్పుడూ వెండితెర మీద కనిపిస్తున్న అమల ఇటీవల 'హై ప్రిస్టెస్' అనే వెబ్ సిరీస్‌లో నటించారు. ఇందులో వరలక్ష్మీ శరత్‌కుమార్ కూడా నటించారు. మంచు లక్ష్మీ నటించిన 'మిసెస్ సుబ్బలక్ష్మీ' అనే వెబ్ సిరీస్ గురించి ప్రస్తావించాలి. హీరో రానా రెండేళ్ల క్రితమే 'సోషల్' అనే వెబ్ సీరిస్‌లో నటించారన్నది మర్చిపోకూడని విషయం. జగపతిబాబు ఆ మధ్య 'గ్యాంగ్‌స్టార్స్' అనే వెబ్ సిరీస్‌లో నటించారు. ఇంకా నవదీప్, తేజస్వి వంటి వారు కూడా వెబ్ సిరీస్‌ల్లో మెరిసిన వారే. ఇటీవల జేడీ చక్రవర్తి 'ఏ' వెబ్ సిరీస్‌ను తీస్తున్నట్లు చెప్పారు. తెలుగులోని కొన్ని అగ్ర నిర్మాణ సంస్థలు కూడా వెబ్ సిరీస్‌ల ద్వారా ఆడియన్స్‌కు మరింత దగ్గరవ్వాలనే ఆలోచనలో ఉన్నాయని తెలిసింది.



బాలీవుడ్ హీరోలు చాలా జోరుగా వెబ్ సిరీస్ చేస్తున్నారు. అక్షయ్‌కుమార్ 'ది ఎండ్' అనే యాక్షన్ సిరీస్‌తో డిజిటల్ ఎంట్రీ ఇవ్వనున్నారు. అర్జున్ రాంపాల్ (ది ఫైనల్ కాల్), జాకీ ష్రాఫ్ (క్రిమినల్ జస్టిస్), ఇమ్రాన్ హష్మి (బ్రూడ్ ఆఫ్ బ్లెడ్), హ్యూమా ఖరేషీ (లేలా) ఈ ఏడాది వెబ్ సిరీస్‌లతో బిజీగా ఉన్నారు. సైఫ్ అలీ ఖాన్, నవాజుద్దీన్ సిద్ధిఖ (సేక్రెడ్ గేమ్స్), కల్కి కోచిలెన్ (స్ట్రోక్) సిరీస్‌తో ఇప్పటికే పేరు గడించారు. నిమ్రత్ కౌర్, రాధికా ఆప్టే, పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, వివేక్ ఒబెరాయ్, రిచా చద్దా, అంగద్ బేడీ, రాజ్‌కుమార్ రావు, జూహీ చావ్లా.. ప్రస్తుతానికి ఈ వెబ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రపంచంలో ఉన్న ఇతర బాలీవుడ్ నటులుగా చెప్పుకోవచ్చు. ఈ జాబితా వచ్చే ఏడాదికి మరింత పెరగవచ్చనడంలో సందేహం లేదు.

ఫస్ట్ హాలిడే

ఒక అమ్మాయి, ముగ్గురు అబ్బాయిలు ఓ హాలిడే ట్రిప్‌కు వెళ్లారు. ఫుల్ జోష్‌లో ఉన్నారు. ఇంతలో అనుకోని సంఘటనలు. అంతే! వారి ఆనందం అంతా ఆవిరైపోయింది. ఆ సంఘటనల సమాహారంతోనే 'హాలిడే' అనే వెబ్ సిరీస్ తెరకెక్కుతోంది. 'హార్ట్ ఎటాక్' (2014) సినిమాలో గ్లామరస్‌గా కనిపించి కుర్ర కారు గుండెలపై ఎటాక్ చేసిన అదా శర్మ ఇందులో ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం మారిషస్‌లో షూటింగ్ జరుగుతోంది. ఇటీవల ట్రైలర్ విడుదల అయ్యింది. ఈ వెబ్ సిరీస్ కోసమే డిఫరెంట్ హెయిర్ స్టైల్‌ను చేయించుకున్నారు అదా. వెబ్ సిరీస్‌లో నటించడం అదాకు ఇదే తొలిసారి. ఇక సినిమాల విషయానికి వస్తే ఇటీవల విడుదలైన 'కల్కి'లో నటించారు. అటు 'కమాండో 3', 'మెన్ టు మెన్', 'బైపాస్ రోడ్' సినిమాల్లో నటిస్తూ బాలీవుడ్‌లోనూ బిజీగా ఉన్నారు అదా.

నిత్యా ఊపిరి

భిన్నమైన పాత్రలు చేసే హీరోయిన్స్ జాబితాలో నిత్యామీనన్ ముందు వరసలో ఉంటారు. 'అ!' సినిమాలో నిత్యా లెస్బియన్‌గా నటించడం ఒక ఉదాహరణ. సౌత్‌లో తనకంటూ స్పెషల్ బ్రాండ్‌ను సంపాదించుకున్న మలయాళ సుందరి ఇప్పుడు సెల్‌ఫోన్ ఆడియన్స్‌కు కూడా దగ్గర కావడానికి 'బ్రీత్' సెకండ్ సీజన్ వెబ్ సీరిస్‌కు ఊ కొట్టారు. ఈ సెకండ్ సీజన్‌లో నిత్యామీనన్ వంతు షూటింగ్ కూడా పూర్తయింది. నిత్యాకు ఇదే ఫస్ట్ వెబ్ సిరీస్. మయాంక్ శర్మ దర్శకత్వం వహించిన 'బ్రీత్ 2'లో అభిషేక్ బచ్చన్, అమిత్ సాద్, శ్యామి ఖేర్ ముఖ్యపాత్రల్లో నటించారు. ప్రముఖ బాలీవుడ్ హీరో అభిషేక్ బచ్చన్‌కు కూడా ఇదే తొలి వెబ్ సిరీస్. 'బ్రీత్' ఫస్ట్ సీజన్‌లో మాధవన్ నటించారు. ఈ ఏడాది హిందీ తెరకూ పరిచయం కానున్నారు నిత్యామీనన్. ఆమె నటించిన హిందీ చిత్రం మిషన్ మంగళ్' ఆగస్టు 15న విడుదల కానుంది.

వెబ్ మణి

'పెళ్లైన కొత్తలో' (2006), 'యమదొంగ' (2007), 'గోలీమార్' (2010) చిత్రాలలో నటించి ఒకప్పుడు దక్షిణాదిలో బిజీ హీరోయిన్లలో ఒకరిగా ఉన్న ప్రియమణి ఇప్పుడు డిజిటల్‌లో బిజీ కావాలని ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే 'ది ఫ్యామిలీ మేన్' వెబ్ సిరీస్‌లో నటించడం కూడా మొదలుపెట్టారు. ఇందులో ప్రియమణితో కలిసి బాలీవుడ్ నటుడు మనోజ్ బాజ్‌పాయ్ నటిస్తున్నారు. రాజ్ అండ్ డీకే దర్శకులు. మనోజ్ బాజ్‌పాయ్‌కి కూడా ఇదే తొలి వెబ్ సిరీస్.

గిల్టీ కియారా

'భరత్ అనే నేను', 'వినయ విధేయ రామ' చిత్రాల్లో హీరోయిన్‌గా నటించిన కియారా అద్వానీని తెలుగు ప్రేక్షకులు అంత సులభంగా మర్చిపోలేరు. ఇప్పటికే బాలీవుడ్‌లో క్రేజ్ సంపాదించుకున్న కియారా గత ఏడాది 'లస్ట్ స్టోరీస్'లో నటించి పాపులారిటీ సంపాదించుకున్నారు. ఇప్పుడు 'గిల్టీ' అనే మరో వెబ్ ఫిల్మ్‌కి సైన్ చేశారు కియారా. రుచి నరైన్ దర్శకత్వం వహిస్తున్నారు. సిటీకి కొత్తగా వచ్చిన ఓ పల్లెటూరి అమ్మాయికి కాలేజీలో ఎదురైన చేదు అనుభవాల నేపథ్యంలో ఈ వెబ్ ఫిల్మ్ తెరకెక్కుతోంది.

తమిళంలో ప్రసిద్ధ నవల 'పొన్నియిన్ సెల్వన్' ఆధారంగా పలువురు ప్రముఖ దర్శకులు సినిమాలు తీయాలనుకున్నారు. ఈ జాబితాలో ఇటీవల మణిరత్నం పేరు కూడా చేరింది. ఆయన ఆల్రెడీ వర్క్ స్టార్ట్ చేశారని కోలీవుడ్ టాక్. మరోవైపు రజనీకాంత్ కుమార్తె సౌందర్యా రజనీకాంత్ ఈ నవల ఆధారంగా ఓ వెబ్ సిరీస్‌ను తెరకెక్కిస్తున్నారు. సూరియ ప్రతాప్ దర్శకత్వం వహిస్తున్నారు.

కరిష్మా మెంటల్ హుడ్



1990లలో బాలీవుడ్‌లో అగ్ర కథానాయికగా వెలిగిన కరిష్మా కపూర్ 2013 తర్వాత హీరోయిన్‌గా చేయలేదు. కొన్ని సినిమాల్లో మాత్రం అతిథి పాత్రలు చేశారు. కానీ ఒక ఫుల్ లెంగ్త్ రోల్ చేయాలనే ఆకలితో ఆమె తిరిగి కెమెరా ముందకు వచ్చారు. 'మెంటల్ హుడ్' అనే వెబ్ సిరీస్‌లో నటించారు. ఇందులో కరిష్మా వంతు షూటింగ్ కూడా పూర్తయింది. ముంబైలోని ఓ సాధారణ గృహిణి తన ముగ్గురు పిల్లల అలనాపాలనా చూడటానికి ఓ తల్లిగా మానసికంగా ఎన్ని సమస్యలను ఎదుర్కొంటుంది అనే అంశాల ఆధారంగా ఈ వెబ్ సిరీస్‌ను తెరకెక్కించారు.

– ముసిమి శివాంజినేయులు

ఇరుకు మాటలు

ముందుకు రావొద్దా?

అన్నిరంగాల్లో మహిళలు ఇప్పుడిప్పుడే ముందడుగు వేస్తున్నారు. అడుగడుగునా ఎదురవుతున్న ప్రతిబంధకాలను అధిగమిస్తూ, సవాళ్లను స్వీకరిస్తూ సమాన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అతివలు వడివడిగా ముందుకు సాగుతున్నారు. అయితే ప్రగతి పథాన పరుగిడుతున్న పడతులకు ప్రతిచోటా ప్రోత్సహించే పరిస్థితులు కనబడటం లేదు. పితృస్వామ్య వ్యవస్థలో జీర్ణించుకుపోయిన పురుషాంహకారం మహిళలకు ఆటంకాలు సృష్టిస్తుండటం నేటికీ ఆగలేదు. రాజస్తాన్ రాజధాని జైపూర్‌లో ఆలస్యంగా వెలుగు చూసిన ఘటనే ఇందుకు సాక్షీభూతంగా నిలుస్తోంది.

'రాజ్ మెడికాన్ 2019' సదస్సు చివరి రోజు ప్రేరణాత్మక ప్రసంగం చేసేందుకు వచ్చిన మోటివేషనల్ గురు స్వామి జ్ఞానవాత్సల్య చిటపటలాడుతూ వెళ్లిపోయారు. ఆయనగారి అసహనానికి కారణం మహిళామణులు. స్వాములోరు అక్కడకు రావడమే ఒక షరతు మీద వచ్చారు. ఆయన పెట్టిన నిబంధనకు నిర్వాహకులు కూడా ఒప్పుకున్నారు. జ్ఞానవాత్సల్య పెట్టిన షరతు గురించి తెలియక తరుణీమణులంతా 'ముందుకు' రావడంతో ఆగ్రహించిన ఆయన అక్కడి నుంచి మౌనంగా వెళ్లిపోయారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), ఆల్ రాజస్థాన్ ఇన్–సర్వీసెస్ డాక్టర్స్ అసోసియేషన్ (ఏఆర్ఐఎస్‌డీఏ) సంయుక్తంగా జూన్ 29 నుంచి 30 వరకు రెండు రోజుల పాటు 26వ 'రాజ్ మెడికాన్ 2019' సదస్సును నిర్వహించాయి. నేటి సమాజంలో వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దారి చూపాలన్న లక్ష్యంతో జైపూర్‌లోని బిర్లా ఆడిటోరియంలో ఈ సదస్సును జరిపారు. చివరిరోజు కార్యక్రమంలో భాగంగా స్వామి జ్ఞానవాత్సల్య ప్రసంగాన్ని ఏర్పాటు చేశారు నిర్వాహకులు. ప్రసంగించేందుకు ఆడిటోరియంలోకి అడుగుపెట్టిన ఆయన.. ముందు వరుసలో మహిళలు కూర్చొని ఉండటం చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమీ మాట్లాడకుండానే అక్కడి నుంచి నిష్క్రమించారు. ఆడిటోరియంలోని ముందు వరుసల్లో మహిళలు కూర్చోవడానికి వీల్లేదని కార్యక్రమం ప్రారంభం కావడానికే ముందే నిర్వాహకులకు ఆయన హుకుం జారీచేశారు. తీరా అక్కడికి వచ్చిన తర్వాత ఆయన అభీష్టానికి వ్యతిరేకంగా జరగడంతో ప్రసంగించకుండానే వెళ్లిపోయారు.

ముందు ఏడు.. తర్వాత మూడు

''స్వామి జ్ఞానవాత్సల్య ప్రేరణాత్మక మాటలు వినేందుకు చాలామంది మహిళలు మొదటి మూడు వరుసల్లో కూర్చుకున్నారు. మహిళలు మొదటి ఏడు వరుసల్లో కూర్చోరాదని హఠాత్తుగా నిర్వాహకులు ప్రకటన చేశారు. మొదటి మూడు వదిలిపెట్టి నాలుగో వరుస నుంచి వనితలు కూర్చోవాలని తర్వాత మరోసారి ప్రకటించారు. ఈ గందరగోళం ఏంటని నిర్వాహకులను మహిళా వైద్యులు అడగ్గా.. ఇది స్వామి జ్ఞానవాత్సల్య పెట్టిన షరతు అని సమాధానమిచ్చారు. ''పోనీలే పెద్దాయన ప్రసంగం బాగా చేస్తాడు కదా అని ఆయన పెట్టిన నిబంధనకు అంగీకరించేందుకు మేమంతా సిద్ధమయ్యాం. డిమాండ్లు ఒప్పుకున్న తర్వాత కూడా ప్రసంగం చేయకుండా జ్ఞానవాత్సల్య వెళ్లిపోయారు!'' అని ఆయన నిర్వాకాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన డాక్టర్ రీతు చౌదరి వివరించారు. మహిళలు ముందు వరుసలో ఆసీనులయ్యారన్న అసహనంతోనే జ్ఞానవాత్సల్య ప్రసగించకుండానే వెనుదిరిగారని ఏఆర్ఐఎస్‌డీఏ ప్రతినిధి డా. అజయ్ చౌదరి ధ్రువీకరించారు.

మా జోలికి రాకండి

స్వామి జ్ఞానవాత్సల్య పురుషాధిక్య వైఖరిపై మహిళా వైద్యులు విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టారు. తాము ముందు కూర్చున్నామన్న ఒకే ఒక్క కారణంతో ఆయన వెళ్లిపోవడం ఏంటని ప్రశ్నించారు. అందరికీ సుద్దులు బోధించే స్వామిజీలు కూడా ఆడవాళ్లను చులకనగా చూడటం ఏమాత్రం సమర్థనీయం కాదని నిరసించారు. ''మహిళలపై వివక్షను ఒప్పుకోబోము'' అన్నారు అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం కార్యదర్శి, సీపీఐ పొలిట్‌బ్యూరో సభ్యురాలు, లిబరేషన్ మాస పత్రిక సంపాదకురాలు కవితా కృష్ణన్. ''స్త్రీలను ద్వేషించే ఇటువంటి ఆజ్ఞలు సైన్స్, మెడికల్ రంగంలోనే కాదు ఎక్కడా అనుమతించం. తాము 19వ శతాబ్దంలోనే ఉన్నట్టే ఉంటామని ఎవరైనా అంటే అటువంటి వారిని అలాగే ఉండిపొమ్మంటాం. కానీ మహిళలను ఇందులోకి లాక్కండి. వివక్షకు గురి చేసే ఆదిమ కాలం నాటి భావజాలాన్ని ప్రతిబింబించే విధంగా ఆధునిక వనితలు ఉండరు. వైద్య, సాంకేతిక రంగాలకే కాదు అన్నిటికీ ఇది వర్తిస్తుందని గుర్తుపెట్టుకోండి'' అని కవితా కృష్ణన్ గళమెత్తారు.

వివక్ష తగునా..?

స్వామి జ్ఞానవాత్సల్య వ్యవహరించిన తీరుపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. మహిళలను వివక్షకు గురిచేయకుండా స్వామికి సెల్ఫ్ మోటివేషన్ అవసరమని, చేసుకోవాలని చురకలు అంటించారు. ఇటువంటి వారు చెప్పే ప్రబోధాలను బహిష్కరించాల్సిన అవసరముందన్నారు. విద్యాధికులైన డాక్టర్లే ఇటువంటి వివక్షను ఎదిరించకపోతే వారి కంటే నిరక్షరాస్యులే నయమనిపిస్తారని నినదించారు. ఇలాంటి స్వాములు చెప్పే హితవచనాల కన్నా తాము చేసే సేవలే అమూల్యమైనవని డాక్టర్లు గుర్తించాలని సూచించారు. ఇరుకు మనస్తత్వం కలిగిన ఇలాంటి స్వాములు మహిళలకు జీవనగమ్యాలను నిర్దేశిస్తామనడం గర్హనీయమని కుండబద్దలు కొట్టారు. 'తల్లి లేకుండానే ఆయన ఈ లోకంలోకి వచ్చారా?' అని ట్విటర్‌లో ఓ మహిళ ఘాటుగా ప్రశ్నించారు. స్త్రీల పట్ల వివక్ష భావన కలిగిన ఇటువంటి వ్యక్తిని వైద్యులు తమ సదస్సుకు ఆహ్వానించకుండా ఉంటే బాగుండేదని మరొకరు అభిప్రాయపడ్డారు.

ఈ మొత్తం వ్యవహారంపై స్వామి జ్ఞానవాత్సల్య ఇప్పటివరకు స్పందించలేదు.

– పోడూరి నాగ శ్రీనివాసరావు,
సాక్షి వెబ్ డెస్క్

చెట్టు నీడ

మాటకున్న శక్తి

అదొక గ్రామం. ఆ ఊరి మధ్యలో ఓ రచ్చబండ. దాని మీద కూర్చున్నారు ఓ సాధువు. ఆయనను చూడడానికి గ్రామపెద్దలు కొందరు అక్కడికి చేరుకున్నారు. వారు అడుగుతున్న సందేహాలకు ఆయన సమాధానాలు చెప్తున్నారు.

ఇంతలో ఓ మహిళ ఆందోళనగా వచ్చి నమస్రించి ''స్వామీ అనారోగ్యంతో బాధ పడుతున్న నా కొడుకు త్వరలోనే కోలుకునేలా చేయాలి'' అని ఎంతో వినయంగా అడిగింది.

సాధువు ''నీ కొడుకును తీసుకురా'' అని ఆమెతో చెప్పారు.

''అలాగే''నని ఆ మహిళ ఇంటికెళ్ళి తన బిడ్డను తీసుకువచ్చి సాధువుకు చూపించింది.

సాధువు ఆ బిడ్డను ఆశీర్వదించారు. ఇదంతా చూస్తున్న ఒకడు లేచి ''ఆ బిడ్డ జబ్బు మీ ఆశీస్సులతో మటుమాయమవుతుందా'' అని హేళనగా అడిగాడు..

''నీకేం తెలుసు... నువ్వొట్టి మూర్ఖుడవు... నోరు మూసుకుని కూర్చో'' అన్నాడు సాధువు.

అతనికి చాలా కోపం వచ్చింది. ముఖం కందగడ్డలా ఎర్రబడింది. అతని మనసుని గ్రహించిన సాధువు తిన్నగా అతని వద్దకు వచ్చారు.

''నేనన్న మాటలు నీకు కోపమూ, నా మీద అసహ్యమూ తెప్పించినప్పుడు నేను చెప్పే మంచి మాటలు ఎందుకు మేలు చేకూర్చవనుకుంటున్నావు...'' అని అడిగారు చిర్నవ్వుతో.

ఆ మాటలతో అతనికి మాటకున్న శక్తి బోధపడి తలవంచుకున్నాడు. మనం మాట్లాడే ప్రతి మాటకూ ఓ శక్తి ఉంటుందనేది కచ్చితం.

– యామిజాల జగదీశ్

సాక్షి ఫ్యామిలీ సినిమా
విజయవాడ ॥ మంగళవారం
9-7-2019

● రామ్‌చరణ్

రామ్‌చరణ్ ఇన్...

స్టార్లు ఏం చేస్తుంటారు? ఏ సినిమాలు చేస్తున్నారు? ఎక్కడ వెకేషన్‌లో ఉన్నారు అనే అప్‌డేట్స్ అభిమానులకు ఎప్పుడూ ఆసక్తిగానే ఉంటాయి. సోషల్ మీడియా ద్వారా స్టార్స్ అందుబాటులోకి రావడం అభిమానులకు పండగలాంటిదే. ఫేస్‌బుక్, ట్వీటర్, ఇన్‌స్టాగ్రామ్ ఇలా విభిన్న యాప్స్‌లో అకౌంట్స్ ఓపెన్ చేసి తమ గురించిన అప్‌డేట్స్ తెలియజేస్తున్నారు. ఆల్రెడీ ఫేస్‌బుక్‌లో యాక్టివ్‌గా ఉంటారు రామ్‌చరణ్. తన సినిమాలు, డైట్.. ఇలా చాలా విషయాలను ఫ్యాన్స్‌తో పంచుకుంటుంటారు. తాజాగా రామ్‌చరణ్ ఫొటో షేరింగ్ యాప్ ఇన్‌స్టాగ్రామ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. తొలి పోస్ట్‌గా తన స్టిల్‌ను అప్‌లోడ్ చేశారు. ఇక 'ఆర్‌ఆర్‌ఆర్, సైరా' అప్‌డేట్స్ అన్నీ ఇందులో షేర్ చేస్తారని ఫ్యాన్స్ ఊహిస్తున్నారు.

నన్ను నేను చూసుకుని రెండేళ్లయింది!

''నేను నమ్మిన కథను అందరూ నమ్మాలని లేదు. అందుకే ఈ సినిమాకి నేనూ ఓ నిర్మాతగా చేశా. వేరే వాళ్ల డబ్బులు పెట్టినప్పుడు నేను చెప్పిందే కరెక్ట్ అని వాదించలేను. ఒక్కొక్కళ్ల ఐడియాలజీ ఒక్కోలా ఉంటుంది. నిజం చెప్పాలంటే ఈ సినిమా విజయం పట్ల పూర్తి నమ్మకంతో ఉన్నాను'' అన్నారు సందీప్ కిషన్. కార్తీక్ రాజు దర్శకత్వంలో దయా పన్నెం, వీజీ సుబ్రహ్మణ్యన్‌లతో కలసి సందీప్ కిషన్ హీరోగా నటించి, నిర్మించిన చిత్రం 'నిను వీడని నీడను నేను'. ఈ నెల 12న ఈ చిత్రాన్ని ఎ.కె.ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మాత అనిల్ సుంకర విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా సందీప్ చెప్పిన విశేషాలు.

● సందీప్ కిషన్

● నాకు హారర్ సినిమాలు చూడటం ఇష్టం, కానీ ఎప్పుడూ నటిస్తాను అనుకోలేదు. ఆ సినిమాల్లో నటించటం ఇష్టం ఉండదు కూడా. అయితే ఈ సినిమా కథలో హారర్‌ను మించి చాలా ఎంటర్‌టైన్‌మెంట్ ఉండటం వల్ల చేయాలనుకున్నాను. అయితే కామెడీ కోసం కామెడీ అన్నట్లు ఉండదు. హారర్ అనేది యూనివర్శల్ జానర్.

● ఈ చిత్రంతో నేను పర్సనల్‌గా ఎంతో కనెక్ట్ అయ్యాను. ఈ సినిమా కథ 2043లో ప్రారంభం అవుతుంది. అక్కడి నుండి 2017కు వస్తుంది. అలా ఫ్యూచర్‌కు, ప్రజెంట్‌కు మారుతూ ఉంటుంది. హారర్‌ను దాటి ఒక ఎమోషనల్ కంటెంట్ ఈ సినిమాలో ఉంటుంది.

● గత రెండేళ్లలో నేను నటించిన ఒక్క సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద నిలవలేకపోయింది. అందుకే ఈ రెండేళ్లలో నన్ను నేను స్క్రీన్ మీద ఒక్కసారి కూడా చూసుకోలేదు. ఆఖరు సారిగా నన్ను నేను చూసుకొంది 'నక్షత్రం' సినిమాలో. ఈ శుక్రవారం చాలా హ్యాపీగా థియేటర్‌కి వెళ్లి నన్ను నేను చూసుకుంటాను. ఈ సినిమాకి మొదటి నుండి ఓ ప్లానింగ్ ప్రకారం అన్ని పనులు దగ్గరుండి నేనే చూసుకున్నాను. ఫస్ట్ టీజర్ బావుండాలి, తర్వాత టీజర్ కంటే ట్రైలర్ బావుండాలి, ఫైనల్‌గా ఈ రెంటికంటే సినిమా బావుండాలి. ఇదే నా ఫైనల్ ప్లాన్. థియేటర్‌కి వచ్చిన ప్రేక్షకుడు ఎక్కడా అసంతృప్తితో వెళ్లకూడదు.

● మా దర్శకుడు కార్తీక్ రాజుకు 46ఏళ్లు. 'ఒక్కడు', 'అంజి', 'సైనికుడు' సినిమాలకు సీజీ వర్క్ చేసే టీమ్‌లో పనిచేశారు. నెలకు రెండున్నర లక్షల జీతం. అంత కంఫర్టబుల్ లైఫ్‌ను వదిలిపెట్టి ఆయన ఫ్యామిలీ దగ్గరకెళ్లి నాకు డైరెక్టర్ అవ్వాలని ఉంది అని చెప్పి ఎనిమిదేళ్ల క్రితం ఆ ఉద్యోగం నుండి బయటకు వచ్చారు. ఆ కల ఏడు సంవత్సరాల తర్వాత పట్టాలెక్కి ఈ శుక్రవారం 'నిను వీడని నీడను నేను' సినిమాగా రిలీజవుతోంది.

● ఎండ్ ఆఫ్ ది డే ఏదొచ్చినా ఫేస్ ఆఫ్ ది ఫిల్మ్ నేనే. అందుకని ఎక్కువగా కల్పించుకుంటే ఇన్‌వాల్వ్ అవుతున్నాడు అంటారు. ఇన్‌వాల్వ్ కాకపోతే ఏదన్నా నెగిటివ్ వస్తే ఆ నింద నాకే వస్తుంది. అందుకే నేనే నిర్మించాలని అన్నీ సెట్ చేసుకున్న ప్రాజెక్ట్ ఇది. ఇప్పటి వరకు నిర్మాణంలో నేను ఇన్‌వాల్వ్ అయి చేసిన 5 ప్రాజెక్టుల్లో 4 పాస్ అయ్యాను.

● మా అమ్మా,నాన్నలతో నా సినిమాల గురించి డిస్కస్ చేయను. ఎందుకంటే సినిమాకు సంబంధించిన ఒత్తిడి మామూలు వాళ్లకి అర్థం కావు. నేను తప్పు చేసినా మంచి చేసినా అది నేనే తీసుకొంటాను. సినిమా ఆడింది అంటే అది టీమ్ ఎఫర్ట్, ఆడలేదు అంటే నాదే తప్పు. నేను వర్క్ గురించి ఎవరితో అయినా డిస్కస్ చేస్తాను అంటే మా చెల్లెలు మౌనికాతోనే. ఆమె ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ ఈరోస్‌లో అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా చేస్తోంది. తను చాలా తెలివైనది. అందుకే కథ గురించి ఆమెతో డిస్కస్ చేస్తాను.

● మనకు అవకాశాలు రావు, మనమే సృష్టించుకోవాలి. ఇండస్ట్రీకి వచ్చినప్పుడు నేను ఎవరికీ తెలియదు. 'స్నేహగీతం', 'ప్రస్థానం' సినిమాలు రిలీజయ్యాక సందీప్ అనే నటుడు ఒకడున్నాడు అని అందరికీ తెలిసింది.

● 'ది ఫ్యామిలీ మ్యాన్' బిగ్గెస్ట్ బడ్జెట్‌తో అమెజాన్‌కు ఓ వెబ్ సిరీస్ చేశాను. అందులో నేను కమాండో పాత్రలో నటించాను. హిందీలో తీసిన ఆ వెబ్ సిరీస్ తెలుగు, తమిళం లోనూ విడుదలవుతుంది. బాలీవుడ్ దర్శకుడు రాజ్.డి.కె దర్శకత్వం వహించారు.

● విలన్‌గా చేయాలనే ఆలోచన లేదు. దానివల్ల నాకు ఏ ఉపయోగం ఉండదు కూడా. సందీప్ కిషన్ ఎవరో దాదాపు 60 శాతం మంది తెలుగు ప్రేక్షకులకు తెలుసు. దాన్ని 90 శాతం మందికి తెలిసేలా చేయాలనేది నా ఆశ. ప్రస్తుతం జి.నాగేశ్వర్ రెడ్డితో 'తెనాలి రామకృష్ణ' సినిమా చేస్తున్నాను. ఇంకో 20 రోజులు షూటింగ్ చేస్తే పూర్తవుతుంది. ఇది మంచి హ్యూమరస్ స్టోరీ.

● మంచు విష్ణు

ఫోర్ కొట్టారు

మంచు విష్ణు ఫోర్ కొట్టారు. క్రికెట్ ఆడటం మొదలెట్టారా? అంటే కాదు. ఒకే రోజు నాలుగు ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేసి ఫోర్ కొట్టారు. నటుడిగా, నిర్మాతగా ఈ నాలుగు ప్రాజెక్టులను ప్రారంభించారు. ఇందులో ఒకటి హాలీవుడ్ చిత్రం, ఒకటి వెబ్ సిరీస్ కావడం విశేషం. జెఫ్రీ చిన్ దర్శకత్వం వహించనున్న ఈ సినిమాలో విష్ణుతో పాటు మరికొంత మంది హాలీవుడ్ నటీనటులు నటించనున్నారు. అలాగే పలువురు హాలీవుడ్ టెక్నీషియన్లు ఈ సినిమాకు పని చేయనున్నారు. మరో సినిమాలో విష్ణు, కాజల్ హీరో హీరోయిన్లుగా నటించనున్నారు. ఐటీ ఇండస్ట్రీలో జరిగిన 2,800 కోట్ల స్కామ్ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కనుందట. ఇంకో సినిమాని నిర్మించనున్నారు. 'మీ రా రోడ్' అనే టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ సినిమాతో సుబ్బరాజు అనే దర్శకుడు పరిచయం కానున్నారు. ఆంధ్రప్రదేశ్ విడిపోక ముందు జరిగే పొలిటికల్ థ్రిల్లర్ జానర్‌లో వెబ్ సిరీస్‌ని నిర్మించనున్నారు. శ్రీకాంత్ ప్రధాన పాత్రలో నటించనున్న ఈ వెబ్ సిరీస్‌కు పరుచూరి గోపాల కృష్ణ స్క్రీన్‌ప్లే సమకూరుస్తున్నారు. ''రెండేళ్లుగా ఈ పనిలో నిమగ్నమై ఉన్నాను. మీ అందరి శుభాకాంక్షలు కావాలి'' అన్నారు విష్ణు.

త్రీ డీల్!

సౌత్‌లో ప్రస్తుతం సూపర్ పాపులర్ హీరోయిన్స్ లిస్ట్‌లో పూజాహెగ్డే ఒకరు. వరుసగా టాప్ స్టార్స్ అందరితో జోడీ కడుతున్నారు. బాలీవుడ్‌లో 'హౌస్‌ఫుల్ 4' సినిమా పూర్తి చేశారు. ప్రస్తుతం వినిపిస్తున్న వార్తేంటంటే బాలీవుడ్ 'బడా ప్రొడక్షన్ హౌస్ నడియాడ్‌వాలా గ్రాండ్ సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్'తో మూడు సినిమాల డీల్ కుదుర్చుకున్నారట. జుడ్వా, హౌస్‌ఫుల్, 2 స్టేట్స్, కిక్, భాఘీ చిత్రాలను నిర్మించిన సాజిద్ నడియాడ్‌వాలా ఈ మూడు చిత్రాలను భారీ లెవెల్లో నిర్మించనున్నారట. హౌస్‌ఫుల్ తర్వాత ఓ యాక్షన్ సినిమాను ఈ బ్యానర్‌లో పూజా హెగ్డే చేయబోతున్నారని తెలిసింది. ఈ సినిమా కోసం రెండు నెలల భారీ డేట్స్ కూడా ఇచ్చారట. ఇందులో ఎన్నో స్టంట్స్ ఉండబోతున్నాయని, వాటిని పూజా స్వయంగా చేయబోతున్నారని తెలిసింది. యాంజెలీనా జోలీ నటించిన హాలీవుడ్ ఫ్యాంటసీ థ్రిల్లర్ 'టూంబ్ రైడర్' తరహాలో ఈ చిత్రకథ సాగనుందట. త్రీ మూవీస్ డీల్‌లో భాగంగా చేసిన సినిమాలు సక్సెస్ అయితే పూజ బాలీవుడ్‌లోనూ టాప్ లిస్ట్‌లో నిలబడడం ఖాయం.

● పూజా హెగ్డే

పదిహేను వందల కోట్ల రామాయణం


● రవి ఉడయార్, నమిత్ మల్హోత్రా, అల్లు అరవింద్, మధు మంతెన, నితీష్ తివారి

చిన్నప్పటి నుంచి రామాయణాన్ని, అందులోని పాత్రలను కథలు కథలుగా వింటూనే ఉన్నాం. అందులో కొన్ని ఘట్టాలను పలు పౌరాణిక సినిమాల్లో చూశాం. ఇప్పుడు పూర్తి స్థాయి రామాయణాన్ని 3డీలో తెరకెక్కించడానికి రంగం సిద్ధమైంది. 'దంగల్' ఫేమ్ నితీష్ తివారీ, 'మామ్' ఫేమ్ రవి ఉడయార్ ఈ లైవ్ యాక్షన్ 3డీ చిత్రాన్ని డైరెక్ట్ చేయనున్నారు. గతంలో 40 కోట్ల భారీ (అప్పటి మార్కెట్ వాల్యూ) బడ్జెట్‌తో 'మగధీర', బాలీవుడ్ మొదటి వంద కోట్ల చిత్రం 'గజిని' నిర్మించిన గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ ఈ భారీ రామాయణానికి ఓ నిర్మాత కావడం విశేషం. ఇప్పుడు 1500 కోట్ల భారీ బడ్జెట్‌తో బాలీవుడ్ సంస్థ ప్రైమ్ ఫోకస్ అధినేత నమిత్ మల్హోత్రాతో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. మధు మంతెన నిర్మాణ బాధ్యతలను చేపట్టనున్నారు. ''మూడేళ్లుగా ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో హిందీ, తెలుగు, తమిళ, మలయాళ, పంజాబీ నటులు నటించనున్నారు. ప్యాన్ ఇండియా చిత్రంగా 'రామాయణ్'ని రూపొందించబోతున్నాం. మూడు భాగాలుగా తెరకెక్కబోయే ఈ చిత్రం మొదటి భాగం 2021లో రిలీజ్ కానుంది. ఒక్కో భాగానికి 500 కోట్ల బడ్జెట్‌ను కేటాయించనున్నాం'' అని చిత్రబృందం ప్రకటించింది.

డబుల్ ఇస్మార్ట్ తీస్తాం

- పూరి జగన్నాథ్

● నభా నటేశ్, పూరి జగన్నాథ్, రామ్, చార్మి, నిధీ అగర్వాల్

''రామ్‌కి సినిమా తప్ప మరో ధ్యాస ఉండదు. ప్రతి షాట్‌ను వంద శాతం మనసు పెట్టి చేస్తాడు. 'టెంపర్' సినిమా తర్వాత నాకు మంచి హిట్ పడలేదు. విపరీతమైన ఆకలితో ఉన్నప్పుడు రామ్ దొరికాడు. తను రామ్ పోతినేని కాదు.. రామ్ చిరుతపులి. ప్రేక్షకుల ఆశీర్వాదంతో మా సినిమా పెద్ద హిట్ అయ్యి.. డబుల్ ఇస్మార్ట్ సినిమా తీయాలి '' అని డైరెక్టర్ పూరి జగన్నాథ్ అన్నారు. రామ్ పోతినేని హీరోగా, నిధీ అగర్వాల్, నభా నటేశ్ హీరోయిన్లుగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఇస్మార్ట్ శంకర్'. పూరి జగన్నాథ్, ఛార్మి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 18న విడుదల కానుంది. ఈ సందర్భంగా వరంగల్‌లో 'ఇస్మార్ట్ బోనాలు' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో రామ్ మాట్లాడుతూ– ''ఎలాంటి సినిమా చేస్తే బాగుంటుందో ఆలోచించుకుంటూ విదేశాలకు వెళ్లిపోయాను. డ్యాన్సులు, ఫైట్స్, లుక్స్ సహా అన్నీ ఉండి, సినిమా కొత్తగా ఉండాలని అందరూ కోరుకుంటున్నారని తెలిసింది. ఆ సమయంలో పూరీగారిని కలిసినప్పుడు 'ఇస్మార్ట్ శంకర్' ఐడియా వచ్చింది. పూరీగారితో పని చేస్తున్నప్పుడు ఉన్న కిక్కే వేరు'' అన్నారు. ''ప్రేక్షకుల కోసం చేసిన కంప్లీట్ మాస్ ఎంటర్‌టైనర్ ఇది'' అన్నారు ఛార్మి. ''రామ్‌తో డ్యాన్స్ చేయడం చాలా కష్టం'' అన్నారు నిధీ అగర్వాల్. ''ఒక మంచి పాత్రలో నటించే అవకాశం ఇచ్చిన పూరీ గారికి థ్యాంక్స్'' అని నభా నటేశ్ అన్నారు.

● యష్ రంగినేని, విజయ్, శివాత్మిక, ఆనంద్, మహేంద్ర, రాజశేఖర్, జీవిత, 'మధుర' శ్రీధర్

నటన అంటే మాటలు కాదన్నాను

- విజయ్ దేవరకొండ

''నేను పుట్టపర్తిలో నాలుగో తరగతిలో ఉన్నప్పుడు వాడు (ఆనంద్) ఒకటో తరగతిలో అక్కడే జాయిన్ అయ్యాడు. అప్పటి నుంచి నేనేం చేస్తే వాడు అది చేయడం అలవాటైపోయింది. ఇంజినీరింగ్ చదివి అమెరికాలో ఉద్యోగం చేస్తున్నవాడు ఉద్యోగం మానేసి ఇండియాకు రావడం నాకు నచ్చలేదు'' అని హీరో విజయ్ దేవరకొండ అన్నారు. ఆనంద్ దేవరకొండ, శివాత్మిక జంటగా కేవీఆర్ మహేంద్ర దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'దొరసాని'. డి.సురేశ్ బాబు సమర్పణలో 'మధుర' శ్రీధర్ రెడ్డి, యశ్ రంగినేని నిర్మించిన ఈ సినిమా ఈ నెల 12న విడుదలవుతోంది. హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో పాటలను నటుడు రాజశేఖర్ విడుదల చేయగా, బిగ్ టికెట్‌ని విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు. అనంతరం విజయ్ దేవరకొండ మాట్లాడుతూ– ''ఆనంద్ హైదరాబాద్ వచ్చాక ఒక రోజు 'కథ విన్నా, సినిమా చేస్తా' అనడం నచ్చలేదు.. 'యాక్టింగ్ మాటలు కాదురా.. సడన్‌గా వచ్చి ఎట్ల చేస్తావు? మజాకనుకున్నావా?' అన్నాను. కానీ మావాడు ఫిక్సయ్యాడు. 'సరే చేసుకో. ఇక నీ సినిమా గురించి నన్ను అడక్కు' అని చెప్పాను.. అడగలేదు కూడా. ఎందుకంటే నీళ్లల్లో దిగాక ఈత అయినా ఆడతారు.. లేకుంటే మునిగిపోతారు... ఏదో ఒకటి దెబ్బకి తేలిపోతుంది. నన్ను ప్రీ రిలీజ్‌కి రమ్మని నిర్మాతలు అడిగినప్పుడు 'ముందు సినిమా చూపించండి' అన్నాను.. చూశాను. మహేంద్ర, సందీప్, శివాత్మిక, ఆనంద్.. వీళ్లందరూ కలిసి చేసిన పని చూసి గర్వపడ్డా. ఆనంద్ గురించి నేను చెప్పను. ఓ అన్నగా గర్వపడుతున్నా'' అన్నారు. రాజశేఖర్ మాట్లాడుతూ– ''30 ఏళ్లుగా హీరోగా ఉండటం మామూలు విషయం కాదు. ఇక్కడ సక్సెస్ ఉన్నంత వరకూ అంతా బాగానే ఉంటుంది. లేకపోతే చాలా మంది డిప్రెషన్‌కి గురి కావడాన్ని గమనించాను. నాక్కూడా అదే భయం. మా పిల్లలకు ప్లాన్ బీ ఉండేలా చూసుకోమని చెప్పా'' అన్నారు. ''నా జీవితంలో ఇది మరచిపోలేని రోజు'' అన్నారు కేవీఆర్ మహేంద్ర. ప్రశాంత్ విహారి, వెంకట్ సిద్ధారెడ్డి, సి.కల్యాణ్, యష్ రంగినేని, జీవిత తదితరులు పాల్గొన్నారు.

● విజయ్

రెహమాన్‌తో తొలిసారి

తమిళ స్టార్ హీరో విజయ్ వీలున్నప్పుడల్లా తన సినిమాలో పాటలు పాడుతుంటారు. గతంలో 'రసిగన్, వేలై, తుపాకీ, కత్తి, తేరి, భైరవ' వంటి సినిమాల్లో 20కి పైగా గీతాలను ఆలపించారు విజయ్. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో విజయ్ హీరోగా 'బిగిల్' అనే చిత్రం తెరకెక్కుతోంది. బిగిల్ అంటే విజిల్ అని అర్థం. ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడు. ఈ సినిమాలో 'వెరితనం..' అనే పాటను విజయ్ పాడారట. వెరితనం అంటే కసి, ఉన్మాదం వంటి అర్థాలున్నాయి. ఇదిలా ఉంటే.. రెహమాన్ సంగీత దర్శకత్వంలో విజయ్ పాడటం ఇదే తొలిసారి కావడం విశేషం. దీపావళికి రిలీజ్ కానున్న ఈ చిత్రంలో నయనతార కథానాయిక.

● తాన్యా హోప్

మూడో రాణి దొరికారు

డిస్కో రాజా ముగ్గురు హీరోయిన్లతో జోడీ కట్టనున్నారు. ఆల్రెడీ ఇద్దరు హీరోయిన్లు సెలెక్ట్ అయ్యారు. ఇప్పుడు మూడో రాణి కూడా తోడయ్యారు. వీఐ ఆనంద్ దర్శకత్వంలో రవితేజ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం 'డిస్కో రాజా'. పాయల్ రాజ్‌పుత్, నభా నటేశ్ కథానాయికలు. రామ్ తాళ్లూరి నిర్మాత. ఈ సినిమాలో మూడో హీరోయిన్‌గా తాన్యా హోప్ ఎంపికయ్యారు. ఇది వరకు 'నేను శైలజా, అప్పట్లో ఒకడుండేవాడు, పటేల్ సార్' వంటి సినిమాల్లో నటించారామె. త్వరలోనే షూటింగ్‌లో జాయిన్ కానున్నారు తాన్య.

సాక్షి సాగుబడి
విజయవాడ
మంగళవారం 9-7-2019
పునర్వసు కార్తె - జూలై 20 వరకు

భూమి సహజ సారం గురించి తెలియాలంటే కొండమీదికి వెళ్లి చూడండి. ఎవరు దుక్కి చేశారని, ఏ ఎరువులు వేశారని అడవిలో చెట్లు అంత పెద్దగా పెరిగాయి? నిజానికి ప్రకృతి సారం మన ఊహకు అందదు!



- మసనోబు ఫుకుఓకా, ప్రకృతి వ్యవసాయవేత్త



పాలగుమ్మి సాయినాథ్

దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతు దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా సీనియర్ జర్నలిస్టు పాలగుమ్మి సాయినాథ్‌తో 'సాక్షి' ఎక్స్‌క్లూజివ్ టెలిఫోనిక్ ఇంటర్వ్యూ

ఏపీ సీఎం మిషన్ చాలా మంచిది!

● రైతే రాజుగా విరాజిల్లాల్సిన ఈ దేశంలో అన్నదాతలు అప్పులతో ఆత్మహత్యలపాలవుతున్న దుస్థితికి చేరుకున్నాం.. వ్యవసాయ రంగంలో ఈ సంక్షోభానికి దారితీసిన ప్రధాన కారణాలు ఏమిటి?

వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన మూల కారణాలన్నమాట. 1990వ దశకం మొదటి నుంచి మన ప్రభుత్వం అనుసరిస్తున్న అభివృద్ధి విధానం ఇందుకు మూలం. చిన్న రైతులు, రైతు కూలీల ప్రయోజనాలకు ఇది పూర్తి ప్రతికూలమైనది. మొదట మార్కెట్ బేస్‌డ్ ప్రైసింగ్ అమల్లోకి వచ్చింది. దాని వల్ల విత్తనాలు వంటి వ్యవసాయ ఉత్పాదకాల ధరలు 300%-500% పెరిగాయి. ఉదాహరణకు.. హైబ్రిడ్ పత్తి విత్తనాలు 450 గ్రాముల ప్యాకెట్ ధర రూ. 250-300 ఉండేది. బీటీ కాటన్ వచ్చాక రూ. 1600 -1800 వరకు పెరిగింది.

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా, రఘువీరారెడ్డి వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడు బీటీ పత్తి విత్తనాల ధరలపై ప్రభుత్వం కోర్టుకు వెళ్లింది. ఆ కేసు కోర్టు ముందుకు విచారణకు రాకముందే.. రాత్రికి రాత్రే మోన్‌శాంటో -మహికో కంపెనీ బీటీ పత్తి విత్తనాల ప్యాకెట్ ధరను రూ. 925కి తగ్గించింది. సగానికి సగం ధర తగ్గించిన తర్వాత కూడా వారికి లాభాలు వస్తూనే ఉన్నాయి. అంటే, అంతకుముందు ఎంత ఎక్కువ లాభాలు పొందారో చూడండి.

ఆ విధంగా విత్తనాలు ఒక్కటే కాదు.. రసాయనిక ఎరువుల ధరలు కూడా అంతే. 1991లో 50 కిలోల డి.ఎ.పి. బస్తా ధర రూ. 1,067 ఉండేది. ఇప్పుడు 45 కిలోల డి.ఎ.పి. బస్తా ధర రూ. 1,450 ఉంది. చూడండి.. ధర పెరిగించారు, తూకం తగ్గించారు.. అదొక మోసం. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు.. ఇవన్నీ కార్పొరేట్ కంపెనీల నియంత్రణలోకి వెళ్లాయి. భూమి యాజమాన్య హక్కు, రోజువారీ వ్యవసాయ పనులు తప్ప వ్యవసాయంలో మిగతా వన్నీ కంపెనీల అజమాయిషీలోకి వెళ్లాయి.

సాగు ఖర్చు 300% నుంచి 500% వరకు పెరిగింది. కానీ, రైతుకు ఇచ్చిన ధర ఎంత పెరిగింది? సాధారణం.. చాలా సాధారణంగానే పెరిగింది.

వ్యవసాయ ఉత్పత్తుల విలువతో పోల్చితే ఇతర వస్తువుల ధరలు చాలా ఎక్కువగా పెరిగాయి. మహారాష్ట్రలో 1973లో క్వింటా పత్తి అమ్మితే వచ్చే డబ్బుతో 15 గ్రాముల బంగారం కొనుక్కో గలిగేవారు. ఇవ్వాళ 10 గ్రాముల బంగారం కొనాలంటే ఎన్ని క్వింటాళ్ల పత్తి అమ్మాల్సి ఉంటుందో మీరే లెక్క గట్టండి తెలుస్తుంది.. ధరల విషయంలో రైతులు ఎంత మోసపోతున్నారో. దీనంతటికి మూల కారణం 1991 తర్వాత నూతన ఆర్థిక విధానాలు. ఇవి అమల్లోకి వచ్చిన తర్వాత రైతుల ఆర్థిక పరిస్థితులు తల్లకిందులయ్యాయి. ఈ విధానాలు రైతులు, కూలీల ప్రయోజనాలకు పూర్తి వ్యతిరేకంగా ఉండటమే ఇందుకు కారణం.

రైతులకు ఇచ్చే రుణాలు కూడా తగ్గిపోయాయి. వ్యవసాయ రుణాలను రెట్టింపు, మూడింతలు పెంచామని వచ్చిన ప్రతి ప్రభుత్వమూ చెబుతూ ఉంటుంది. అది నిజమే. అయితే, వ్యవసాయ రుణాల పేరుతే ఇస్తున్న రుణాలన్నీ రైతులకు వెళ్లటం లేదు. మహారాష్ట్రలో వ్యవసాయ రుణాల్లో 53% ముంబై నగర పరిధిలో ఇచ్చినట్లు అధికార గణాంకాలు చెబుతున్నాయి. ముంబైలో రైతులు లేరు. కానీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కంపెనీల కేంద్ర కార్యాలయాలు ముంబైలో ఉన్నాయి. రాష్ట్రంలో రైతులందరికీ ఇచ్చిన రుణాల కన్నా ఎక్కువ మొత్తంలో వ్యవసాయ రుణాలు వీరికి ఇచ్చారన్నమాట. వ్యవసాయ ఉత్పాదకాల ధరలు విపరీతంగా పెరిగాయి. వ్యవసాయోత్పత్తులకు సరైన ధర ఇవ్వటం లేదు. రుణం తగ్గించారు.. ఇందుకే వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయింది.

> ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి గారిని అమరావతిలో కొద్ది రోజుల క్రితం కలిసి వ్యవసాయ సంక్షోభంపై చర్చించినప్పుడు.. సీనియర్ మంత్రి అధ్యక్షతన అధికారాలతో కూడిన వ్యవసాయ కమిషన్‌ను నియమించాలని సూచించాను. స్వామినాథన్ కమిషన్‌తో పాటు వివిధ రాష్ట్రాల్లో వేసిన వ్యవసాయ కమిషన్లకు అధికారాలేమీ లేవు. అవి కేవలం సిఫారసులు చేయడానికే పరిమితం. కాబట్టి, మానవ హక్కుల కమిషన్‌కు ఉన్నట్లుగా మాన్‌డేటరీ పవర్స్‌తో కూడిన స్వతంత్ర, శాశ్వత వ్యవసాయ కమిషన్‌ను నియమించాలని సూచించాను. అయితే, జగన్ గారు స్వయంగా తన అధ్యక్షతనే వ్యవసాయ మిషన్‌ను ఏర్పాటు చేసి చాలా మంచి పని చేశారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో ఏర్పాటైన మిషన్ కాబట్టి ఎగ్జిక్యూటివ్ పవర్ ఉంటుంది. ఇది చాలా ఆహ్వానించదగిన పరిణామం.

● వ్యవసాయ సంక్షోభాన్ని శాశ్వతంగా పరిష్కరించి, రైతును నిలబెట్టుకునే మార్గం ఏమిటి?

మన ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలను సమూలంగా తిరగరాయాలి. డా. ఎమ్మెస్ స్వామినాథన్ అధ్యక్షతన గల జాతీయ వ్యవసాయ కమిషన్ చాలా ఏళ్ల క్రితమే అద్భుతమైన నివేదికలు ఇచ్చింది. 2004 డిసెంబర్‌లో మొదటి నివేదిక ఇచ్చారు. 2006 అక్టోబర్‌లో ఐదో నివేదికలోని రెండో సంపుటాన్ని కూడా కేంద్ర ప్రభుత్వానికి అందించింది. వ్యవసాయోత్పత్తుల ఉత్పాదకత, ధరలు, భూసార పరిస్థితులు, మార్కెట్లు, మార్కెట్ లింకేజీల దగ్గరి నుంచి చిన్న, సన్నకారు రైతుల సమస్యలు, కౌలు రైతులు, మహిళా రైతుల సమస్యలు వంటివన్నిటినీ స్వామినాథన్ అన్ని కోణాల నుంచి లోతుగా విశ్లేషించడమే కాదు అద్భుతమైన పరిష్కారాలను కూడా సూచించారు.

కానీ, అప్పటి కేంద్ర వ్యవసాయ మంత్రి శరద్ పవార్‌కు ఈ నివేదిక నచ్చలేదు. స్వామినాథన్ కమిషన్‌ను నియమించిన ఆయనే ఆ నివేదికను తొక్కేశాడు. పదిహేనేళ్లు గడుస్తున్నా, ఎన్ని ప్రభుత్వాలు మారినా, పార్లమెంటులో ఆ నివేదికలపై ఒక్క గంట కూడా చర్చ జరగలేదు. అందుకే వివిధ రాష్ట్రాల ప్రజలతో కలిసి 'నేషన్ ఫర్ ఫార్మర్స్' పేరిట గత నవంబర్‌లో ఢిల్లీలో రాజకీయ పక్షాల తోడ్పాటుతో కలిసి పెద్ద ర్యాలీ చేశాం. వ్యవసాయ సంక్షోభం గురించి చర్చించడానికి ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించాలన్నది మా ప్రధాన డిమాండ్. జీఎస్టీ అంశంపై అయితే ఆఘమేఘాల మీద పార్లమెంటులో ప్రత్యేక చర్చ పెట్టారు. వ్యవసాయదారుల కన్నా కార్పొరేట్ల ప్రయోజనాలపైనే కేంద్ర ప్రభుత్వానికి ఎక్కువ ఆసక్తి ఉందనడానికి ఇదే నిదర్శనం.

● ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల ఏర్పాటైన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ మిషన్‌ను నియమించింది. అందులో మీరూ సభ్యులుగా ఉన్నారు. ప్రభుత్వ చర్యలపై మీ అభిప్రాయం ఏమిటి?

ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి గారిని అమరావతిలో కొద్ది రోజుల క్రితం కలిసి వ్యవసాయ సంక్షోభంపై చర్చించినప్పుడు.. సీనియర్ మంత్రి అధ్యక్షతన అధికారాలతో కూడిన వ్యవసాయ కమిషన్‌ను నియమించాలని సూచించాను. స్వామినాథన్ కమిషన్‌తోపాటు వివిధ రాష్ట్రాల్లో వేసిన వ్యవసాయ కమిషన్లకు అధికారాలేమీ లేవు. అవి కేవలం సిఫారసులు చేయడానికే పరిమితం. కాబట్టి, మానవ హక్కుల కమిషన్‌కు ఉన్నట్లుగా మాన్‌డేటరీ పవర్స్‌తో కూడిన స్వతంత్ర, శాశ్వత వ్యవసాయ కమిషన్‌ను నియమించాలని సూచించాను. అయితే, జగన్ గారు స్వయంగా తన అధ్యక్షతనే వ్యవసాయ మిషన్‌ను ఏర్పాటు చేసి చాలా మంచి పని చేశారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో ఏర్పాటైన మిషన్ కాబట్టి ఎగ్జిక్యూటివ్ పవర్ ఉంటుంది. ఇది చాలా ఆహ్వానించదగిన పరిణామం.

ఆంధ్రప్రదేశ్ మాదిరిగా కార్యనిర్వాహక అధికారాలున్న వ్యవసాయ కమిషన్‌లను ఏర్పాటు చేయాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకూ విజ్ఞప్తి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో కౌలు రైతులకు రైతు భరోసా పథకాన్ని వర్తింపజేయడం మంచి నిర్ణయం. ఆదివాసీ రైతుల హక్కుల గురించి, రైతుల రుణ విముక్తి గురించి, నీటి అత్యవసర పరిస్థితి గురించి కూడా మిషన్ పరిశీలించాలి. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహించి రైతుల సమస్యలపై చర్చించాలి. అలాగే, రైతుల కోసం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించాలని కూడా కేంద్రాన్ని అసెంబ్లీ డిమాండ్ చేయాలి. ఈ చర్యలన్నీ రైతుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న భరోసాను రైతుల్లో కలిగిస్తాయి. వ్యవసాయ సంక్షోభాన్ని శాశ్వతంగా పరిష్కరించడానికి దోహదపడతాయి. స్వామినాథన్ కమిషన్ సూచనలను కూడా అమలు చేయాల్సిన అవసరం ఉంది.

● పాలేకర్ జీరో బడ్జెట్ వ్యవసాయాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేంద్రం తాజా బడ్జెట్‌లో ప్రతిపాదించింది.. మీరేమంటారు?

రైతుల అసలు సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మకంగా, ప్రణాళికాబద్ధంగా, దశల వారీగా కృషి చేయాలి. వ్యక్తుల కేంద్రంగా ఉండే పద్ధతులు కాకుండా.. సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం మంచివని నేను అనుకుంటాను. వీటిని కూడా.. రైతుల జీవన అనుభవాల ప్రాతిపదికగా, అంశాల వారీగా అమలుకు కృషి జరగాలి.

● మన రైతుల్లో 80% మంది చిన్న, సన్నకారు రైతులే. వాతావరణ మార్పుల నేపథ్యంలో వీరిని వ్యవసాయంలో నిలబెట్టడం సాధ్యమేనా?

మీరన్నట్లు చిన్న, సన్నకారు రైతులపైనే దృష్టి కేంద్రీకరించాలి. అయితే, సంక్షోభం వీరికే పరిమితం కాలేదు. మధ్య తరగతి రైతులతోపాటు యావత్ సమాజాన్ని ప్రభావితం చేస్తున్నది. ముఖ్యంగా కౌలు రైతులు, మహిళా రైతులు, అదివాసీ రైతులు, దళిత రైతులను గురించి కూడా పట్టించుకోవాలి.

- ఇంటర్వ్యూ: **పంతంగి రాంబాబు,** సాగుబడి డెస్క్

13 నుంచి శాశ్వత వ్యవసాయ శిక్షణా శిబిరం

రైతు తన పొలంలో సీజనల్‌గా ఆహారాన్ని, ఆదాయాన్నిచ్చే పంటలను సాగు చేసుకుంటూనే.. శాశ్వత ప్రయోజనాల కోసం దేశీ విత్తన పరిరక్షణ, వాన నీటి సంరక్షణ, భూసార పరిరక్షణ, మిశ్రమ పంటల సాగు, కొంత భాగంలో అటవీ చెట్ల సాగు, వనరుల పునర్వినియోగం.. తదితర అంశాలపై లోతైన అవగాహన పెంచుకోవడానికి ఉపకరించే శాశ్వత వ్యవసాయ (పర్మాకల్చర్) పద్ధతిపై జూలై 13 నుంచి 25 వరకు అరణ్య పర్మాకల్చర్ అకాడమీ రెసిడెన్షియల్ శిక్షణా శిబిరాన్ని నిర్వహించనుంది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సమీపంలోని బిడకన్నె గ్రామంలో గల అటవీ వ్యవసాయ సంస్థ క్షేత్రంలో శిక్షణ ఇస్తారు. ప్రముఖ శాశ్వత వ్యవసాయ నిపుణుడు కొప్పుల నరసన్న బృందం శిక్షణ ఇస్తారు. రిజిస్ట్రేషన్, ఇతర వివరాలకు.. 79817 55785 aranyahyd@gmail.com

11-12 తేదీల్లో పశుసంవర్ధక పద్ధతులపై ప్రాంతీయ సదస్సు

పాడి రైతులు, గొర్రెలు, మేకల పెంపకందారుల ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా సుస్థిర పశు ఉత్పాదకత అనే అంశంపై ఈ నెల 11-12 తేదీల్లో తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర పశువైద్యశాస్త్ర కళాశాల ఆడిటోరియంలో ప్రాంతీయ సదస్సు జరగనుంది. శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం, భారతీయ పశుపోషణ సంఘం సంయుక్తంగా నిర్వహించే ఈ సదస్సులో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వెటర్నరీ శాస్త్రవేత్తలు, పశుసంవర్ధక శాఖ అధికారులు, రైతులు పాల్గొంటారు. చివరిలో రైతులతో ముఖాముఖి ఉంటుంది. రైతులకు ఆచరణయోగ్యమైన పశుసంవర్ధక పద్ధతులను గుర్తించడమే సదస్సు లక్ష్యమని సమన్వయకర్త, తిరుపతి వెటర్నరీ కాలేజ్ లైవ్‌స్టాక్ ఫామ్ కాంప్లెక్స్ అధిపతి డా. ఎం.వి.వి. ఎన్.సూర్యనారాయణ (99485 90506) తెలిపారు.

14న బొప్పాయి, కూరగాయల సాగుపై శిక్షణ

రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కొర్నెపాడులో ఏర్పాటు చేసిన రైతు శిక్షణా కేంద్రంలో జరిగే రైతు శిక్షణా కార్యక్రమంలో ఈ నెల 14 (ఆదివారం)న ప్రకృతి వ్యవసాయ విధానంలో బొప్పాయి, కూరగాయలు, మునగ సాగుపై సీనియర్ రైతు పి. శరత్ బాబు(ప్రకాశం జిల్లా) శిక్షణ ఇవ్వనున్నారు. కషాయాలు, మిశ్రమాల తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా చూపించడం జరుగుతోంది. 10 గం. నుంచి సా. 4 గం. వరకు శిక్షణ ఇస్తారు. రిజిస్ట్రేషన్ వివరాలకు.. 97053 83666, 0863-2286255.

ఆగస్టు 30, 31 తేదీల్లో ఎన్.ఐ.ఆర్.డి.లో రూరల్ ఇన్నోవేషన్స్ స్టార్టప్ కాంక్లేవ్

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి-పంచాయితీరాజ్ సంస్థ ఆధ్వర్యంలో ఆగస్టు 30-31 తేదీల్లో రూరల్ ఇన్నోవేటర్స్ స్టార్ట్ అప్ కాంక్లేవ్ (ఆర్.ఐ.ఎస్.సి.)-2019 జరగనుంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడే (వ్యవసాయ, వ్యవసాయానుబంధ రంగాలు, గ్రీన్ ఎనర్జీ, తాగునీరు, పారిశుద్ధ్యం, సుస్థిర గృహనిర్మాణం, పర్యావరణ అనుకూల జీవనం తదితర సంబంధమైన) గ్రామీణ ఆవిష్కర్తలు, స్టార్టప్ కంపెనీలు, సజనశీలురైన పాఠశాల విద్యార్థులు పాల్గొనొచ్చు. ఆసక్తి గల వారు ఈ క్రింది వెబ్‌సైట్ ద్వారా ఆగస్టు 10 లోగా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేయించుకోవచ్చు. http://nirdpr.org.in/RISC2019/index.html వివరాలకు.. 98487 80155

RISC to RISE

పాడి పుణ్యాన..!

నాగిరెడ్డి రామారావు, విజయగౌరి దంపతులది విజయనగరం జిల్లా బొబ్బిలి రూరల్ మండలం రాజుపేట గ్రామం. కుటుంబం కష్టాల్లో ఉన్న కాలంలో పాడి ఆవుల పెంపకం ప్రారంభించారు. కుటుంబాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. విజయగౌరి పెద్దగా చదువుకోకపోయినా ప్రతి విషయాన్ని ఆసక్తిగా నేర్చుకుంటూ.. ప్రణాళికాబద్ధంగా పనులను చేపడుతూ ముందుకు సాగుతున్న వైనం ఆదర్శప్రాయం. వివరాలు ఆమె మాటల్లోనే..

ఆవుల పోషణ పనుల్లో విజయగౌరి

''నా భర్త రామారావు. మాకు ఇద్దరు పిల్లలు. ఆయన రాజకీయాలలో ఆర్థికంగా చితికిపోవడంతో ఉన్న ఐదెకరాల్లో మూడెకరాల భూమిని అమ్మేశాం. చిన్నప్పటి నుండీ వ్యవసాయం, పశువుల పెంపకంలో నాకు అనుభవం ఉండటంతో పాడి ఆవుల పెంపకం చేపట్టాను. ఆర్థికంగా కుటుంబాన్ని నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో ఏడేళ్ల క్రితం పశు క్రాంతి పథకం ద్వారా విశాఖ డెయిరీ సహకారంతో చెన్నై నుంచి మూడు ఆవులతో పాడి పశువుల పోషణను ప్రారంభించాను. నా భర్త రామారావు సహకారంతో తరువాత పలు జాతుల ఆవులు కొన్నాం. 5 జెర్సీ, 2 హెచ్.ఎఫ్. ఆవులతోపాటు 4 ఒంగోలు, 2 సాహివాల్, 1 పుంగనూరు తదితర దేశీ జాతి ఆవులు.. మొత్తం 16 ఆవులు, 2 పెయ్యలను జాగ్రత్తగా పోషిస్తున్నాం. వ్యవసాయ శాఖ, విశాఖ డెయిరీ, పశుసంవర్ధక శాఖల సహకారంతో కో-4 గడ్డిని ఎకరంలో పెంచుతున్నాం. మిగతా ఎకరంలో వరి పండిస్తున్నాం. పశువులకు ఆరోగ్యకరమైన మేతను, దాణాని అందిస్తూ పాడిపైనే ఆధారపడి జీవిస్తున్నాం.

రోజుకు 80 నుంచి 100 లీటర్ల పాలు విశాఖ డెయిరీ వారి పాల కేంద్రానికి పోస్తున్నాం. 15 రోజులకోసారి డబ్బు చేతికందుతుంది. సగం ఆదాయాన్ని పాడి పశువుల పోషణ, బాగోగుల కోసమే ఖర్చు పెడుతున్నాం. అప్పుడప్పుడూ రోజుకు 120 నుంచి 150 లీటర్ల పాలు పోసిన రోజులున్నాయి. పశువుల పేడతోనే గోబర్ గ్యాస్ ఉత్పత్తి చేసి వాడుకుంటున్నాం. నా భర్త, నేను తెల్లవారుఝామున 3.30 గంటలకు లేచి పశువులను శుభ్రం చేసి, పాలు తీస్తాం. పశువులను /కొష్టాన్ని శుభ్రం చేయడం, పాలు తీయడం, డైరీకి పాలు అందించడం, కొన్నిపాలు గ్రామంలో అమ్మడం, పశువుల మేత/దాణా వేయటం, అవసరమైన ఆవులకు మందులు వేయడం.. ఇదే మా దినచర్య. తెల్లవారుజాము నుంచి రాత్రి 10 గంటల వరకు ఏడాది పొడవునా ఇదే మా జీవనం. ఆవులే మాకు ఆధారం. డెయిరీలో లీటరు పాల ధర రూ. 28 రూపాయలు. బయట అమ్మితే రూ. 30 నుంచి 35లు వస్తాయి.

నా భర్త రామారావు మా ఊళ్లో విశాఖ డెయిరీ పాలకేంద్రం కార్యదర్శిగా, నీటిసంఘం అధ్యక్షులుగా బిజీగా ఉంటారు. ఆవులు, కుటుంబ బాధ్యతలు నేనే చూసుకుంటున్నాను. పాడి ఆవుల పుణ్యాన మా కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంది. ఆర్థిక ఇబ్బందులు తొలగి ప్రస్తుతం హాయిగా ఉన్నాం. మా అబ్బాయి నాగేంద్రకుమార్ ఇంజనీరింగ్ పూర్తిచేసి ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు, అమ్మాయి యశోదను తిరుపతిలో ఇంజనీరింగ్ చదివిస్తున్నాం. కష్టపడటానికి ఇష్టపడే వారు నాలుగు పాడి పశువులతో హాయిగా బతికేయొచ్చు.''

- **రంపా రాజమోహనరావు,**
బొబ్బిలి రూరల్, విజయనగరం జిల్లా

ఇంటి పంట

మట్టిపై నమ్మకం.. మొక్కలపై మక్కువ!

● సిల్పాలిన్ బెడ్‌లో ఒత్తుగా అల్లుకున్న కాకర, బచ్చలి పాదులు, టమాటో మొక్క.. ఆ బెడ్‌లోనే 4 కుండీలు, వాటిల్లోనూ బత్తాయి తదితర పండ్ల మొక్కలు..



● కాకర పాదు దగ్గర భర్త రహంతుల్లాతో నూర్జహాన్

ఒకటి కాదు పది కాదు.. ఏకంగా 35 ఏళ్ల మాట. పుట్టింటి నుంచి తెచ్చిన మాసుపత్రి, మరువం మొక్కలను, వాటితోపాటు తెచ్చిన మట్టిని, మట్టి కుండీని కూడా తన ఇంటిపైన కూరగాయలు, పండ్ల తోట పొత్తిళ్లలో ఉంచి అపురూపంగా చూసుకుంటున్నారు సీనియర్ మోస్ట్ సిటీ ఫార్మర్ నూర్జహాన్. ఆమెకు మట్టి మీద నమ్మకం ఉంది, మొక్కల మీద మక్కువ వుంది. ప్రకాశం జిల్లా నుంచి హైదరాబాద్ నగరానికి తరలి వచ్చి 35 ఏళ్లయినా అవి చెక్కుచెదర లేదు సరికదా.. వందల రెట్లు పెరిగాయి! వారి మేడపైన వందలాది పండ్లు, కూరగాయ మొక్కలై వర్ధిల్లుతున్నాయి. నూర్జహాన్ గుండెల నిండుగా ఉన్న ప్రకృతిపై ప్రేమ.. వారి ఇంటిపై సేంద్రియ కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల తోటగా విరిజిల్లుతూ కుటుంబానికి వరప్రసాదంగా మారింది.

ఒంగోలులో పుట్టిన ఆమె ప్రకాశం జిల్లా కరవదికి చెందిన రహంతుల్లాతో వివాహం అయిన తర్వాత భాగ్యనగరానికి వచ్చి ఆసిఫ్‌నగర్‌లో స్థిరపడ్డారు. వారికి ఇద్దరు మగ పిల్లలు. పోలీస్‌గా పనిచేసిన రహంతుల్లా ఇటీవలే హెడ్ కానిస్టేబుల్‌గా రిటైరయ్యారు. అద్దె ఇళ్లలో ఉన్న 15 ఏళ్లు కొద్ది కుండీలకే పరిమితమైన నూర్జహాన్ ఇంటిపంటలు.. 20 ఏళ్ల క్రితం వెయ్యి చదరపు అడుగుల్లో ఇల్లు కట్టుకున్నాక రెండు మడులు వందల కుండీలుగా

విస్తరించింది. ఇంటి పిట్టగోడలపైన, దారి పక్కన, మేడపైన.. ఎక్కడ చూస్తే అక్కడ ఇంటిపంటలు వందలాది చిన్నా పెద్దా కుండీల్లో ఫలప్రదంగా అలరారుతున్నాయి. పాత డబ్బాలు, సీసాలు, సేట్‌కేసులు.. పచ్చని మొక్కలకు ఆలంబనగా మారి కనిపిస్తాయి. ఇరుకు అనేది ఇంటిపంటల సాగుకు సమస్యే కాదని ఆమె నిరూపిస్తున్నారు. మనసుంటే మార్గం ఉంటుంది అని నూర్జహాన్ ఇంటిపంటలను చూస్తే ఇట్టే అర్థమవతుంది ఎవరికైనా. సేంద్రియ ఇంటిపంటల సాగులో అనుసరిస్తున్న పద్ధతులు ఆసక్తిగొలుపుతున్నాయి.

● వంటింటి వ్యర్థాలతో ఇలా మడుల్లోనే కంపోస్టు తయారు చేసుకుంటారు. అందులోనే ఇంటిపంటలు పండిస్తారు. (ఎడమ) కుండీలో కుళ్లించిన వ్యర్థాలలో.. పంటలు తీసేసిన(కుడి) మడిలో మట్టిని కలిపేసి, మళ్లీ విత్తుకుంటారు

● దానిమ్మ చెట్టుకు కట్టిన అంటు.. నెల రోజుల్లో అంటు మొక్క సిద్ధం

ఒక మడిలో 4 కుండీలు.. పది మొక్కలు..

ఉద్యాన శాఖ ఇచ్చిన పెద్ద సిల్పాలిన్ రౌండ్ గ్రోబాగ్స్‌తోపాటు తాము నిర్మించుకున్న ఇటుకల సిమెంటు మడుల్లో కూడా ఇంటిపంటలను నూర్జహాన్ సాగు చేస్తున్నారు. మేడ పైన నాపరాళ్లు పరిచి వాటిపైన ఇటుకలతో మడి నిర్మించుకుంటే శ్లాబ్ లీక్ అవకాశం ఉండదు అంటారామె.

రౌండ్ గ్రోబాగ్/ ఇటుకల మడిలో ఒకటికి పది రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలు ఉండేలా చూసుకోవడం విశేషం. రౌండ్ గ్రోబ్యాగ్/ ఇటుకల మడిలో మట్టి నింపిన తర్వాత.. ఆ మట్టి మీద 3 లేక 4 పండ్ల మొక్కల కుండీలను పెడతారు. ఆ కుండీల అడుగు భాగాన్ని పూర్తిగా తొలగిస్తారు. కుండీల్లో మొక్కల వేర్లు అడుగున ఉన్న రౌండ్ గ్రోబాగ్/ ఇటుకల మడిలోని మట్టి లోపలికి కూడా విస్తరిస్తాయి. అందువల్ల ఆ కుండీలను పెట్టిన దగ్గరి నుంచి కదిలించరు. మట్టి మార్చరు. ఆ కుండీల చుట్టూ గ్రోబాగ్ / ఇటుకల మడిలోని మట్టిలో కూరగాయ మొక్కలు, తీగ జాతి కూరగాయలు, ఆకుకూరలు వేస్తారు. కూరగాయ మొక్కల పంట అయిపోయిన తర్వాత ఆ మొక్కను తీసేసి.. అక్కడి మట్టి కూడా కొద్దిగా తీసి ఆ గుంతలో వంటింటి వ్యర్థాలు, ఆకులు అలములు వేసి కంపోస్టు తయారయ్యేలా చూస్తారు. అంతే. ప్రతి 15 రోజులకో, నెలకో కంపోస్టు ఎరువు వేయాల్సిన అవసరం లేదంటారు సీనియర్ మోస్ట్ సిటీ ఫార్మర్ నూర్జహాన్(98852 24081).

ఫొటోలు: కె. రమేశ్‌బాబు, సీనియర్ ఫొటోగ్రాఫర్

● ద్రాక్ష పండ్లు

● నేరుడు పండ్లు

● సిమెంట్ బేస్‌తో పందిరి గుంజలు

● మేడ మీద మడిలో మునగ చెట్టుపై పొట్ల తీగ

సాక్షి భవిత
మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా
సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్, సాక్షి దినపత్రిక, రోడ్ నంబరు-1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. ఈ-మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
మంగళవారం 9-7-2019

కెరీర్ గైడెన్స్

కెరీర్‌కు నిర్మాణం!

ఎంతోకాలంగా అదో ఖాళీ ప్రదేశం... రెండు నెలలు కిందటి వరకు పిల్లలు అందులో క్రికెట్ ఆడుకునేవారు.. చూస్తుండగానే ఇప్పుడక్కడో గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ వెలిసింది! అది చాలా ఏళ్లుగా మూతపడిన సినిమా హాల్... ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే అక్కడో బడా షాపింగ్ మాల్ పుట్టుకొచ్చింది! దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా ఇదే పరిస్థితి! నిర్మాణ రంగం ఫుల్ జోష్‌లో ఉంది. అందుకే ప్రస్తుతం భారత్‌ను 'నిరంతర నిర్మాణాల దేశం'గా పిలుస్తున్నారు. నిర్మాణ రంగం జెట్ స్పీడ్‌తో విస్తరిస్తుండటంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతున్నాయి. ఈ నేపథ్యంలో నిర్మాణ రంగంలో కొలువులు, కోర్సులపై ప్రత్యేక కథనం...

విభిన్న కెరీర్స్‌కు చిరునామా!

- చాలామందికి నిర్మాణ రంగ(కన్‌స్ట్రక్షన్) కొలువులంటే పని ప్రదేశంలో కనిపించే నిర్మాణ కూలీలే ఎక్కువగా గుర్తుకొస్తారు. వాస్తవానికి నిర్మాణ రంగం విభిన్న కెరీర్ అవకాశాలను అందిస్తోంది. ఈ రంగం డిజైన్, ప్లానింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ తదితర విభాగాల్లో పెద్ద సంఖ్యలో కొలువులను అందుబాటులోకి తెస్తోంది.
- ఆకృతుల రూపకల్పన(డిజైన్), నిర్మాణానికి అనువైన పరిస్థితులు కల్పించడం, నిర్మాణాలు చేపట్టడం తదితరాలు కన్‌స్ట్రక్షన్ రంగంలో కీలకం. గృహాలు, గృహసముదాయాలు, అపార్ట్‌మెంట్లు, ఆకాశహర్మ్యాల నిర్మాణంలో కన్‌స్ట్రక్షన్ రంగం ముఖ్య పాత్ర పోషిస్తోంది. క్రికెట్, బ్యాడ్మింటన్, టెన్నిస్ కోర్టులు, స్టేడియంలు, ఫ్యాక్టరీలు, హాస్పిటల్స్, స్కూల్స్, రైల్వేలు, టన్నెల్స్, డ్యామ్‌లు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు.. ఇలా భిన్న కార్యకలాపాల్లో నిర్మాణ రంగం పాలుపంచుకుంటోంది.
- కొత్త నిర్మాణాలను చేపట్టడంతోపాటు ఆధునికీకరణ, మరమ్మతు కార్యకలాపాలు సైతం కన్‌స్ట్రక్షన్ రంగంలో భాగమే. చేపట్టిన ప్రాజెక్టును ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం, భద్రత, పర్యావరణ హితం వంటివి నిర్మాణ నిపుణులు ప్రాధాన్యాంశాలుగా చేపట్టాల్సి ఉంటుంది.
- దేశంలో నిర్మాణ రంగం 2018 నుంచి 2023 వరకూ... ఏటా సగటున 6.4 శాతం వృద్ధిరేటు నమోదు చేసుకుంటుందని అంచనా. ఫలితంగా భారత నిర్మాణ రంగం 690 బిలియన్ డాలర్లకు చేరుకోనుంది.
- నిర్మాణ రంగంలో కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్ సూపరింటెండెంట్, కన్‌స్ట్రక్షన్ ఎస్టిమేటర్, కన్‌స్ట్రక్షన్ ఇన్‌స్పెక్టర్, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, పైప్‌ఫిట్టర్, కార్పెంటర్ వంటి ఉపాధి అవకాశాలు సర్వసాధారణంగా కనిపిస్తుంటాయి.

టాప్ జాబ్ ప్రొఫైల్స్

- సంబంధిత గ్రాడ్యుయేషన్, దపోస్టు గ్రాడ్యుయేషన్ విద్యార్హతతో కన్‌స్ట్రక్షన్ రంగంలో అందుబాటులో ఉన్న జాబ్ ప్రొఫైల్స్... ఆర్కిటెక్ట్స్, ఆర్కిటెక్చర్ టెక్నాలజిస్ట్‌లు, బిల్డింగ్ సర్వీసెస్ ఇంజనీర్లు, బిల్డింగ్ సర్వేయర్లు, సివిల్, స్ట్రక్చరల్, జియోటెక్నికల్ ఇంజనీర్లు, ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్ట్స్, క్వాంటిటీ సర్వేయర్లు, సైట్ ఇంజనీర్లు. నిర్మాణ రంగంలో పెద్దపెద్ద కన్‌స్ట్రక్షన్ కంపెనీలు, కన్సల్టెంట్లు, బిల్డర్లు, కాంట్రాక్టర్లు, సబ్ కాంట్రాక్టర్లు ఉద్యోగావకాశాలు కల్పిస్తుంటారు.

ఆర్కిటెక్ట్స్

ఆర్కిటెక్ట్‌లకు బిల్డింగ్ డిజైన్ ప్రధాన విధిగా ఉంటుంది. ఆర్కిటెక్చరల్ టెక్నాలజిస్టులు డిజైన్‌కు సంబంధించిన సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు.

బిల్డింగ్ సర్వీసెస్ ఇంజనీర్లు

బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ అంటే కేవలం గోడలు, పైకప్పే కాదు! బిల్డింగ్ సర్వీస్ ఇంజనీర్లు నిర్మాణాల్లో లైటింగ్, విద్యుత్, వెంటిలేషన్, హీటింగ్, కూలింగ్, వాటర్ సిస్టమ్ ఏర్పాటు తదితర కార్యకాలపాలు నిర్వర్తిస్తారు. దీంతోపాటు డిజైన్ వర్క్‌లోనూ భాగస్వాములవుతారు. మెకానికల్, ఎలక్ట్రికల్ డిప్లొమా, డిగ్రీ ఇంజనీర్లు సైతం ఈ కొలువుల్లో చేరుతున్నారు.

సివిల్, స్ట్రక్చరల్, జియోటెక్నికల్ ఇంజనీర్లు

వీరు డిజైన్ల ప్రకారం నిర్మాణం జరిగేలా జాగ్రత్తలు తీసుకుంటారు. సివిల్, స్ట్రక్చరల్ ఇంజనీర్లు ఆఫీస్‌లో ఉంటూ లేదా పని ప్రదేశానికి వెళ్లి నిర్మాణ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంటారు. స్ట్రక్చరల్ ఇంజనీర్ల విధులు పూర్తిగా నిర్మాణాకృతులకు సంబంధించినవిగా ఉంటాయి. జియోటెక్నికల్ ఇంజనీర్లు నిర్మాణాలకు సంబంధించిన ఫౌండేషన్ (పునాది) పనులను పూర్తిచేస్తారు.

ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్ట్

ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్ట్‌లు నిర్మాణాల చుట్టూ ఉండే ఖాళీ ప్రదేశంలో ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టిస్తారు. ఇందులో భాగంగా గార్డెన్స్, ల్యాండ్‌స్కేప్‌ల నిర్మాణం చేపడతారు. దీంతోపాటు పట్టణాలు, నగరాల్లో పబ్లిక్ ఏరియాల డిజైన్, నిర్మాణ కార్యకలాపాల్లో పాల్గొంటారు.

క్వాంటిటీ సూపర్‌వైజర్స్

వీరు కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టును లాభదాయకంగా మార్చేందుకు కృషిచేస్తుంటారు. ఆ దిశగా డిజైన్ వర్క్‌లో పాలుపంచుకుంటారు.

సైట్ మేనేజర్స్

నిర్మాణ ప్రాంతంలో పనులన్నీ సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటారు. ఇందులో భాగంగా ఎప్పటికప్పుడు పనుల పురోభివృద్ధిని పరిశీలిస్తూ.. అత్యున్నత ప్రమాణాలతో, తక్కువ సమయంలో.. బడ్జెట్‌లో కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టు పూర్తయ్యేలా చూస్తారు.

కన్‌స్ట్రక్షన్ ట్రేడ్

బ్రిక్స్ అమర్చడం, కార్పెంట్రీ, పాత నిర్మాణాల తొలగింపు, ఎలక్ట్రికల్ వర్క్, పెయింటింగ్, డెకరేటింగ్, ప్లంబింగ్ తదితరాలు వీటికిందకొస్తాయి.

కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్

భారత్‌లో కొన్ని ఇన్‌స్టిట్యూట్స్ మాత్రమే పోస్టుగ్రాడ్యుయేషన్(మేనేజ్‌మెంట్)లో కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌ను అందిస్తున్నాయి. దీంతో కన్‌స్ట్రక్షన్ నిపుణుల కొరత నెలకొంది.

నిక్మర్.. కోర్సులు

- కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ కోర్సులకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్(నిక్మర్) ప్రసిద్ధిగాంచింది. నిక్మర్‌కు దేశ విదేశాల్లో మంచి గుర్తింపు ఉంది. ముంబై, పుణె, హైదరాబాద్, గోవా(ఫర్మగుడి), ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో దీనికి క్యాంపస్‌లు ఉన్నాయి. నిక్మర్‌లో ఫుల్‌టైమ్, ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్స్‌తో పాటు డిస్టెన్స్ లెర్నింగ్ విధానం కూడా అందుబాటులో ఉంది.
- **పోస్టుగ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ అడ్వాన్స్‌డ్ కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్:** గత 30 ఏళ్లుగా నిక్మర్ ఈ స్పెషలైజేషన్‌ను ఆఫర్‌చేస్తోంది. రెండేళ్ల వ్యవధి కలిగిన ఈ కోర్సును పూర్తిచేసిన వారికి కన్‌స్ట్రక్షన్ రంగంలో మంచి అవకాశాలు దక్కుతాయి. సివిల్ ఇంజనీరింగ్ నేపథ్యం కలిగిన అభ్యర్థులు ఎక్కువగా ఈ కోర్సులో చేరుతున్నారు.
- **పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్:**ఈ స్పెషలైజేషన్‌ను ఆయిల్, స్టీల్, షిప్పింగ్ తదితర రంగాలకు అవసరమైన ప్రొఫెషనల్స్‌ను అందించేందుకు ప్రారంభించారు. కోర్సు వ్యవధి రెండేళ్లు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, పవర్ అండ్ ఎలక్ట్రానిక్స్ బ్రాంచ్‌లకు చెందిన విద్యార్థులు ఈ కోర్సును ఎంచుకోవచ్చు.
- **పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ రియల్ ఎస్టేట్ అండ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్:** రెండేళ్ల వ్యవధితో ఉండే ఈ కోర్సు.. మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, లా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), సోషల్ అండ్ బిహేవిరియల్ సైన్స్‌ల కలయికగా ఉంటుంది. రియల్ ఎస్టేట్ రంగంలో స్థిరపడాలనుకొనే వారికి ఈ కోర్సును ఎంచుకోవడం లాభిస్తుంది.
- **పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్, డెవలప్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్:** ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు అవసరమైన మేనేజ్‌మెంట్ వృత్తి నిపుణులను అందించేందుకు ఈ కోర్సును ప్రారంభించారు. దీన్ని పూర్తిచేసిన వారికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫినాన్స్ విభాగంలో అవకాశాలు ఉంటాయి.

ఏడాది వ్యవధి గల పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు:

- క్వాంటిటీ సర్వేయింగ్ అండ్ కాంట్రాక్ట్ మేనేజ్‌మెంట్.
- మేనేజ్‌మెంట్ ఆఫ్ ఫ్యామిలీ ఓన్డ్ కన్‌స్ట్రక్షన్ బిజినెస్.
- కాంటెంపరరీ స్మార్ట్ సిటీస్ డెవలప్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్: www.nicmar.ac.in**

స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఢిల్లీ

ఢిల్లీ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌కు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్‌గా గుర్తింపు ఉంది. ఈ ఇన్‌స్టిట్యూట్ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులతోపాటు పీహెచ్‌డీలో కూడా ప్రవేశం కల్పిస్తోంది. అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్, బ్యాచిలర్ ఆఫ్ ప్లానింగ్ కోర్సుల్లోకి ప్రవేశం కల్పిస్తోంది. పోస్టుగ్రాడ్యుయేషన్ స్థాయిలో మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇన్ ఆర్కిటెక్చరల్ కన్జర్వేషన్, మాస్టర్ ఆఫ్ అర్బన్ డిజైన్, మాస్టర్ ఆఫ్ డిజైన్(ఇండస్ట్రియల్ డిజైన్) కోర్సులను అందిస్తోంది. వీటితో పాటు ఎన్విరాన్‌మెంటల్ ప్లానింగ్, హౌజింగ్, రీజనల్ ప్లానింగ్, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్, అర్బన్ ప్లానింగ్ స్పెషలైజేషన్లతో మాస్టర్ ఆఫ్ ప్లానింగ్ కోర్సును ఆఫర్‌చేస్తోంది. అలాగే మాస్టర్ ఆఫ్ బిల్డింగ్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్, మాస్టర్ ఆఫ్ ల్యాండ్‌స్కేప్ మేనేజ్‌మెంట్ కోర్సులను అందిస్తోంది. **పూర్తి వివరాలకు వెబ్‌సైట్: http://spa.ac.in**

సీఈపీటీ యూనివర్సిటీ, అహ్మదాబాద్

గతంలో సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ప్లానింగ్ అండ్ టెక్నాలజీగా ఉండి.. 2005లో యూనివర్సిటీగా మారిన సీఈపీటీ.. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులను అందిస్తోంది. అండర్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్, బ్యాచిలర్ ఆఫ్ అర్బన్ డిజైన్, బ్యాచిలర్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ, బ్యాచిలర్ ఆఫ్ ఇంటీరియర్ డిజైన్, బ్యాచిలర్ ఆఫ్ బిల్డింగ్ డిజైన్ (బిల్డింగ్ ప్రొడక్ట్స్, సిస్టమ్స్/ఫర్నిచర్స్) కోర్సుల్లో ప్రవేశం కల్పిస్తోంది. అదేవిధంగా పీజీ స్థాయిలో మాస్టర్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్, మాస్టర్ ఆఫ్ అర్బన్ ప్లానింగ్, మాస్టర్ ఆఫ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎంటెక్ ఇన్ కన్‌స్ట్రక్షన్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్, మాస్టర్ ఆఫ్ ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్చర్ కోర్సులను ఆఫర్ చేస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు కన్‌స్ట్రక్షన్ రంగంలో అవకాశాలు అందుకునే వీలుంది. **పూర్తి వివరాలకు వెబ్‌సైట్: https://cept.ac.in/programmes**

ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)

ఐఎస్‌బీ ఏడాది వ్యవధితో అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ ఫర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోర్సును ఆఫర్ చేస్తోంది. ఈ కోర్సును పార్ట్‌టైమ్ విధానంలో అందిస్తోంది. దీన్ని పూర్తిచేయడం ద్వారా కన్‌స్ట్రక్షన్ ప్రదేశంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా పనిని పూర్తిచేయగలిగే నైపుణ్యాలను సొంతం చేసుకోవచ్చు. ప్రొఫెషనల్స్, ఎంటర్‌ప్రెన్యూర్స్, కన్సల్టెంట్స్ ఈ ప్రోగ్రామ్‌లో చేరడం లాభిస్తుంది.

- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్: www.isb.edu**

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), మద్రాస్

బిల్డింగ్ టెక్నాలజీ అండ్ కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌తో ఎంటెక్ ప్రోగ్రామ్‌ను ఆఫర్ చేస్తోంది. దీన్ని పూర్తిచేసిన వారికి కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ ప్లానింగ్ అండ్ కంట్రోల్, కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, స్ట్రక్చరల్ సిస్టమ్ అండ్ డిజైన్, స్ట్రక్చరల్ మెథడ్స్ అండ్ ఎక్విప్‌మెంట్, ఫంక్షనల్ ఎఫిషియెన్సీ ఆఫ్ బిల్డింగ్స్ తదితర విభాగాల్లో అవకాశాలు ఉంటాయి. **పూర్తి వివరాలకు వెబ్‌సైట్: www.iitm.ac.in**

మరిన్ని ఇన్‌స్టిట్యూట్స్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ), ఢిల్లీ

- ఎంటెక్ ఇన్ కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్.
- ఎంటెక్ ఇన్ కన్‌స్ట్రక్షన్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్: www.iitd.ac.in**

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్), సురత్‌కల్.

- ఎంటెక్ ఇన్ కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్: www.nitk.ac.in**

డిగ్రీతో ఈపీఎఫ్‌వో కొలువు

కేంద్ర కార్మిక, ఉద్యోగ కల్పన మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పనిచేసే ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) 'సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్' ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. డిగ్రీ అర్హతతో వీటికి దరఖాస్తు చేసుకోవచ్చు. మూడంచెల ఎంపిక ప్రక్రియ ద్వారా పోస్టుల భర్తీ చేపడతారు. ఈ నేపథ్యంలో ఈపీఎఫ్‌వోలో కొలువులు, అర్హతలు, ఎంపిక ప్రక్రియ గురించి తెలుసుకుందాం..

ఖాళీల వివరాలు

- **మొత్తం ఖాళీలు:** 2,189.
- **తెలంగాణలో మొత్తం ఖాళీలు:** 151 (ఎస్సీ 28, ఓబీసీ 53, ఈడబ్ల్యూఎస్ 16, అన్‌రిజర్వ్‌డ్ పోస్టులు 54).
- **ఆంధ్రప్రదేశ్:** 60 (ఓబీసీ 24, ఈడబ్ల్యూఎస్ 5, అన్‌రిజర్వ్‌డ్ పోస్టుల సంఖ్య 31).

అర్హతలు

» **విద్యార్హతలు**

- ఆన్‌లైన్ దరఖాస్తు ముగింపు తేదీ నాటికి గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఫైనలియర్ చదువుతూ ఫలితాల కోసం ఎదురుచూసే అభ్యర్థులు అనర్హులు.
- డేటాఎంట్రీ వర్క్ చేసే విధంగా గంటకు 5,000 కీ డిప్రెషన్స్ చేయగలిగే వేగం ఉండాలి. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ ట్రైనింగ్ సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

» **వయసు:** జూలై 21, 2019 నాటికి 18 నుంచి 27 ఏళ్ల లోపు ఉండాలి. ఓబీసీలకు మూడేళ్లు; ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్ల వయోసడలింపు ఉంది.

» **వేతనం:** ఏడో పే కమిషన్ కింద గ్రేడ్ సి విభాగంలో నెలకు రూ.25,500 ప్రారంభ వేతనం అందుతుంది. దీనికి అదనంగా ఇతర అలవెన్సులు కూడా లభిస్తాయి.

- నెలకు జీతం రూ.25,500
- 2,189 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
- మూడంచెల్లో ఎంపిక ప్రక్రియ

ఎంపిక విధానం

ఈపీఎఫ్‌వోలో 'సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్' పోస్టుల భర్తీకి మూడంచెల ఎంపిక విధానాన్ని అనుసరిస్తారు. ప్రిలిమ్స్, మెయిన్స్, కంప్యూటర్ స్కిల్ టెస్టుల ద్వారా ఎంపిక చేస్తారు.

100 మార్కులకు ప్రిలిమ్స్

- మొదట 100 మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో ప్రిలిమినరీ పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్ష విధానం..

సబ్జెక్ట్	ప్రశ్నలు	మార్కులు	సమయం
ఇంగ్లిష్ లాంగ్వేజ్	30	30	20 ని.
రీజనింగ్ ఎబిలిటీ	35	35	20 ని.
న్యూమరికల్ ఎబిలిటీ	35	35	20 ని.
మొత్తం	100	100	గంట

- ప్రిలిమినరీ కేవలం అర్హత పరీక్ష. ఇందులో పొందే మార్కులను తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకోరు. ప్రిలిమినరీ మార్కుల ఆధారంగా రెండోదశ మెయిన్‌కు ఎంపిక చేస్తారు. కేటగిరీల వారీగా మొత్తం పోస్టులకు పదిరెట్ల మందిని మెయిన్‌కు అనుమతిస్తారు. ప్రిలిమినరీ పరీక్షను వేర్వేరు సెషనల్లో నిర్వహిస్తారు కాబట్టి నార్మలైజేషన్ విధానం అనుసరిస్తారు. రుణాత్మక మార్కుల విధానం అమల్లో ఉంది. ప్రతి తప్పు సమాధానానికి 0.25 మార్కు కోత విధిస్తారు.

మెయిన్ పరీక్ష స్వరూపం

ప్రిలిమినరీలో ఉత్తీర్ణత సాధించిన వారికి మెయిన్‌కు అర్హత లభిస్తుంది. మెయిన్ పరీక్ష ఆబ్జెక్టివ్, డిస్క్రిప్టివ్ విధానంలో జరుగుతుంది. మొదట 200 మార్కులకు ఆబ్జెక్టివ్ పరీక్ష నిర్వహిస్తారు. ఇది ముగిసిన వెంటనే ఆన్‌లైన్లో డిస్క్రిప్టివ్ టెస్టు టైప్ చేయాలి.

పరీక్ష స్వరూపం

సబ్జెక్ట్	ప్రశ్నలు	మార్కులు	సమయం
రీజనింగ్/ఇంటెలిజెన్స్	40	60	35 ని.
జనరల్/ఎకానమీ/ ఫైనాన్షియల్ అవేర్‌నెస్	40	40	20 ని.
ఇంగ్లిష్ లాంగ్వేజ్	30	40	30 ని.
క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్	40	60	35 ని.
మొత్తం	150	200	2 గంటలు

- ఇంగ్లిష్ డిస్క్రిప్టివ్ పరీక్ష 30 మార్కులకు ఆన్‌లైన్లో జరుగుతుంది. ఇందులో లెటర్ రైటింగ్, ప్రిసైజ్ రైటింగ్, కాంప్రెహెన్షన్ సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్ నుంచి ఒక ప్రశ్న చొప్పున మూడు ప్రశ్నలు అడుగుతారు. ప్రతి ప్రశ్నకు 10 మార్కులు చొప్పున 30 మార్కులు కేటాయించారు. ఈ విభాగానికి 45 నిమిషాల సమయం అందుబాటులో ఉంటుంది.
- మొత్తంగా రెండో దశలో మెయిన్‌లో పొందే మార్కుల ఆధారంగా తదుపరి దశ ఫేజ్ 3కు అర్హత లభిస్తుంది. మెయిన్ పరీక్షలోనూ ఆబ్జెక్టివ్ ప్రశ్నలకు రుణాత్మక మార్కుల విధానం అమలవుతుంది. ప్రతి తప్పు సమాధానానికి వాటికి కేటాయించిన మార్కుల్లో నాలుగో వంతు మార్కులు కోత పెడతారు. ఫేజ్ 2(మెయిన్) నుంచి ఫేజ్ 3కి అయిదు రెట్ల మందిని ఎంపిక చేస్తారు.
- ఫేజ్ 3లో కంప్యూటర్ స్కిల్ టెస్ట్ (కంప్యూటర్ డేటా ఎంట్రీ టెస్టు) నిర్వహిస్తారు. ఈ దశలో అభ్యర్థి టైపింగ్ నైపుణ్యాలు పరీక్షిస్తారు. వేగం, కచ్చితత్వాన్ని లెక్కిస్తారు. ఇది అర్హత పరీక్ష మాత్రమే. ఇందులో పొందే మార్కులకు తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకోరు.

ముఖ్య తేదీలు

- **దరఖాస్తు రుసుం:** రూ.500; ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులు, ఎక్స్‌సర్వీస్ అభ్యర్థులకు రూ.250
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** 2019, జూలై 21.
- **హాల్‌టిక్కెట్ల డౌన్‌లోడింగ్ తేదీలు:** ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 1 వరకు.
- **ప్రిలిమినరీ పరీక్ష తేదీలు:** 2019, ఆగస్టు 31, సెప్టెంబర్ 1
- **వెబ్‌సైట్: www.epfindia.gov.in**

జాబ్ పాయింట్

నేవీలో 2700 సెయిలర్ ఉద్యోగాలు

ఇండియన్ నేవీలో వివిధ విభాగాల్లో 2700 సెయిలర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. చిన్నవయసులోనే ఇంటర్ అర్హతతోనే భారత నౌకాదళంలో చేరే వీలు కల్పిస్తోంది ఈ ప్రకటన. సెయిలర్ ఫర్ సెకండరీ రిక్రూట్స్ (ఎస్ఎస్ఆర్), సెయిలర్ ఫర్ ఆర్టిఫిసెర్ అప్రెంటీస్(ఏఏ)-ఫిబ్రవరి, 2020 బ్యాచ్‌కు అవివాహిత పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. 'సెయిలర్లు' నేవీకి ప్రధాన మానవ వనరులు. ఎంపికయ్యే ట్రేడ్‌ను బట్టి 'సెయిలర్స్' కీలక బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో సెయిలర్ పోస్టులకు అర్హతలు, ఎంపిక ప్రక్రియ గురించి తెలుసుకుందాం..

- ఆర్టిఫీషర్ అప్రెంటీస్(ఏఏ), సీనియర్ సెకండరీ రిక్రూట్స్(ఎస్ఎస్ఆర్) కొలువుల భర్తీకి నోటిఫికేషన్
- ఇంటర్‌తోనే రక్షణ దళాల్లో కొలువుకు మార్గం
- శిక్షణ సమయంలో నెలకు రూ. 14,600 స్టైపెండ్

పోస్టులు-ఖాళీలు

- ఆర్టిఫిసెర్ అప్రెంటీస్ (ఏఏ): 500
- సీనియర్ సెకండరీ రిక్రూట్స్(ఎస్ఎస్ఆర్): 2200

అర్హతలు:

- మ్యాథమెటిక్స్, ఫిజిక్స్‌తోపాటు కెమిస్ట్రీ/బయాలజీ/కంప్యూటర్ సైన్స్‌లో ఏదో ఒక సబ్జెక్టుతో ఇంటర్మీడియట్ లేదా తత్సమాన విద్యార్హత. 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు:

- 2000, ఫిబ్రవరి 1 నుంచి 2003, జనవరి 31 మధ్య జన్మించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

ఎంపిక విధానం

- కంప్యూటర్ ఆధారిత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్(పీఎఫ్‌టీ), మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా ఎంపిక జరుగుతుంది.
- కంప్యూటర్ పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. మొత్తం 100 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కేటాయించారు. ప్రశ్నపత్రం ఇంటర్మీడియట్ స్థాయిలో ఉంటుంది. ఇంగ్లిష్, సైన్స్, మ్యాథమెటిక్స్, జనరల్ నాలెడ్జ్.. ఇలా నాలుగు విభాగాల నుంచి ప్రశ్నలు వస్తాయి. పరీక్ష సమయం గంట. ప్రతి సెక్షన్‌లో వేర్వేరుగా అర్హత సాధించడంతోపాటు మొత్తంగా కూడా నిర్దేశిత మార్కులు సాధించాలి.
- రుణాత్మక మార్కులు ఉంటాయి. తప్పు సమాధానానికి నాలుగో వంతు మార్కులు కోత విధిస్తారు. ● పరీక్షల సిలబస్‌ను వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచారు. **www.joinindiannavy.gov.in** వెబ్‌సైట్లో ఏఏ, ఎస్ఎస్ఆర్ పోస్టులకు సంబంధించిన సిలబస్‌ను వేర్వేరుగా పేర్కొన్నారు. పూర్తి సిలబస్, శాంపిల్ పేపర్లను వెబ్‌సైట్లో చూడొచ్చు.

ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ (పీఎఫ్‌టీ)

- రాతపరీక్షలో అర్హులకు పీఎఫ్‌టీ ఉంటుంది. ఈ టెస్ట్‌లో తప్పనిసరిగా క్వాలిఫై కావాలి. ఇందులో 1.6 కిలోమీటర్ల దూరాన్ని 7 నిమిషాల్లో పరుగెత్తగలగాలి. 20 సిట్‌అప్స్(ఉటక్ బైటక్), 10 పుష్-అప్స్ తీయగలగాలి.

మెడికల్ ఎగ్జామినేషన్

- కనీసం 157 సెంటీమీటర్ల ఎత్తు ఉండాలి. ఎత్తుకు తగిన బరువు, ఛాతీ ఉండాలి. ఛాతీ కనీసం 5 సెంటీమీటర్ల వ్యాకోచించాలి. దీంతోపాటు నిబంధనలు మేరకు దృష్టి సామర్థ్యం, ఆరోగ్యం తప్పనిసరి.

స్టైపెండ్-వేతనం

- సెయిలర్ ఫర్ సెకండరీ రిక్రూట్స్(ఎస్ఎస్ఆర్) శిక్షణలో రూ.14,600 స్టైపెండ్ లభిస్తుంది. ఉద్యోగంలో చేరిన తర్వాత పేబ్యాండ్ రూ.21,700-రూ.69,100 ఉంటుంది. గ్రేడ్ పే, ఎంఎస్